
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 అనంతపురం

బుధవారం 16 ఆగస్టు 2017

సమష్టిగా నడుద్దాం..



జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వీరపాండ్యన్

జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం



పరేడ్ మైదానంలో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి కాలవ

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

71వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో మంత్రి కాలవ శ్రీనివాసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సమష్టిగా నడుద్దామని సమాచార, గ్రామీణగృహనిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రతి పైసా నిరుపేదల కు నేరుగా అందేలా చూద్దామన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను పేదల దరి చేర్చడానికి జిల్లాలోని ప్రతి ఒక్కరూ జిల్లాయంత్రాంగానికి సహకరించాలని కోరారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాలను స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయజెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం పో లీసు సాయుధదళాల గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ సందేశం చదివి వినిపించారు. ఆయన ప్రసంగం పాఠం ఇదీ..



ప్రసంగిస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

ముందుగా త్యాగమూర్తులను స్మరిస్తూ...

స్వరాజ్యం నా జన్మ హక్కు అని గర్జించిన వారు కొందరైతే.. మాకొద్దీ తెల్లదొర తనమని సమరశంఖం పూరించిన వారు మరి కొందరు. ఈవిధంగా అనేక మంది అనేక విధాలుగా స్వాతంత్ర్యం కోసం పోరాడారు. వారందరికీ జోహార్లు. లాలాలజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, బాల గంగాధర తిలక్ వంటి మహోన్నతులు అతివాద ఉద్యమాలు చేపట్టారు. దాదాబాయ్ నౌరోజీ, సురేంద్రనాథ్ బెనర్జీ, ఎంజీ రనడే వంటి నేతలు మితవాద ఉద్యమాలు చేశారు. తాంతియ తోఫే, వీర సావర్కర్, ఝాన్సీ లక్ష్మీబాయ్, మంగళ పాండే వంటి నేతలు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు లాంటి ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలనే పణంగా పెట్టారు. మహాత్మా గాంధీ **మిగతా 3లో...**



భారత్ మాతాకీ జై...

నాలుగు రకాల విత్తనాలకు

వందశాతం సబ్సిడీ



- ఉలవలు, అలసందలు, కొర్రలు, జొన్నలకు వర్తింపు
- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ..
- మిగతా వాటిపై సందేహాలు
- నేడు స్పష్టత వచ్చే అవకాశం

2



సీఎం చేతుల మీదుగా ఐపీఎం అందుకున్న

పీటీసీ ప్రిన్సిపాల్, అదనపు ఎస్పీ



సీఎం నుంచి పరాక్రమ పతకం అందుకుంటున్న పీ వెంకటరామిరెడ్డి, కరణం మల్యాద్రి

2

మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం

ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

ఆంధ్రజ్యోతి, అనంతపురం: ఎందరో మహనీయుల త్యాగ ఫలంతోనే స్వాతం త్ర్యం సిద్ధించిందని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడుద్దామని పోలీసు యంత్రాంగం, సిబ్బందికి ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం లో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు మల్లికార్జున, మల్లికార్జున వర్మతోపాటు పలువురు సీఐలు,ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా ఐపీఎం అందుకున్న

అదనపు ఎస్పీ, పీటీసీ ప్రిన్సిపాల్

ఆంధ్రజ్యోతి, అనంతపురం: విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయడంతోపాటు ఎలాంటి రిమార్కులూ లేకుండా పనిచేసినందుకు గాను జిల్లా అదనపు ఎస్పీ మాల్యాద్రి, పీటీసీ ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి ముఖ్యమంత్రి చేతుల మీదుగా మంగళవారం ఇండియన్ పోలీసు మెడల్స్ (ఐపీఎం) అందుకున్నారు. వీరికి గత ఏడాదికి సంబంధించి ఇండియన్ పోలీసు సేవాపతకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి 71వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చే తు ల మీదుగా వారు ఇండియన్ పోలీసు మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆ అధికారులను సీఎం అభినందించారు.

పురంలో త్రివర్ణ పతాకంతో ర్యాలీ



వెయ్యి అడుగుల భారీ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

హిందూపురం అర్బన్: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని వివేకానంద మిలీయనియం పాఠశాల విద్యార్థులు మంగళవారం వెయ్యి అడుగుల జెండాతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి రైల్వే బ్రిడ్జి, రహమత్‌పురం సర్కిల్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. భారత్‌మాతాకు జై అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతబూని ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు దాసా సందేష్, నాగార్జున, అమర్, మదుసూదన్, అర్జున్, రాజేంద్ర, పాఠశాల చైర్మన్ బైసాని రాంప్రసాద్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నెట్టికంటుడికి బంగారు ఆభరణాల అందజేత

రూ. 2 లక్షలతో ఆర్ఓ ప్లాంటు ఏర్పాటు

గుంతకల్లురూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి చెన్నైకి చెందిన సంజీవవరప్రసాద్, ఉమామహేశ్వరి దంపతులు మం గళవారం రూ. 11 లక్షల విలువ చేసే 373 గ్రాముల బంగారు ఆభరణాలు అం దజేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామివారి మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష పుష్పాలతో అలంకరణ చేశారు. దాత సంజీవ వరప్రసాద్ మాట్లాడుతూ తాను గుంతకల్లు రైల్వే డివిజన్ కార్యాలయంలో ఏడీఆర్ఎంగా పనిచేసి రిటైరయ్యానన్నారు. ప్రస్తుతం చెన్నైలో నివాసముంటున్నానన్నారు. చాలాకాలంగా స్వామివారికి బంగారు ఆభరణాలు చేయించాలనే మొక్కు ఉండడంతో 373 గ్రాముల బంగారంతో స్వామి వారికి కనుబొమ్మ, కన్ను, మీసం తయారు చేయించానన్నారు. భక్తుల సౌకర్యార్థం రూ. 2లక్షలతో ఆలయానికి ఆర్ఓ ప్లాంటు వితరణ చేశామన్నారు. ఈ మేరకు ఆలయ ఈఓ ముత్యాలరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనాథ్‌గౌడ్, ఆలయట్రస్టు బోర్డుచైర్మన్ సుగుణమ్మ చేతుల మీదుగా లాంఛనంగా ఆర్ఓ ప్లాంటు ప్రారంభింపజేశారు. భక్తులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం ఆలయ అధికారులు సంప్రదాయంగా దాతలను శాలువాతో సత్కరించారు. స్వామివారి లడ్డూ ప్రసాదాలందజేసి అర్చకులు వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ వేమన్న, ట్రస్టుబోర్డు సభ్యులు తలారి రామలింగ, ఆంజనేయులు, జగదీశ్‌ప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, విజయలక్ష్మి, ఆంజనేయులు, మహేశ్వర్ పాల్గొన్నారు.





ఆలయ అధికారులకు ఆభరణాలను అందజేస్తున్న దాత సంజీవవరప్రసాద్ దంపతులు, వెండి బిస్కెట్లను అందజేస్తున్న భక్తుడు జేపీ రామక్రిష్ణ

గోశాల ప్రహరీ, ఫ్లోరింగ్ కోసం రూ. 3లక్షల వితరణ

కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ గోశాల ప్రహరీ నిర్మాణం, ఫ్లోరింగ్ నిర్మాణపు పనుల కోసం విడపనకల్లుకు చెందిన కే తిప్పారెడ్డి, సులోచనమ్మ మంగళవారం రూ. 3 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తమ పిల్లలు ప్రయోజకులయితే స్వామివారి సేవకు సా యం చేయాలనుకున్నామని, అందులో భాగాంగానే ఆలయ ఈఓ ముత్యాలరావుకు రూ. 3 లక్షల నగదు అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మాట్లాడుతూ ఆలయ గోశాల అదనపు షెడ్డు నిర్మాణం కోసం హైదరాబాద్‌కు చెందిన సీతారాముడు రూ. 3 లక్షలు విరాళం అందజేయగా పనులు వేగవంతం చేశామన్నారు. గోశాల ప్రహరీ, ఫ్లోరింగ్ కోసం ఈ నిధులు వినియోగిస్తామన్నారు. అనంతరం దాతలకు స్వామి వారి లడ్డూ ప్రసాదాలందజేశారు.

కిలో వెండి బిస్కెట్లు

శ్రావణమాసం పురస్కరించుకుని కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి ఆదోనికి చెందిన భక్తుడు జేపీ రామక్రిష్ణ మంగళవారం ఒక్కొక్కటి అర కిలో బరువున్న రెండు వెండి బిస్కెట్లు అందజేశారు. ఆలయ ఈఓ ముత్యాలరావుకు ఆయన వాటిని అందజేశారు. దీన్ని స్వామి వెండి రథ నిర్మాణానికి వినియోగించుకోవాలని దాత సూచించారు. అనంతరం ఆయనకు స్వామి వారి లడ్డూ ప్రసాదాలందజేశారు.

కనకాభిషేకం, శాశ్వత అన్నదానం కోసం విరాళాలు

కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి వారి శాశ్వత కనకాభిషేకానికి గుంతకల్లు పట్టణానికి చెందిన ఎంసీ నందిరెడ్డి రూ. 42 వేలు, శాశ్వత అన్నదాన కార్యక్రమానికి హర్షవర్ధన్ రూ. 45వేలు, గుంతకల్లు డీర్ఎం కార్యాలయంలో పనిచేసి రిటైర్ అయిన నంజిరెడ్డి రూ. 50 వేలు ఆలయ అధికారులకు అందజేశారు.

విచారణ పనుల పరిశీలన

నాలుగు వర్కుల సందర్శన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురం కార్పొరేషన్: నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గతంలో జరిగిన పలు పనులను ఎస్ఈ నాగమోహన్ మంగళవారం పరిశీలించారు. 'ఏడాదిగా గ్రహ ణం' శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమయిన విషయం విదితమే. దీనిపై కమిషనర్ మూర్తి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు ఎస్ఈ నాగమోహన్ సంబంధిత పనుల పరిశీలనకు క్షేత్రస్థాయికి వెళ్లారు. ఏఈ మహదేవప్రసాద్, డీఈ షకూర్‌ను వెంటబెట్టుకుని పలు పనులను ఆయన పరిశీలించారు. రెండవరోడ్డు, బళ్లారి బైపాస్ తదితర ప్రాంతాల్లో గతంలో చేసిన పనులను పరిశీలించారు. విచారణ ఎదుర్కొన్న పనులు ఏ మేరకు చేశారు..? వాటిలో ఎక్కడైనా అవకతవకలు జరిగా యా...? పనులు నాణ్యంగా చేశారా? తదితర అంశాలను పరిశీలించారు. మంగళవారం మొత్తం నాలుగు పనులను సందర్శించారు. పెండింగ్ పనులను కూడా త్వరితగతిన పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని ఎస్ఈ నాగమోహన్ స్పష్టం చేశారు.

నాలుగు రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ

ఉలవలు, అలసందలు, కొర్రలు, జొన్నలకు వర్తింపు

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ.. మిగతా మిగతా వాటిపై సందేహాలు

నేడు స్పష్టత వచ్చే అవకాశం

అనంతపురం కలెక్టరేట్: ప్రత్యామ్నాయ విత్తనాలకు ప్రభుత్వం ఎట్టకేలకు వంద శాతం సబ్సిడీ వర్తింపజేసింది. ఈమేరకు మంగళవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. నాలుగు రకాల ప్రత్యామ్నాయ పంటలు.. ఉలవలు, అలసందలు, కొర్రలు, జొన్నలకు ప్రాథమికంగా వంద శాతం సబ్సిడీ వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో రైతుకు రెండు హెక్టార్ల వరకు ఆయా విత్తనాలు అందించే అవకాశం ఉంది. అయితే పంటలవారీగా ఒక్కో రైతుకు ఎంత మోతాదులో విత్తనాలు ఇ వ్వాలనేది ఇంకా పూర్తిగా నిర్ణయించలేదు. బుధవారం వీటిపై స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కాగా, ప్రతిఏడాదీ జిల్లాలో 6 లక్షల హెక్టార్లకుపైగా వేరుశనగ పంట సాగవుతోంది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కేవలం 1.95 లక్షల హెక్టార్లకే పరిమితమయింది. ఈనేపథ్యంలో ఈఏడాది ఖరీఫ్‌లో 6,47,664 హెక్టార్లకు గాను 1,12,505 క్వింటాళ్ల కంది, ఉలవలు,పెసలు, కొర్ర, జొన్న, సజ్జ, మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు తదితర ప్రత్యామ్నాయ పంట లు సాగు చేసేందుకు విత్తనాలు కేటాయించాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు ఇదివరకే ప్రతిపాదనలు పంపింది. అయితే వందశాతం సబ్సిడీ కేవలం ఉలవలు, అలసందలు, కొర్రలు, జొన్నలకు మాత్రమే వర్తింపజేశారు. మిగతారకాలయిన పెసలు, సజ్జలు, మొక్కజొన్న,ప్రొద్దుతిరుగుడు విత్తనాలకు వర్తింపజేయలేదు. అసలు మిగతారకాలకు వందశాతం సబ్సిడీ వర్తింపజేస్తా రో..? లేదోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కూడా ఒకటి,రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేవలం కొన్ని రకాలకే వంద శాతం సబ్సిడీ వర్తింపజేయడంపై రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎకరా విస్తీర్ణంలో ఉలవలు విత్తుకుంటే 8 కేజీలు, చల్లుకుంటే 10 కేజీలు అవసరమవుతాయని ఏరువాక ప్రధానశాస్త్రవేత్త సంపత్‌కుమార్ పేర్కొన్నారు. అలాగే ఎకరా పొలంలో అలసందలు 10, కొర్రలు 2, జొన్నలు 4 కేజీలు విత్తుకునేందుకు అవసరమవుతాయని చెబుతున్నారు. కాగా, ప్రభుత్వం ఆ మేరకే ఐదుఎకరాలకు సరిపడా విత్తనాలు ఇచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు వంద శాతం సబ్సిడీ వర్తింపజేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖకు అధికారికంగా ఉత్తర్వులు అందాల్సి ఉంది. బుధవారం అవి అందవచ్చునని భావిస్తున్నారు. ఇదేక్రమంలో ఆయా ప్రత్యామ్నాయ విత్తనాలను జిల్లాకు ఇంకా తెప్పించలేదు. ఏపీ సీడ్స్ ద్వారా ఇప్పటి వరకు జొన్నలు 429 క్వింటాళ్లు, సజ్జలు 119 క్వింటాళ్లు, కొర్రలు 7.80 క్వింటాళ్లు తెప్పించారు. మిగతా రకాలను ఇప్పటివరకు జిల్లాకు సరఫరా చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ విత్తనాలను తక్షణమే జిల్లాకు తెప్పించాల్సిన అవసరం ఉంది. లేదంటే వాటి పంపిణీ మరింత ఆలస్యమయ్యే ప్రమాదముంది. దీనిపై జిల్లా యం త్రాంగం, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణమే జిల్లాకు వాటిని తెప్పించడంతోపాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పంపిణీ ప్రా రంభించాల్సి ఉంది. మరి ఏ మేరకు సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 4. 30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు కళ్యాణోత్సవం ఉంటుంది.



మినీ లోకం



ఇదేదో ముందే చెప్పింటే రాజీనామా చేసేవాణ్నే కాదు మేడమ్...!

సమష్టిగా నడుద్దాం...

(మొదటి పేజీ తరువాయి)

చూపిన అహింసా మార్గంలో ఊరూవాడా స్వాతంత్ర్యం కోసం ముందుకు కదిలాయి. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లో గాంధీ వెంట నడిచారు. రాజారామ్మోహన్‌రాయ్, రవీంద్రనాథ్ ఠాగూర్, మహాత్మాజ్యోతిరావు పూలే లాంటి నాయకులు జాతీయ స్థాయిలో సంస్కరణ ఉద్యమాలు చేపట్టారు. రాష్ట్రంలో రఘుపతి వెంకటరత్నం నాయుడు, కందుకూరి వీరేశలింగం పంతులు ఆ ఉద్యమాన్ని ముందుండి నడిపారు. ముట్నూరు కృష్ణారావు,గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు తమ పత్రికల ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్య ఆకాంక్ష రగిలించారు. జిల్లా నుంచి పప్పూరు రామాచార్యులు, కల్లూరు సుబ్బారావు, శివశంకర పిళ్లై, కైవ సుబ్రహ్మణ్య శర్మ, హట్టి శంకర్‌రావు, గుత్తి కేశవ పిళ్లై, ఐదుకల్లు సదాశివన్, గుత్తి రామకృష్ణ, హరేసముద్రం నర్సింగరావు, జీవరత్నమ్మ, ఆదిశేషయ్య, హంపన్న లాంటి మహానుభావులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఇలా ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం. వారందరికీ శిరస్సు వంచి ప్రణామం చేస్తున్నాను.. అని మంత్రి పేర్కొన్నారు.

జిల్లా ప్రగతిని గుర్తు చేస్తూ...

జిల్లాను అన్ని విధాలా అగ్రస్థానంలో నిలబెట్టడంతోపాటు హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలనేదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమంటూ.. ఆయన సారథ్యంలో వివిధ రంగాల్లో జిల్లాలో సాధించిన ప్రగతిని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి కాలవ శ్రీనివాసులు తన ప్రసంగంలో గుర్తు చేశారు.

- రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా చెప్పిన మాటకు కట్టుబడి రైతులను రుణ విముక్తులను చేశాం. రెండు విడతల్లో రూ.2,728 కోట్లు మంజూరు కాగా.. ఇప్పటి వరకు రూ.1479 కోట్లు 5.39 లక్షల మంది రైతులకు సంబంధించి 8.07 లక్షల ఖాతాల్లో జమ చేశాం. ఖరీఫ్‌లో పంట నష్టపోయినా ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో రైతులను ఆదుకున్నాం. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎండిపోతున్న వేరుశనగ పంటను రక్షించాలనే సంకల్పంతో రెయిన్ గన్ల ద్వారా రక్షక తడులిచ్చాం. ఈ ఏడాది ఖరీఫ్‌లో 5.09 లక్షల మందికి రూ.4,265 కోట్లు పంటరుణాల లక్ష్యంకాగా... లక్ష్యానికి మించి రుణాలందించేలా చర్యలు తీసుకున్నాం. కరువు రైతును అన్ని విధాలుగా ఆదుకుంటున్నాం. ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తున్నాం. ఆర్‌కేవీవై పథకం ద్వారా 25,439 మంది రైతులకు రూ.35.71 కోట్లు ఖర్చు చేశాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, పదెకరాల్లోపు ఉన్న రైతులకు 90 శాతం, పెద్ద రైతులకు 50 శాతం రాయితీ ఇస్తున్నాం. జిల్లాలో వంద శాతం డ్రిప్ వాడుతున్న జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం.
- జిల్లాను సస్యశ్యామలం చేయాలనే ఏకైక దృఢ సంకల్పంతో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు వేగంగా చేపట్టాం. 3.45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. హంద్రీనీవా ద్వారా ఇప్పటికే 43 మైనర్ ఇరిగేషన్ చెరువులకు నీటినందించాం. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో భైరవాన్ తిప్ప ప్రాజెక్టుకు జీడిపల్లి జలాశయం నుంచి కృష్ణా జలాలందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. పేరూరు ప్రాజెక్టు పూర్తి చేయడంలోనూ అదే శ్రద్ధ కనబరుస్తున్నాం. వీటితోపాటు తుంగభద్ర ఎగువ కాలువ(హెచ్చెల్సీ), గుంతకల్లు బ్రాంచ్ కాలువ(జీబీసీ), యాడికి కాలువ, మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువ పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరందిస్తాం.
- ఉపాధి హామీ పథకంలో భాగంగా భూగర్భజలాలు పెంచే లక్ష్యంతో పంటసంజీవని కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారు. జిల్లాలో లక్ష ఫారం పాండ్స్ లక్ష్యం కాగా... 68వేల పంట కుంటలు పూర్తయ్యాయి. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. వీటి కోసం రూ.422 కోట్లు ఖర్చు చేశాం. జిల్లాలో డ్వాక్రా మహిళా సంఘాలను తిరుగులేని శక్తిగా తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే. ఆ సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.
- చంద్రన్న బీమా ద్వారా జిల్లాలో 17.40 లక్షల మంది అసంఘటిత కార్మికులకు భద్రత కల్పిస్తున్నాం. ఇప్పటికే 4,208 క్లెయిములను పరిష్కరించి రూ.25 కోట్లు కార్మికుల కుటుంబ సభ్యులకు అందించాం. ప్రతినెలా 4.08 లక్షల మందికి రూ.44.51 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లు అందజేస్తున్నాం. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా రూ.1.50 లక్షల యూనిట్ విలువతో జిల్లాకు 17,400 గ్రామీణ గృహాలను గత ఏడాది కేటాయించాం. ఇందుకోసం రూ.265 కోట్లు ఖ ర్చు చేశాం. ఇప్పటికే 4,202 ఇళ్లు పూర్తయ్యాయి. మిగిలినవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ఏడాది, వచ్చే ఏడాదికిగాను ఎన్టీఆర్ రూరల్ కింద రూ.45 కోట్లతో 31,978 గృహాలు, ఎన్టీఆర్ అర్బన్ కింద 19,797 గృహాలు మంజూరు చేశాం. జిల్లాలో ముక్తాపురం హౌసింగ్ కాలనీ ఆదర్శం.
- విద్య, వైద్యం, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ముఖ్యంగా కాపు కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కింద 3671 యూనిట్ల స్థాపనకు రూ.16.32 కోట్ల సబ్సిడీ అందించాం. ఈ ఏడాది లక్ష్యం 5వేల యూనిట్లు. ఇందుకోసం రూ.50కోట్ల సబ్సిడీ మంజూరు చేస్తున్నాం.
- జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తిర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కియ కార్ల తయారీ పరిశ్రమ ఇందుకు నిదర్శనం. పరిశ్రమ ఏర్పాటు ద్వారా 4వేల మందికి ప్రత్యక్షంగా, 7వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నాం.
- అనంతపురం నగర ప్రజలకు ఆహ్లాదం, ఆనందం, వినోదం అందించేందుకు వంద ఎకరాల్లో శిల్పారామం ఏర్పాటు చేశాం. రూ.7 కోట్లతో దాన్ని అభివృద్ధి చేస్తున్నాం.. ఇలా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజా సంక్షేమానికి చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు.

మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు...

జిల్లా అభివృద్ధికి కృషిచేస్తున్న ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత, విప్ యామినీబాల, జడ్పీ చైర్మన్ చమన్‌తోపాటు పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు,శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులకు మంత్రి కాలవ శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న కలెక్టర్ వీరపాండ్యన్, ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్, జేసీ రమామణితోపాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయపక్షాలు, స్వచ్ఛంధ సంస్థలు, బ్యాంకర్లు, ఉద్యోగులు,సిబ్బంది, మీ డియా ప్రతినిధులు, ప్రజలకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.



కపోతాలను ఎగురవేస్తున్న మంత్రి, కలెక్టర్



టీసర్కిల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నృత్యం చేస్తున్న ఎస్ఎల్‌వీ పాఠశాల విద్యార్థులు



బ్రహ్మసముద్రంలో...







టీసర్కిల్‌లో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే - మాట్లాడుతున్న ఉన్నం - జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ - తహసీల్దార్ కార్యాలయంలో... - గాంధీ విగ్రహానికి నాయకుల నివాళి

మహనీయుల ప్రాణత్యాగమే స్వేచ్ఛా స్వాతంత్ర్యం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే ఉన్నం - ఘనంగా పంద్రాగస్టు పర్వదినం

కళ్యాణదుర్గం టౌన్ / రూరల్: ఎందరో మహనీయుల ప్రాణత్యాగ ఫలితమే నేడు మన స్వేచ్ఛ స్వాతంత్ర్యానికి నిదర్శనమని, మహనీయుల జీవిత ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో వక్తలు స్వాతంత్ర్య దినోత్సవ ఔన్నత్యాన్ని చాటిచెబుతూ త్యాగధనుల కీర్తిని స్మరించుకున్నారు. ముఖ్యంగా యువత దేశాభివృద్ధిలోను కీలకపాత్ర పోషిస్తూ సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. అధికారికంగా రెవెన్యూ, పురపాలక, పోలీస్ శాఖల సంయుక్తంగా పంద్రాగష్టు వేడుకలను టీసర్కిల్‌లో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు డీఎస్పీ వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పరన్ బిక్కి రామలక్ష్మి, మార్కెట్ యార్డు చైర్మన్ రామాంజనేయులు, జడ్పీటీసీ కొల్లాపురప్ప, సీఐ శివప్రసాద్, ఎంఈఓ విజయకుమారి, కార్మిక శాఖ అధికారి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, వైస్ ఎంపీపీ గోళ్ల వెంకటేశులు, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, తెలుగు యువత నాయకులు ఉన్నం మారుతి చౌదరి, ఎంపీపీ మంజులాకొల్లప్ప, వైస్ ఎంపీపీ గోళ్ల వెంకటేశులు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సామాజిక వేత్త చల్లాకిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర విభజన బాధాకరమైనా నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధే ధ్యేయంగా కృషిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు ప్రజలు స్వచ్ఛందంగా చేయూతనివ్వడం రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించడానికి నిదర్శనమన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తితో యువత రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. దేశ భక్తి గేయాలు, నృత్యాలతో పలు పాఠశాలల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు శంకర్‌రెడ్డి, నబీరసూల్, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం వద్ద మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాసరెడ్డి జెండాను ఎగురవేశారు.

టీడీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ డీకే రామాంజినేయులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉన్నం జెండాను ఎగురవేశారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేశులు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణ్‌దుర్గ్ భవన్‌లో జరిగిన పతాకావిష్కరణలో నాయకులు బాలానరేంద్రబాబు, రాయపాటి అశోక్, బోయ నాగరాజు, మాలో ఎర్రిస్వామి, బాలాశీన, జోషఫ్‌కిషోర్, జియావుద్దీన్, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ రవీంద్ర, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డీఈఈ బాలాజీనాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. మార్కెట్‌యార్డులో చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు జెండాను ఆవిష్కరించారు.

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంజుల క్లొలప్ప స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీడీఓ షాహినషా, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో...

ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ నిర్మల, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజారాం, కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన విద్యాకమిటీ చైర్మన్ మధుసూదన జెండా ఎగురవేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ చేశారు. అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ రాజాసింగ్, ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ పెంచలయ్య, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ గీతాంజలి తదితరులు జెండా ఆవిష్కరణ చేశారు.

ప్రైవేటు విద్యా సంస్థల్లో...

జ్ఞానభారతి, లిటిల్ రోజస్ విద్యాసంస్థల్లో అధినేత రమేష్ బాబు, గోల్డెన్‌బెల్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ క్రిస్టినా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో డీఎస్పీ వెంకటరమణ జెండా ఆవిష్కరణ చేశారు. వివేకానంద ప్రైవేట్ కళాశాలల్లో గౌరవాధ్యక్షులు బీ వెంకటేశులు అధ్యక్షతన ప్రిన్సిపాల్‌లు రామలింగప్ప, పద్మావతమ్మలు, జ్యోతిర్మయి కళాశాలల్లో కరస్పాండెంట్ నీరుగంటి రాము, ప్రిన్సిపాల్ మల్లికార్జున, కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారిణి జెండా ఆవిష్కరణ చేశారు. అదే విధంగా శ్రీచైతన్య పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ కొత్తపల్లిబాబు, శ్రీవాణి కాన్సెప్ట్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, శ్రీ రత్నాకర్ బాలవిహార్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ శివలింగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి, ఎస్ఎల్‌వీ విద్యాలయంలో కరస్పాండెంట్ జయం ఫణీంద్రలు జెండాను ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ సునీతాసంగప్ప ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థులు అక్షరాకృతిలో ఏర్పడి సభికులను అబ్బురపరిచారు.

శ్రీదేవి ఉన్నత పాఠశాల, కళాశాలలో చైర్మన్ అధినేత లత సంపత్ ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకలకు విశ్రాంత ప్రిన్సిపాల్ చెంగలయ్య హాజరయ్యారు. ఆయన చేతులమీదుగా జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కృషి విజ్ఞాన కేంద్రంలో కోఆర్డినేటర్ జాన్ సుధీర్ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ప్రసాద్‌బాబు,తిమ్మప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజాజీ ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపాల్ రామాంజనేయులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేంద్రప్ప జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.







టీడీపీ కార్యాలయం ఎమ్మెల్యే, కళ్యాణ్‌దుర్గ్ భవన్‌లో కాంగ్రెస్ నాయకుల పతాకావిష్కరణ - కంబదూరు వసతిగృహంలో జెండా ఆవిష్కరణ - కుందుర్పిలో... - శెట్టూరు ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు

కంబదూరు: స్థానిక ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ కరణం రామమోహన్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గాజుల శ్రీరాములు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దండా గోవిందచౌదరి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రఫీక్ అహమ్మద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ సురేంద్ర, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరసింహుడు, నెం.1 బాలుర వసతిగృహంలో జడ్పీటీసీ కరణం రామమోహన్, స్థానిక కేజీబీవీలో ఎస్ఓ రూప, శారదాకాన్వెంట్‌లో కరస్పాండెంట్ రవికుమార్, మారుతి కాన్వెంట్‌లో కరస్పాండెంట్ సురేంద్ర, గాజుల హనుమంతయ్య కాన్వెంట్‌లో కరస్పాండెంట్ రామాంజినేయులు జాతీయ జెండాను ఎగురవేశారు. సింగిల్‌విండో కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షుడు సురేంద్రబాబు రెడ్డి జెండాను ఆవిష్కరించిన అనంతరం కార్యాలయంలో పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, టీడీపీ జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, ఎస్సీసెల్ టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆవుల తిప్పేస్వామి, యంగ్‌ఇండియా బాషా తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత 285అడుగుల జాతీయ జెండాను ప్రధాన రహదారి గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కుందుర్పి జడ్పీ హైస్కూల్‌లో జడ్పీటీసీ మల్లికార్జున, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ధీనమ్మ, సింగిల్‌విండో కార్యాలయంలో సింగిల్‌విండో అధ్యక్షురాలు పార్వతమ్మ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నగేష్, కొలిమిపాళ్యం ఉన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ రవి, బెస్తరపల్లిలో సర్పంచ్ రాఘవేంద్రబాబు, ఎనుములదొడ్డి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేషన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు, బీసీ హాస్టల్‌లో వార్డెన్ ఆదినారాయణ, పడమర పాఠశాలలో సర్పంచ్ పెద్ద నరసింహప్ప, తెనగల్లులో సర్పంచ్ కృష్ణవేణిలు జాతీయ జెండాను ఎగురవేశారు.



కుందుర్పిలో 285అడుగుల జాతీయ జెండాతో ర్యాలీనిర్వహిస్తున్న విద్యార్థులు

శెట్టూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిమ్మక్క, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ కవితా, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొమ్మజ్జి రమేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రమణ్యం, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కుళ్లాయప్ప, సహకార సంఘ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు శివన్న యాదవ్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జడ్పీటీసీ కవిత యాటకల్లు ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి రూ.5,116ల నగదును అందజేశారు. అదేవిధంగా బొచ్చుపల్లిలో రాజన్న అనే వ్యక్తి 125 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు.

బ్రహ్మసముద్రం: మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ఆయా అధికారులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రెహమాన్, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుజాత, సొసైటి కార్యాలయంలో చైర్మన్ రామాంజినేయులు, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ ఓబులపతి, ప్రభుత్వ కార్యాలయాల్లోను జాతీయ జెండాను ఎగురవేశారు.

నాగిరెడ్డిపల్లిలో 'మారెమ్మ' జాతర

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో మారెమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసం చివరి మంగళవారం గ్రామదేవత మారెమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తారు. అదే విధంగా ఈఏడాది కూడా మారెమ్మ జాతరను జరుపుకునేందుకు గ్రామస్థులు నిర్ణయం తీసుకున్నారు. జాతరను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మారెమ్మ దేవతను గ్రామం పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గుడిముందు ఉన్న స్తంభంపై గ్రామ పెద్దలు జ్యోతి వెలిగించి జాతరను ప్రారంభించారు. కొంత మంది మొక్కులు తీర్చుకోగా, మేకలు, గొర్రెలను బలి ఇచ్చారు. బంధువులు, స్నేహితులను ఆహ్వానించడంతో గ్రామం కిటకిటలాడింది.

వసతి గృహంలో చోరీ

రాయదుర్గంరూరల్: పట్టణంలోని మోడల్ పాఠశాలలో ఉన్న హాస్టల్‌లో సోమవారం రాత్రి చోరీ అయినట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్‌నాయుడు తెలిపారు. పాఠశాల ఆవరణలో ఉన్న హాస్టల్‌లో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రధాన ద్వారం గడియను పగులగొట్టి లోపలికి వెళ్లి బాత్రూమ్‌కు ఏర్పాటు చేసిన వాటర్ ట్యాప్‌లను దొంగలించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 60 నీటి కొళాయిలకు ఏర్పాటు చేసిన ఇనుప ట్యాప్‌లను దొంగలించినట్లు తెలిపారు. వీటి విలువ దాదాపు రూ. 25 వేలు ఉంటుందన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

మొక్కలు నాటిన మిత్ర బృందం

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్, బొమ్మనహాళ్ క్యాంపునకు చెందిన గణేష మిత్ర మండలి యువ బృందం సహాయ సహకారాలతో ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఉద్దేహాళ్ సర్పంచ్ మారుతీప్రసాద్ వంద మొక్కలు పంపిణీ చేయగా రోడ్డుపక్కన మొక్కలు నాటి వెదురు బొంగులు, కంపచెట్లతో సంరక్షణ చేశారు. మొక్కలు నాటడంతో పాటు ట్యాంకర్లతో నీరు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు శ్రీనాథ్, నాగరాజు, రామాంజిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి కమిటీ ఛైర్మన్ కొత్తపల్లి బాబురావు, పయ్యావుల గిరీష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి అందజేత

రాయదుర్గంరూరల్: పట్టణంలోని మోడల్ స్కూలులో పదవ తరగతిలో పది పాయింట్లు సాధించిన కణేకల్లు కౌసర్ భానుకు రూ. పది వేలు ప్రోత్సాహక నగదు బహుమతి అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్‌నాయుడు తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్యవేడుకల్లో భాగంగా విద్యార్థినికి దాతలు అందించిన రూ. పది వేలు నగదును అందజేసినట్లు తెలిపారు.

సింగేపల్లిలో పారిశుధ్య పనులు

బొమ్మనహాళ్: సింగేపల్లిలో మంగళవారం పారిశుధ్య నివారణ కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచ్ నీలమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోను, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలలోను, డ్రైనేజీలు శుభ్రపరచడం, మురుగు కాలువ ల్లో నీరు లేకుండా చేయడం, బ్లీచింగ్ పౌడర్, వేస్ట్ ఆయిల్ చల్లడం, ప్రజల్లో అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఈవోఆర్డీ కొండయ్య, కార్యదర్శి నాగరాజు, అంజినప్ప పాల్గొన్నారు.

దళితులపై దాడి: పోలీసులకు ఫిర్యాదు

కణేకల్లు: తమ పొలంలో గట్టు వేసుకుంటుండగా పక్కపొలం రైతు లు తమపై అమానుషంగా దాడి చేసి నానా దుర్భాషలాడారంటూ తుంబిగనూరుకు చెందిన దళితులు గంగాధర, దుగ్గన్న, మల్లమ్మ, గాయత్రి, కాంతమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తుంబిగనూరు గ్రామ పరిసరంలో సర్వే నెంబర్ 58 డీసీ1లో తమకు 4.13 ఎకరాలు పొలం ఉండగా అందులో తాము మంగళవారం వ్యవసాయ పనుల నిమిత్తం గట్టు వేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పుడు పక్క పొలం రైతులైన లాయర్ తిప్పారెడ్డి, మిషిని ఈరప్ప, తిప్పేస్వామి, తిప్పయ్య, తిప్పయ్య కుమారులు మిషిని రవి, సిద్దేశ్వర, తదితరులు పొలం వద్దకు వచ్చి తాము వేసుకున్న గట్టు చెరిపి తమపై దాడి చేశారన్నారు. ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని బాధితులు కణేకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ పోలీస్ స్టేషన్‌లో వారిని పరామర్శించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించండి : హెచ్ఎం

బొమ్మనహాళ్: పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామస్తులు సహకరించాలని హెచ్ఎం రామలింగాదేవి కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను, నోట్ పుస్తకాలను, పెన్నులను గ్రామస్థుల ద్వారా పంపిణీ చేశారు. బళ్లారి జెయిన్స్ బేరింగ్స్ కంపెనీ మేనేజర్ మణిమాలాదేవి సహాయ సహకారాలతో పాటు హెచ్ఎం రామలింగాదేవి, ఉపాధ్యాయురాలు పద్మజ పాఠశాల అభివృద్ధికి రంగులు, విద్యుత్ కనెక్షన్లను ఫ్యాన్లను బహుకరించారు. గ్రామస్థులు కూడా పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, హనుమంతు, పాఠశాల సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్యంలో పాఠశాలకు టీడీపీ నాయకుడి విరాళం

డీ హీరేహాళ్: కల్యం పాఠశాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి కల్యం తిప్పేస్వామి, ఉప సర్పంచ్ విరాళం ఇచ్చా రు. మంగళవారం తిప్పేస్వామి రూ. 5వేలు, ఉపసర్పంచ్ రూ. 2 వేలు విరాళం అందజేశారు. పాఠశాలలో ఫర్నీచర్, ఇతర అత్యవసరాల కోసం వా డుకునేందుకు వీలుగా విరాళం ఇచ్చినట్లు తిప్పేస్వామి తెలిపారు.

రహదారి నియమాలు పాటించండి

ఎస్ఐ నబీరసూల్ సూచన

కళ్యాణదుర్గం రూరల్: రహదారి భద్రతకై పది సూత్రాలు పాటిస్తే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని రూరల్ ఎస్ఐ నబీరసూల్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామీణ ప్రాంతాల్లో ఆటో, పలు వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ పాదచారులను జీబ్రా గుర్తులను దాటనివ్వండి, నెమ్మదిగా వెళ్లండి, సీటు బెల్టు రక్షణ కవచమన్నారు. రహదారి నియమాలు పాటిస్తే ప్రమాదాలు నియంత్రించవచ్చన్నారు. గంటకు 20కి.మీ వేగంతో నియంత్రణ పాటిస్తూ వాహనం నడపాలన్నారు. సంసిద్ధతతో కూడిన వాహనాన్ని ఉపయోగించాలన్నారు.

సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రయాణం ప్రమాదమన్నారు. మద్యపానం సేవించి వాహనం నడుపరాదని, తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. ఇలాంటి భద్రతా నియమాలు పాటిస్తే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మహంతపురంలో ఘనంగా కృష్ణాష్టమి

కుందుర్పి: మండల పరిధిలోని మహంతపురం గ్రామంలో మంగళవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రధానంగా శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఉంచి మహిళలు జ్యోతులు మోసుకుని, యువకులు రంగులు పూసుకుని ప్రధాన రహదారి గుండా మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు ఉట్టిని ఏర్పాటుచేసి పూజలు చేపట్టారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగంతో పాటు అన్నదానం చేపట్టారు. పిల్లలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహంతపురం గ్రామానికి చెందిన యాదవుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.


మహంతపురంలో శ్రీకృష్ణుడి విహారం..

కంబదూరు (చెన్నంపల్లి): మండల పరిధిలోని చెన్నంపల్లిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం గ్రామంలో వెలసిన శ్రీకృష్ణుని ఆలయంలో హరి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణునికి పూజలు నిర్వహించారు. అనంతరం కలశాలను చేతపట్టుకుని మహిళలు ఊరేగింపుగా వెళ్లారు.


చెన్నంపల్లిలో కళశాలతో ఊరేగింపు

శెట్టూరు: మండలంలోని అడవి గొల్లపల్లిలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. యువకులు శ్రీకృష్ణుని చిత్రపటాన్ని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు.

పాఠశాల అభివృద్ధికి యువత సాయం స్ఫూర్తిదాయకం

కళ్యాణదుర్గం రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల్లో చైతన్యానికి స్ఫూర్తినిస్తూ ఆర్థికసాయం అందించడం అభినందనీయమని జడ్పీహెచ్ఎస్ నారాయణపురం ప్రధానోపాధ్యాయుడు అజంతుల్లా పేర్కొన్నారు. మంగళవారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్పంచ్ సుగుణ అధ్యక్షత వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్న రాపూరి విజయ్‌కుమార్, భార్గవ్‌లు పాఠశాల అభివృద్ధి కోసం, ప్రతిభా పురస్కారాల కోసం రూ.30వేలను తమవంతు సాయంగా ప్రకటించారు. తలారి వెంకటేశులు కూడా తనవంతు సాయంగా మరో రూ.15వేలు ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద పాతిరెడ్డి, చంద్రశేఖర్, అశ్వర్థ, సనత్, బాలాజీ, పాతన్న, గ్రామపెద్దలు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు

ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణ శివార్లలో పేకాట ఆడుతున్న ఏడుమందిని మంగళవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ఎస్ఐ శంకర్‌రెడ్డి తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడిచేసి వారి వద్ద నుంచి రూ. 1250లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

నాగిరెడ్డిపల్లిలో పోలీసు కవాతు

బ్రహ్మసముద్రం: మండలంలోని నాగిరెడ్డిపల్లిని ఫ్యాక్షన్ గ్రామంగా గుర్తించడంతో మారెమ్మ జాతర సందర్భంగా మంగళవారం గ్రామంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఎస్ఐ రెహమాన్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి గ్రామంలోని వీధుల గుండా కవాతు చేపట్టారు. జాతరలో ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లోకల్ గైడ్ (local guide)

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి బుధవారం స్థానిక మార్కెట్‌యార్డులో నిర్వహించే గోళ్ల బాదన్న సంతాప సభలో పాల్గొంటారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, లక్ష్మీనారాయణ: శమంతకమణి, లక్ష్మీచక్రవర్తి: ఏజెంటు భైరవ, వరలక్ష్మి: లై, విజయలక్ష్మి: జీజే, రంగా సెంట్రల్: నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, నక్షత్రం

చంద్రన్న బీమా సాయం అందజేత

శెట్టూరు: మండల కేంద్రానికి చెందిన మాబున్ని(40) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. చంద్రన్న బీమా పథకంలో భాగంగా తక్షణసాయం కింద రూ. 5వేలను వారి కుటుంబసభ్యులు రఫికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కవిత, మండల కన్వీనర్ తిప్పారెడ్డి, బీసీసెల్ నాయకుడు నగేష్, ఎంపీటీసీ నాగరాజు, ఆదిశేషు, వెలుగు ఏపీఎం నీలారెడ్డి, మహిళా సంఘం ప్రతినిధురాలు, తదితరులు పాల్గొన్నారు. ఈ ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రతిభావంతులకు అవార్డుల ప్రదానం



మంత్రి కాలవ శ్రీనివాసులు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జేసీ2 ఖాజామొహిద్దీన్



హరేరాంనాయక్, శ్రీరామమూర్తి, నాగభూషణం, వెంకటేశ్వర్లు, సుందరేవడ్డీ, సుబ్రహ్మణ్యశర్మ, శివశంకర్‌రెడ్డి, శివరాంప్రసాద్, సుధాకర్‌బాబు



మాంచోఫెర్డర్, మల్లారెడ్డి, రామ్మూర్తి, కేఎస్ రామారావు, నారాయణనాయక్, శివరామకృష్ణ, జయసింహారెడ్డి, శ్రీరంగన్న, సీహెచ్ వెంకటేశ్వర్లు



కుమారయ్య, పక్కీరయ్య, గోపాల్‌రెడ్డి, శాంతిప్రియ, శ్రీధర్, వెంకటనారాయణ, నాగభూషణం, గోపీనాథ్, శ్రీనివాసమూర్తి, జగదీశ్‌కుమార్, శివకుమార్, వెంకటరాముడు, నటరాజ్, లక్ష్మీనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్‌కుమార్, బీఎస్ బషీర్



అనిల్‌కుమార్, జగన్నాథరావు, వలీసాబ్, సుబ్రహ్మణ్యం, పద్మావతి, నారాయణమూర్తి, ప్రభంజన్‌రెడ్డి, గోవింద్‌నాయక్, విశ్వనాథ్, జయరామప్ప, శ్రీనివాస్, ఆనందరావు, ఆంజనేయులు, శివన్న, ఖతిజున్ ఖుబ్రా, రఘు, గంగాధర



ప్రసాద్, హమీద్‌బాషా, ప్రకాష్‌రావు, క్రిష్టప్ప, మున్వర్‌బాషా, రవిప్రకాష్‌రావు, శేషాచలం, రత్నమయ్య, ఈశ్వరయ్యశెట్టి, ఇంతియాజ్‌అహ్మద్, ఏవీ రమణారెడ్డి, విజయప్రశాంతి, రామ్మోహన్, రమణప్ప, నారాయణస్వామి, చంద్రాచారి, మల్లికార్జున



రామాంజనేయరెడ్డి, అజ్మతుల్లా, రామాంజనేయులు, వేమారెడ్డి, కాటమయ్య, గిరీష్, బోయేజ్‌బాబు, హేమావతి, మహబూబ్‌బాషా, శ్రీనివాసులు, కృష్ణమీనన్, వెంకటేశ్వర్లప్రసాద్, సురేంద్రనాయక్, ఓబిలేసు, అమరేష్‌రెడ్డి, రమేష్‌నాయక్, ఫక్రుద్దీన్



రామకృష్ణారెడ్డి, రామ్మోహన్‌చౌదరి, అజ్మల్, కరియప్ప, మల్లికార్జునయ్య, దేవరాజులు, సుబ్బరాయుడు, ప్రవీణ్‌కుమార్, సుబ్బారెడ్డి, సూర్యనారాయణ, ఫయాజ్‌బేగ్, పీర్‌బక్షవలి, వన్నూరుస్వామి, మస్తాన్, సత్యనారాయణ, శివమ్మ, వరలక్ష్మి



మస్తాన్‌వలి, గౌరమ్మ, మోహన్‌రావ్, సత్యనారాయణ, కమల, మంజువాణి, వన్నూరమ్మ, విరూపాక్షి, రామ్‌కిషోర్, భానుమూర్తి, నిస్సార్‌బేగ్, సులోచనకుమారి, నారాయణస్వామినాయక్, సరోజమ్మ, రవినాయక్, సకున్‌బీ, పావనిరేఖ



రమేష్, భాస్కర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రారెడ్డి, లలితాబాయి, ఓబిలేసు, శ్రీనివాసులు, హరనాథ్, రాజసింహ, రమాదేవి, కరుణశ్రీ, నూర్జహాన్‌బీ, రామ్మోహన్‌నాయుడు, జాకీర్, శ్రీరాములు, లక్ష్మీదేవి, శివప్రసాద్




నందకుమార్, శ్రీరాములునాయక్, సాదిక్‌వలి, ఓబుల్‌రెడ్డి, హేమ్లానాయక్, సత్యనారాయణశెట్టి, సాయిప్రసాద్, సతీష్, ఉమాబాయి, శ్రీధర్, శ్రీనివాసులు, వెంకటలక్ష్మి, సుజాత, రామునాయక్, రాజేశ్వరి, సువానాసోని, వీరన్న



వెంకటేశ్, సీ వెంకటేశు, శ్రీనివాసులు, గోపి, మల్లికార్జునరెడ్డి, రామాంజనేయులు, వెంకటేశ్వర్‌రెడ్డి, సుజాత, మంజుల, సుధాకర్, రాజగోపాల్‌రెడ్డి, అనిల్‌కుమార్, రామకృష్ణయ్య, వీణామృదుల, వెంకటనారాయణ, భవాని, మనోజ్‌కుమార్



శివన్న, జయరాంనాయక్, నాగభూషణం, సుచరిత, మల్లికార్జున, శ్రీనివాసులురెడ్డి, వీరయ్య, తిరుపాల్‌నాయక్, మోహన్‌బాబు, అశోక్, రంగనాథ, జహీదాబేగ్, పోతులయ్య, శ్రీనివాసులు, అన్వరుల్లా, రవీంద్రనాథ్‌రెడ్డి, వెంకటేశ్



వీరనారాయణరెడ్డి, సుధీంద్రరావ్, గిరీష్, నిరంజన్, శ్రీకాంత్‌నాయక్, ప్రభాకర్, విజయ్‌కుమార్, ఆంజనేయులు, తిరుమల్‌రెడ్డి, గౌస్‌మొద్దీన్, సురేష్‌కుమార్, ఈఎంఎస్‌పీ కుమార్, హరికృష్ణ, శోభారాణి, శంకరప్ప, వెంకటేశ్‌కుమార్, యుగేశ్వరీదేవి



వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదనచౌదరి, ధనుంజయ, కృష్ణారావు, శైలజ, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, శేషుబాబు, మహబూబ్‌బాషా, చిరంజీవి, శ్రీమన్నారాయణ, శైలకుమారి, అమృతవాణి, కిరణ్‌కుమార్, పెద్దఈశ్వరయ్య, శివరామకృష్ణ

పెళ్లి ముందు రోజు వరుడు పరార్



హిందూపురం టౌన్: పెళ్లికి ఒక రోజు ముందు పెళ్లికుమారుడు పరారయిన ఉదంతమిది. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని పోచనపల్లి గ్రామంలో మంగళవారం ఈ సంఘటన జరిగింది. టూటౌన్ సీఐ మధుభూషణ్ కథనం మేరకు.. పోచనపల్లికి చెందిన పవన్‌కుమార్‌కు కర్ణాకటక రాష్ట్రం పోలేపల్లికి చెందిన ఓ అమ్మాయితో వివాహం నిశ్చయమయింది. బుధవారం మూహూర్తం ఉండగా మంగళవారం మధ్యాహ్నం పెళ్లికుమారుడు పవన్ చెప్పుల కోసమని హిందూపురం పట్టణానికి వచ్చాడు. చెప్పులు కొనుగోలు చేసి.. వాటితో పాటు ద్విచక్ర వాహనాన్ని కూడా అక్కడే వదిలిపెట్టి పరారయ్యాడు. అయితే ఎంతసేపటికీ పెళ్లికుమారుడు రాకపోవడంతో అతడి బంధువులు మంగళవారం సాయంత్రం పట్టణంలోకి వచ్చి ఓచెప్పుల షాపు వద్ద ద్విచక్ర వాహనాన్ని గుర్తించారు. ఫోన్ స్విచ్‌ఆఫ్ వస్తూండడంతో టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. మంగళవారం రాత్రి నలుగు వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా.. పెళ్లికుమారుడు రాకపోవడంతో బంధువులంతా ఆందోళనకు గురయ్యారు. బుధవారం ఉదయంలోగా పెళ్లి కుమారుడు వస్తే పెళ్లి జరుగుతుందని, లేదంటే ఆగిపోయే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. పెళ్లికి ఒకరోజు ముందు అన్నీ సిద్ధంచేసుకున్నాక పెళ్లికుమారుడు పరారుకావడంతో ఇరు కుటుంబికులతోపాటు బంధుమిత్రులంతా ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు పోలీసులు, మరోవైపు బంధువులు పెళ్లికుమారుడిని వెతికే పనిలో పడ్డారు.

ట్రాక్టర్ బోల్తా..డ్రైవర్ మృతి

గుత్తిరూరల్: కర్నూలు జిల్లా ఎర్రగుడి గ్రామ శివారులో ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటనలో డ్రైవర్ నాగరాజు (35)మృతి చెందాడు. అనంతపురం జిల్లా సరిహద్దు అయిన కర్నూలు జిల్లా ఎర్రగుడి గ్రామానికి చెందిన నాగరాజు ట్రాక్టర్‌తో పొలం దున్నుతూ రివర్స్ గేర్‌వేయడంతో అదుపుతప్పి.. ట్రాక్టరు ఒక వైపు బోల్తాపడగా, నాగరాజు మరోవైపు పడ్డాడు. ఈ సంఘటనలో తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి వెళ్లి చూడగా అప్పటికే నాగరాజు మృతి చెంది ఉన్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

ఓబుళదేవరచెరువు : మండలంలోని వడ్డివారిపల్లికి చెందిన వడ్డె శివశంకర్ (35) అనే యువకుడు బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని నారప్పగారిపల్లె వద్ద హైపవర్ విద్యుత్ టవర్‌కు తన పంచెతో ఉరి వేసుకున్నాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

కట్టుకున్నోడే.. హంతకుడు..

అనుమానంతోనే దారుణం..

నిందితుడి అరెస్టు...



నిందితుడి అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

ముదిగుబ్బ: కదిరి రూరల్ మండలం వై కొత్తపల్లికి చెందిన సరస్వతిని భర్త గంగిరెడ్డే హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను పట్నం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్నం ఎస్‌ఐ రాఘవ, కదిరి పట్టణ సీఐ శ్రీనివాసులుతో కలిసి డీఎస్పీ వెంకటరమణ వెల్లడించారు. గంగిరెడ్డి తన భార్య సరస్వతిపై అనుమానం పెట్టుకున్నాడు. అది తీవ్రమై ఆమెను చంపాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా ఈనెల 11న ఎర్రదొడ్డి గంగమ్మ మోరీ వద్దకు భార్యను తీసుకెళ్లాడు. రాళ్లతో ఆమె తలపై బలంగా బాది, చీర కొంగుతో గొంతు బిగించి హత్య చేసి, పారిపోయాడు. సరస్వతి మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని, పరిశీలించారు. అందులోని వీడియో క్లిప్పింగ్ ఆధారంగా భర్తే హంతకుడని గుర్తించారు. గాలింపు చేపట్టి మంగళవారం పట్నం పోలీసు స్టేషన్ సమీపంలో గంగిరెడ్డిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ, ఎస్‌ఐ, సిబ్బందిని అభినందించారు.

స్వాతంత్ర్య వేడుకల్లో వెల్లివిరిసిన దేశభక్తి

అనంతపురం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవాల్లో దేశభక్తి వెల్లివిరిసింది. 'జయహో.. భారత్.. జయ హో.. భారత్‌మాత..' అని ప్రతి హృదయం ని నదించింది. అనంత నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో జాతీయత, సమైక్యత.. త్రివర్ణమై రెపరెపలాడాయి. ప్రభుత్వ శాఖల శకటాలు ఆకట్టుకున్నాయి. తొలుత వివిధ విభాగాల పోలీసులు పరేడ్ నిర్వహించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యాన వన, పశుసంవర్ధక, అటవీ, డ్వామా, డీఆర్‌డీఏ, పౌరసరఫరాలు, గృహనిర్మాణ, వైద్య ఆరోగ్య, సాంఘిక సంక్షేమ, పోలీసు, అగ్నిమాపక శాఖల శకటాలను సంబంధిత అధికారులు ప్రదర్శించారు. శకటాలపై ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలను చిత్రాల రూపంలో ప్రదర్శించడంతోపాటు వాటి ఆవశ్యకతపై కళాకారులతో ప్రదర్శన లిస్తూ.. ముందుకు సాగారు. వ్యవసాయ శాఖ శకటంతోపాటు వచ్చిన ఆదరణ వారి మేలుజాతి ఎద్దులు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. గ్రౌండ్‌లో ఆ యా శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, చిత్రాలను ప్రదర్శించారు. పలు శాఖల పథకాల ద్వారా ఉపాధి పొందుతున్నటువంటి అంశాలతోపాటు చేనేత వస్త్రాలు, బొమ్మలు, ధాన్యాల వంటి ఉత్పాదనలను సైతం ప్రదర్శనకు వుంచి, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా కూడేరు కేజీబీవీ, అనంతపురం నగరానికి చెందిన విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, ఆర్డీటీ పాఠశాల, గార్లదిన్నెకు చెందిన అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, కేజీబీవీ చిన్నారులు పలు దేశభక్తి గేయాలకు నృత్యాలు చేశారు.

ఈ ప్రదర్శనల్లో శకటాల విభాగంలో డీఆర్‌డీఏ శకటానికి మొదటి బహుమతి, వ్యవసాయ శాఖకు ద్వితీయ, డ్వామా శకటానికి తృతీయ బహుమతి లభించాయి. చిన్నారుల నృత్యప్రదర్శనల్లో అనంతపురం నగరానికి చెందిన ఆర్డీటీ పాఠశాలకు మొదటి, కూడేరు కేజీబీవీకి ద్వితీయ, గార్లదిన్నెకు చెందిన అక్షర పాఠశాలకు తృతీయ బహుమతులు వరించాయి.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

హిందూపురం అర్బన్: గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన ఓ విద్యార్థి ఉదంతమిది. పట్టణ పరిధి లోని సూరప్ప కట్ట అంబేద్కర్ నగర్‌వద్ద మంగళవారం ఈ సంఘటన జరిగింది. తండ్రి సూరి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అంబేద్కర్ నగర్‌కు చెందిన ప్రభుకుమార్ స్థానిక బాలాజీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పట్టణంలో తమకు దారి తెలియదని, దారిచూపి సహకరించాలంటూ 20రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు కారులో ప్రభుకుమార్‌ను తీసుకెళ్లారు. అయితే వారు గార్లదిన్నె వద్ద వదిలేసి వెళ్లారు. ఈ విషయం ప్రభుకుమార్ తన తండ్రికి ఫోన్ ద్వారా తెలియజేశాడు. తాను ఇంటికి వస్తున్నానని, ఎవరూ భయపడవద్దని చెప్పాడు. అయితే ఆ రోజు నుంచి మతి స్థిమితం లేని వ్యక్తిలా ప్రవర్తిస్తుండేవాడు. ఈ క్రమంలో మంగళవారం మేడ మీద గదిలోకి వెళ్లి గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. గదిలో రక్తపు మడుగులో పడి ఉన్న తన కుమారుడిని చూసి హుటాహుటిన ద్విచక్రవాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపాడు. వైద్యులు అమరేష్ పరిశీలించి పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ఐదుగురు ఉపాధ్యాయులు, ఇద్దరు క్లర్కుల అరెస్టు

రూ.35,400నగదు స్వాధీనం

హిందూపురం టౌన్: సభ్యసమాజం తల దించు కునేలా ఆ ఉపాధ్యాయులు నడుచుకున్నారు. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన వారు స్వాతంత్ర్య దినోత్సవం రోజు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించాక వారు ఉపాధ్యాయులని తెలిసి పోలీసులే నివ్వెరపోయారు. పట్టణ పరిధిలోని మోడల్ కాలనీవద్ద కొంతమంది పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందుకున్న డివిజన్ టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి మంగళవారం దాడి చేశారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అరెస్ట్‌చేసి వారి వద్ద నుంచి రూ.35,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. అయితే పట్టుబడిన వారిలో ఐదుగురు ఉపాధ్యాయులు, ఇద్దరు ఎమ్మార్సీ క్లర్కులు, మరొకరు ఉన్నారు. ఉపాధ్యాయులు లేపాక్షి మండలంలో పనిచేసేవారని తెలిసింది. ఏదిఏమైనా స్వాతంత్ర్య దినోత్సవం రోజు పేకాటలో ఉపాధ్యాయులు పట్టుబడటం చర్చనీయాంశమైంది. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఉత్తమ పురస్కారాలు అందుకున్న అధికారులు



నాగేశ్వరమ్మ | చెన్నకేశవరెడ్డి | రమేష్‌చంద్ర | మహ్మద్‌ఉస్మాన్ | వెంకటనారాయణ | వెంకటనాగేంద్రప్రసాద్ | అమృతసాగర్ | యామినీమురళీమోహన్ | రామచంద్రమూర్తి | శ్రీదేవి | గంగాధర్‌రెడ్డి



శ్రీనివాసులు | కళ్యాణ్‌చక్రవర్తి | కే నారాయస్వామి | ఎన్ నారాయణస్వామి | తబ్రేజ్ | మహబూబ్‌బాషా | ఫణిశేఖర్ | ఎస్ శ్రీనివాసులు | ఎం శ్రీనివాసులు | ఓబిలేసు | మోహన్ | మల్లికార్జున | రామాంజనేయులు | రామకృష్ణప్ప | ఆదిశేఖర్‌రెడ్డి | రాఘవేంద్ర | రాజస్వరూప్‌కుమార్



రాజేంద్రనాథ్‌యాదవ్ | హరినాథ్ | ఈదుర్‌బాషా | రాజశేఖర్‌రెడ్డి | హరినాథ్‌రెడ్డి | శేఖర్ | ఆంజనేయులు | లక్ష్మినారాయణ | ఏవీ రమణ | నిరంజన్‌రావు | నాగేశ్వర్‌రావ్ | శ్రీనివాసులు | షెక్షావలి | వెంకటనారాయణ | వెంకటేష్‌నాయక్ | ఫిరోజ్‌సాహెబ్ | హర్షవర్దన్‌రాజు



ఈశ్వరయ్య | రాము | నరేంద్రకుమార్ | నరసింహులు | ఆదినారాయణ | ప్రభాకర్ | రంజిత్‌కుమార్ | నారాయణస్వామి | మాధవి | దస్తగిరి | మహబూబ్‌బాషా | మహ్మద్ రఫి | ఆంజనేయులు | వేణు | సమాధానమ్మ | రవీంద్ర కుమార్ | రాధాకృష్ణ



వెంకట క్రిష్ణ | రవీంద్రా రెడ్డి | జానకి రాముడు | అనిల్ బాబు | నాగేంద్ర నాయక్ | మురళీధర్ | రంగనాథం | కృష్ణానాయక్ | వెంకట నారాయణ | ప్రసాధ్ | నరసింహులు | అవినాష్ | వేణుగోపాల్ | సాంబశివాచారి | హుసేనప్ప | మల్లిఖార్జున | వెంకటేశ్వర్లు



వైజి శంకర్ | మల్లారెడ్డి | రత్న శిరోమణి | కృష్ణ | వెంకటలక్ష్మమ్మ | ప్రసాదరావు | నారాయణ స్వామి | ఫకృద్దీన్ అలీ అహ్మద్ | మల్లిఖార్జున రావు | రాజు నాయక్ | వీర బ్రహ్మం | లక్ష్మీకాంత్ రెడ్డి | సాయిబాబా | ఈదుర్‌భాష | మధుమోహన్ రెడ్డి | మహబూబ్ బాషా | మనోహర్

శకటాల జోరు...


జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ - వెలుగు శకటం


వ్యవసాయశాఖ


రాష్ట్ర గృహ నిర్మాణశాఖ..




థ్యాంక్యూ సీఎం సర్ వాహనాలు..


పౌరసరఫరాల శాఖ...




సినీనటులు రాజారవీంద్ర తదితరులు


జాతీయ జెండా దుస్తుల్లో చిన్నారులు..


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి కాలవ.. ఎమ్మెల్యే ఉన్నం..

భారత్‌మాతాకీ జై....



జయహో..

అనంత నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ప్రభుత్వ శాఖల శకటాలు ఆకట్టుకున్నాయి. తొలుత వివిధ విభాగాల పోలీసులు పరేడ్ నిర్వహించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, అటవీ, డ్వామా, డీఆర్‌డీఏ, పౌరసరఫరాలు, గృహనిర్మాణ, వైద్య ఆరోగ్య, సాంఘిక సంక్షేమ, పోలీసు, అగ్నిమాపక శాఖల శకటాలను సంబంధిత అధికారులు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కట్టిపడేశాయి.


పే....ద్ద జాతీయ పతాకం..

సాంస్కృతిక హోరు..






లలితకళా పరిషత్‌లో సంబరాలు....










పోలీసుల ర్యాలీ...


కెమెరాలో బంధిస్తూ..


మొక్క నాటుతున్న మంత్రి కాలవ తదితరులు









అనంత నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు





స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి కాలవ, ఎమ్మెల్యేలు గోనుగుంట్ల సూర్యనారాయణ, ప్రభాకర్‌చౌదరి, ఎమ్మెల్సీ శమంతకమణి

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	- 4	-1	+1	-2	+1	-3	+1	- 4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే
4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. **మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?**
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. **ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?**
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. **ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?**
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. **జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?**
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. **1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?**
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. **భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?**
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. **1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?**
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. **1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?**
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. **రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?**
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. **ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?**
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. **ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?**
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. **ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?**
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. **ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. **ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?**
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. **జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?**
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. **ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?**
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. **రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?**
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. **ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. **ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?**
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం


కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. **ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?**
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. **వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. **చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?**
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. **జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?**
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. **ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?**
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. **6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?**
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. **ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. **నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?**
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. **మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?**
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. **అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?**
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. **అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?**
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. **అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?**
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. **స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?**
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. **ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?**
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. **భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?**
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. **'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?**
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. **ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?**
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. **ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?**
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. **మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?**
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. **మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?**
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. **ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?**
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. **ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?**
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. **ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?**
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. **నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?**
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. **మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?**
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. **ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?**
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. **పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?**
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. **నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?**
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. **సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?**
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. **అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?**
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. **భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?**
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.



ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : మంత్రి కాలవ శ్రీనివాసులు బుధవారం ఉదయం కణేకల్లులో సమ్మర్ ట్యాంక్ పరిశీలిస్తారు. అనంతరం కళ్యాణదుర్గంలో టీడీపీ నాయకుడు బాదన్న సంతాపసభలో పాల్గొంటారు. అనంతరం నంద్యాలకు వెళతారు.

సినిమా గైడ్

రాయదుర్గం : మధు : నేనే రాజు నేనే మంత్రి
కేటీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్వీ సినిమాక్స్ : పిదా
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : జయ జానకి నాయక
ఉద్దేహాళ్ - తాజ్ : లై

వైభవంగా కృష్ణాష్టమి


ఊరేగింపులో నాట్యం చేస్తున్న దృశ్యం

రాయదుర్గం: పట్టణంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంతానవేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు రుక్మిణిసత్యభామ దేవేరులతో సహా స్వామివారికి ఫలపంచామృతాభిషేకం నిర్వహించారు. 7 గంటలకు స్వామి అర్చనానందచే శ్రీమత్ భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రముల పారాయణం, కృష్ణనామ సంకీర్తనల ఆలాపన నిర్వహించారు. 9.30 గంటలకు శ్రీవారిని అలంకరించి వైభవంగా పట్టణ పురవీధులలో ఉభయ దేవేరులతో సహా స్వామివార్ల ఉత్సవంలో ఊరేగించా రు. 10 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి వారిచే భజన, గానలహరి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు శారదా సన్నిధి, వేణుగోపాల స్వామి భక్త బృందంచే శ్రీకృష్ణ భజన నామ సంకీర్తన నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శ్రీవారి ప్రాకారోత్సవం (పల్లకి సేవ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ గుణపాటి దీపక్‌రెడ్డి సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి కమిటీ గౌరవాధ్యక్షుడు రామ్మూర్తి స్వామిజీ, బీటీ తిప్పేస్వామి, కేడిమి వెంకటేశులు, ఏటూరు శ్రీనివాసులు, మోపూరు వసంతరాజు, అధ్యక్షులు బంగి ఉమాశంకర్, ఉపాధ్యక్షుడు వేల్పుల వెంకటేశులు, కార్యదర్శి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో.. బీఎన్ హళ్లి, కొండాపురం గొల్లదొడ్డి, ఆర్‌బీవంక గొల్లదొడ్డి, మల్కాపురం గొల్లదొడ్డి తదితర గ్రామాలలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను యాదవ కులస్థులు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణుని చిత్రపటాన్ని అలంకరించి ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లలో ఊరేగించారు.

బొమ్మనహాళ్‌లో... చంద్రగిరిలో వెలసియున్న శ్రీ రుక్మిణి పాండు రంగస్వామి దేవాలయం వద్ద మంగళవారం గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు శ్రీ వైద్యం కృష్ణ కంఠీరవ చార్యులు ఆధ్వర్యంలో గోపూజ, నగర సంకీర్తన, స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం సాయంకాలం దేవాలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో యాదవ సంఘం సభ్యులు తిప్పేస్వా మి, గోపాల్, ఈరణ్ణ, శివ, శీన తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్ : శ్రీకృష్ణాష్టమి, విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసుదేవానంద సరస్వతి స్వామిజీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో గోకులాష్టమి శోభాయాత్ర నిర్వహించారు. మార్కాండేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు రామనాథం, ప్ర. దాన కార్యదర్శి రామమూర్తి స్వామి, సత్సంగ్ ప్రముఖ్ రుద్రముని, గోరక్ష ప్రముఖ్ వడ్డే శ్రీనివాసులు, మాతృమండలి నగర ప్రముఖ్ జ్ఞానేశ్వరి, పట్టణ కన్వీనర్ రాము తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు : కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం కణేకల్లులో ఘనంగా నిర్వహించారు. ఆయోధ్య విద్యాలయ ఆధ్వర్యంలో స్థానిక చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ వేషధారణ పోటీలకు విశేష స్పందన లభించింది. పలువురు చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో అలరించారు. కృష్ణాష్టమి సందర్భంగా పోటీలు నిర్వహించి అందులో అత్యుత్తమంగా నిలిచిన వారికి బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

డీహీరేహాళ్: మండల కేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా కన్నుల పండుగగా ఇక్కడ గొల్ల కులస్తులు జరుపుకున్నారు. ఉదయం ట్రాక్టర్‌లో కృష్ణుని ప్రతిమ ఉంచి గ్రామంలో వాడవాడా ఊరేగించారు. అనంతరం కృష్ణుని ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి అన్నదానం చేశారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

రాయదుర్గం : స్వాతంత్ర్య దిన వేడుకలను మంగళవారం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య సమర యోధుల వేషాధారణలతో జాతీయ పతకాన్ని ఊరేగించారు. జాతిపిత గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జూనియర్ సివిల్ కోర్టు లో జడ్జి అప్పస్వామి, పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ముదిగల్లు జ్యోతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, మో డల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ప్రకాష్‌నాయుడు, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ చలపతిరావు , మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో నాగమణి, టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు, వైసీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ కన్వీనర్ నబీష్, కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు హనుమంతరాయుడు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ సోమశేఖర్, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ సత్యనారాయణ, మన్సూర్ అలీఖాన్, ఆర్టీసీ డిపోలో డీఎం మద్దిలేటి, పెన్షనర్ల సం ఘం భవనంలో అధ్యక్షుడు రామాంజినేయులు, పం చాయతీరాజ్ కార్యాలయంలో డీ ఈ రాజన్న, ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో డీఈ శ్రీనివాసులు, వెలుగు కా ర్యాలయంలో ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ మద్దిలేటి, మార్కెట్ యార్డులో కార్యదర్శి శివమహనందరెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోతీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో... స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భారతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కళావతి, మండలంలోని 74 ఉడేగోళంలో సర్పంచ్ గురుసిద్దప్ప, పల్లేపల్లిలో సర్పంచ్ గంగమ్మ, జుంజురాంపల్లిలో సర్పంచ్ పార్వతి, ఆవులదట్ల గ్రామంలో సర్పంచ్ సోమక్క, కొండాపురంలో గంగమ్మ, బీఎన్ హళ్లిలో కుళ్లాయ్, రాయంపల్లిలో ఎంపీటీసీ రామాంజినేయులు, వడ్రవన్నూరులో సర్పంచ్ పద్మావతి, ఆవులదట్ల పీహెచ్‌సీ కేంద్రంలో డాక్టర్ కార్తీక్ కుమార్, డ్వామా కార్యాలయంలో ఏపీడీ పరంధామయ్య జెండాను ఎగురవేశారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్లు జిలాన్, తమ్మప్ప, శివశంకర్, తిప్పేస్వామి నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర రక్షణ వేదిక ఆధ్వర్యంలో... పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ఆంధ్ర రక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ సైనికులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కళాకారులచే భరతనాట్యం, మాజీ సైనికులకు గౌరవ సన్మానం, ఉత్తమ ఉపాధ్యాయులకు, ఉత్తమ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిభావంతులైన విద్యార్థులకు, కుటుంబ సంక్షేమ సలహా కేంద్రం సభ్యులకు గౌరవ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మంజునాథ, ఆర్గనైజర్ రము, కన్వీనర్ ఆనంద, అధ్యక్షుడు చంద్ర, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో... మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోను, గ్రామ సచివాలయాల్లోను, పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్యదిన వేడుక లు ఘనంగా జరుపుకున్నారు. బీటీపీ కస్తూర్బా విద్యాలయంలో ఎంపీపీ పాలయ్య పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయంలో ఆటల పోటీల్లో గెలుపొందిన బాలికలకు టీడీపీ కన్వీనర్ గిరిమల్లప్ప, సీనియర్ నాయకులు దానవేంద్ర, బీటీపీ కిష్టప్ప బహుమతులు ప్రదానం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పాలయ్య, ఎంపీడీవో మునెయ్య, గుమ్మఘట్ట ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ చాకలి రామాంజినేయులు పతాకావిష్కరణ గావించారు. అనంతరం విద్యార్థులు గ్రామ పురవీధుల్లో దేశ నాయకుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు కన్వీనర్ గిరిమల్లప్ప, సర్పంచ్ మారెక్క, నాయకులు దానవేంద్రం తదితరులు బహుమతులు ప్రదానం చేశారు. గోనబావి పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ రమేష్, ఆర్టీటీ పాఠశాలలో ఏటీఎల్ నరసింగరావు, కలుగోడులో సర్పంచ్ మోహన్‌రంగా పతాకావిష్కరణ గావించారు.

కణేకల్లులో... స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ ఫాతిమాబీ, ఎంపీడీవో రెహానా బేగమ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీవాణి, ఆర్ఐ పోతన్న, స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ ఫక్రుద్దీన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యువరాజు, మోడల్ స్కూలులో ప్రిన్సిపాల్ స్వర్ణలత, బాలికోన్నత పాఠశాలలో శాంతాబాయి, హెచ్చెల్సీ కార్యాలయంలో డీఈ రామసంజన్న, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ హనుమానాయక్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కౌసల్య, ఉప సర్పంచ్ ఆనంద్, ఈవోఆర్డీ బారెన్‌సాబ్, మాల్యంలో సర్పంచ్ శోభ, ఎంపీటీసీ జ్యోతి, తుంబిగనూరులో ఎంపీటీసీ దేవమ్మ, యర్రగుంటలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వన్నారెడ్డి, సర్పంచ్ కేశవరెడ్డి, ఉడేగోళంలో ఎంపీటీసీ మారుతి, సర్పంచ్ శివశంకర్ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నబీరసూల్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణానాయక్, షేక్ ముజ్జుతో పాటు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏంజిల్స్ కాన్వెంట్ ఆధ్వర్యంలో.. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లిటిల్ ఏంజిల్స్ కాన్వెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ పలువురిని ఆకట్టుకుంది. దాదాపు 500 మంది విద్యార్థులు ప్రత్యేక దుస్తులు ధరించి స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకతను వివరించే విధంగా పురవీధుల్లో భారీ ఎత్తున మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో... బొమ్మనహాళ్‌లో వివిధ కార్యాలయాలపైన, పాఠశాలలపైన మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పార్వతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీరామ్ శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజగోపాల్, ఎమ్మార్సీలో ఎంఈవో భీమప్ప, హెచ్చెల్సీ కార్యాలయంలో ఏఈ రంజిత్ కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ హమీదుల్లా బేగ్, పీహెచ్‌సీ కేంద్రంలో డాక్టర్ గౌతమి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

డీ హీరేహాళ్‌లో... స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలో త్రివర్ణపతాకం రెపరెపలాడింది. డి.హీరేహాళ్ పంచాయతీలో సర్పంచ్ కురుబ లక్ష్మిదేవి తిప్పేస్వామి, మండల కార్యాలయంలో ఎంపీపీ పాల్తూరి పుష్పావతి, వెలుగు కార్యాలయంలో జయచంద్రారెడ్డి, పిహెచ్‌సీలో ఆరోగ్య విద్యాబోధకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, ఓబుళాపురంలో సర్పంచ్ వెంకటేశులు, మల్లికేతి, పులకుర్తి, నాగలాపురం, మడేనహళ్లి, కాదలూరు, గొడిశలపల్లి, ఎం. హనుమాపురం ఆయా గ్రామాల సర్పంచులు జెండాను ఎగరవేశారు.


పతాకావిష్కరణ చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి


బీటీపీలో ఎంపీపీ పాలయ్య


గుమ్మఘట్టలో ర్యాలీ


కణేకల్లులో...


బొమ్మనహాల్ ఎంపీడీఓ కార్యాలయంలో..


రాయదుర్గం తహసీల్దార్ కార్యాలయంలో..

నేడు కేంద్ర బృందం రాక

విద్యాశాఖలో మొదలైన అలజడి

హడావుడిగా ఆదర్శబాలికల హాస్టళ్ల ప్రారంభం

పరిశీలనకు పది పాఠశాలల ఎంపిక

అనంతపురం అర్బన్: రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్(ఆర్ఎంఎస్ఏ) కింద చేపడుతున్న పథకాల అమలు పరిశీలన(సర్వే) కోసం బుధవారం జిల్లాకు కేంద్ర బృందం రానుంది. మార్కెటింగ్ రీసోర్స్ సంస్థకు బాధ్యతలు అప్పగించడంతో ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం జిల్లాకు రానున్నారు. ఈ నెల 19వ తేదీ వరకూ నాలుగు రోజుల పాటు జిల్లాలోని పాఠశాలలను ఈ త్రిసభ్య కమిటీ పరిశీలించనుంది. ఆర్ఎంఎస్ఏ ద్వారా ఉన్నత పాఠశాలల్లో అమలు జరుగుతున్న సివిల్ వర్క్స్, బుద్ధిమాంద్యం, వికలాంగ పిల్లలకు అమలు చేస్తున్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ విద్య, దాని పురోగతి, వృత్తివిద్యాకోర్సుల అమలు, పిల్లలకు అవసరమైన ఫర్నిచర్, ల్యాబ్స్, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు తదితర వాటిపై పరిశీలించనున్నారు. ఇందుకోసం 2009 నుంచి ఆర్ఎంఎస్ఏ ద్వారా ప్రతిఏటా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తూ వస్తున్నారు. పైగా పథకాల మెయింటెనెన్స్ కోసం ఏటా ఒక్కొక్క ఉన్నత పాఠశాలకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకూ నిధులిస్తూ వస్తున్నారు. ఆ నిధులతో పథకాలు సక్రమంగా అమలు చేసి పిల్లలకు అందిస్తున్నారా..? లేదా? అనే విషయమై ఇప్పుడు కేంద్రం సర్వే చేయిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖలో అలజడి మొదలైంది. ఆదర్శ పాఠశాలల్లో బాలికల వసతి గృహాల నిర్వహణ, ప్రారంభోత్సవాలపై హడావుడి చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా.. హాస్టళ్లు ప్రారంభించలేకపోయారు. ఇందుకు ఆర్ఎంఎస్ఏ ద్వారా కేంద్రం నిధులిస్తోంది. అందుకే కేంద్ర బృందం ఆరా తీస్తే ఇబ్బందిపడాల్సి వస్తుందనే భయంతో వసతి గృహాల ప్రారంభోత్సవానికి విద్యాశాఖ కుస్తీపడుతోంది. మూడు రోజులుగా విద్యార్థినులు హాస్టళ్లలో ఉండేలా చూసి రెసిడెన్షియల్ వసతులు, భోజనం తదితర వాటిని కల్పించాలని ప్రిన్సిపాల్స్‌కు ఆదేశిస్తూ వస్తున్నారు. ఈనెల 9వ తేదీ నుంచి ఆమడగూరు, నల్లచెరువు ఆదర్శ పాఠశాలల వసతి గృహాల్లో వంటలు ప్రారంభించారు. 15వ తేదీ మంగళవారం రా ప్తాడు, యాడికిలో వంటలు ప్రారంభించారు. బుధవారం ధర్మవరం, గుత్తి మినహా ఇతర 13 ఆదర్శ పాఠశాలల్లోని బాలికల వసతి గృహాల్లో బాలికలకు వసతితో పాటు వంటలు ప్రారంభించాలని జిల్లా విద్యాశాఖ ప్రిన్సిపాల్స్‌కు ఆదేశాలిచ్చింది. దీంతో ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతున్నారు. ఇంకోవైపు ఆర్ఎంఎస్ఏ నిధులు.. ఖర్చు వివరాలపైనా అధికారులు గురిపెట్టారు. 2014-15 నుంచి 2016-17వరకూ మూడేళ్ల వివరాలు తెలియజేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. కాగా, కేంద్ర బృందం పరిశీలనకు పది పాఠశాలలను ముందుగానే ఎంపిక చేశారు. ఇందులో నార్పల బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేశేపల్లి, శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మవరంలోని సుందరయ్యకాలనీ నగరమున్సిపల్ ఉన్నత పాఠశాల, ధర్మవరం ప్రభుత్వబాలికల ఉన్నత పాఠశాల, హిందూపురం డివిజన్ పరిధిలోని సేవా మందిరం, సోమందేపల్లి, కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలలను కమిటీ పరిశీలించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయా పాఠశాలల్లో తగిన జాగ్రత్తలు చేపట్టారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నూతనంగా నియమితులైన డిప్యూటీ డీఈఓలతో డీఈఓ లక్ష్మీనారాయణ, ఏడీ శ్రీరాములు ప్రత్యేకంగా సమావేశమై తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు.

టీడీపీ కార్యాలయంలో జెండావిష్కరణ

అనంతపురం అర్బన్: నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి , ధర్మవరం ఎమ్మెల్యే వరదాపురం సూరి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. మిఠాయిలు పం చి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నర సానాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ, మేయర్ మదమంచి స్వరూప, వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవళ్లమురళి, బుగ్గయ్య చౌదరి, నెట్టెం వెంకటేష్, హంపాపురం జయప్ప, నెట్టెం బాలకృష్ణ, పలువురు నేతలు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జెండావిష్కరణలో పాల్గొన్న టీడీపీ నాయకులు



సినిమా చిత్రీకరణలో పాల్గొన్న సినీనటులు

స్వాతంత్ర్య దినోత్సవాల్లో సినీనటుల సందడి

అనంతపురం టౌన్: నగరంలోని పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో సినీనటులు సందడి చేశారు. ఓ చిత్రానికి సంబంధించి స్వాతంత్ర్య దినోత్సవాల చిత్రీకరణలో భాగంగా ఇక్కడి వేడుకలను చిత్రీకరించారు. నటులు రాజారవీంద్ర, కేరింత నటుడు పార్వతీశం, ఫన్‌బకెట్ మహేష్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకల సమయంలో వీరిపై పలు సన్నివేశాలు చిత్రీకరించారు. కాగా, స్వాతంత్ర్య వేడుకలకు సినీనటులు హాజరైన విషయం తెలుసుకుని పలువురు ప్రజలు, విద్యార్థులు వారితో సెల్ఫీలు తీసుకోడానికి ఎగబడ్డారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: నేనే రాజు నేనే మంత్రి
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: జయ జానకి నాయక
తరంగిణి	: నక్షత్రం
తేజస్వీణి	: టాయ్‌లెట్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: లై
స్వప్న	: టక్కర్ ఫంచ్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక

నీలిమా: రారండోయ్.. వేడుకచూద్దాం...

జిల్లా కోర్టులో పంద్రాగస్టు వేడుకలు

అనంతపురం లీగల్: 71వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కోర్టు ఎదుట జిల్లా జడ్జి శశిధర్‌రెడ్డి జాతీయ జెండాఎగురవేశారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలి తంగా తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని, అనంతరం ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత న్యాయవ్యవస్థపై ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ అసోసియేషన్ అధ్యక్షుడు భరత్‌భూషణ్‌రెడ్డి, కార్మిక న్యాయస్థానంలో న్యాయమూర్తి స్నేహలత, వినియోగదారుల ఫోరంలో ఆ ఫోరం చైర్మన్ ప్రమీలారెడ్డి, న్యాయవాదుల గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం చైర్మన్ చిదంబర్‌రావు జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో న్యాయమూర్తులు సుబ్రహ్మణ్యకుమార్, వెంకటేశ్వర్లు, మురళీమోహన్‌రెడ్డి, మా లతి, గీతావాణి, తాహీబ్ అహ్మద్, గురుప్రసాద్, శ్యాంప్రసాద్, జే. నా రాయణస్వామి, రాధాకృష్ణ మోహన్, విజయ్‌కుమార్, లక్ష్మణాచార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నారాయణస్వామి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు బుదేన్‌సాబ్, తిరుపతి నాయుడు, నాగలింగం, ప్రభుత్వ న్యాయవాది లేపాక్షి నాయుడు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు ఉల్లి విక్రయాలు ఉండవు

- ఎస్టేట్ ఆఫీసర్ ప్రతాప్

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం రైతు బజార్‌లో బుధవారం ఉల్లి విక్రయాలు ఉండవని ఎస్టేట్ ఆఫీసర్ ప్రతాప్‌రుద్ర ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు నుంచి స్టాక్ రావడం కొంత ఆలస్యం అవుతున్న నేపథ్యంలోనే బుధవారం సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. గురువారం నుంచి యథావిధంగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉల్లి విక్రయాలు చేస్తామన్నారు. ఈ మార్పును ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సన్మానాల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్ల

సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జత పరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane


చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

రంగులు వేయండి



చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?


రాము : నేను ఎస్‌ఎమ్‌ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్‌ఎమ్‌ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

కసాపురంలో కిక్కిరిసిన భక్తులు

గుంతకల్లురూరల్: శ్రావణమాసం నాలుగవ మంగళవారాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు కిక్కిరిశారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామి వారి మూలవిరాట్టుకు వేకువ జామునే గం గాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. విశేష పుష్పాలతో స్వామి వా రిని అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దసంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో వసతి గదులు లభించక ఆలయ ప్రధాన ద్వారం వద్దనే రాత్రి బస చేశారు. మరి కొందరు భక్తులు అద్దె గదులను ఆశ్రయించారు. దేవస్థానం వద్ద కనీసం తాగు నీటి సౌకర్యం లేకపోవడంతో హోటళ్లలో విక్రయించే మినరల్ వాటర్ కొనుగోలు చేసి దప్పిక తీర్చుకోవాల్సి వచ్చిందని పలువురు భక్తులు వాపోయారు. సాయంత్రం యథాప్రకారం స్వామి వారికి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ముత్యాలరావు, ఏఈఓ మధు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ వేమన్న, ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు, అర్చకులు ప్రశాంత్‌కుమార్, వేదపండితులు అనంత పద్మనాభ శర్మ, రామక్రిష్ణ అవధాని, ట్రస్టుబోర్డు ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, సభ్యులు తలారి రామలింగ, ప్రసాద్‌రెడ్డి, ఎస్‌ఎం జగదీశ్ ప్రసాద్, సతీష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




స్వామివారిని దర్శించుకునేందుకు క్యూకట్టిన భక్తులు, స్వామివారిని దర్శించుకుంటూ...

భక్తులతో కిటకిటలాడిన మురడి ఆంజనేయస్వామి ఆలయం



ప్రత్యేకాలంకరణలో ఆంజనేయస్వామి

డీ హీరేహాళ్: శ్రావణమాస మంగళవారాన్ని పురస్కరించుకుని మురడి ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం స్వామివారికి అర్చకులు అనంతశయన, రామాంజనేయులు ప్రత్యేకపూజలు చేశారు. ఉదయం 4 గంటల నుంచి ఆలయ గర్భగుడిని శుద్ధిచేసి పన్నీరాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. అనంతరం స్వామి వారిని అలకరించారు. భక్తులకు అన్నదానం, ప్రసాదవితరణ నిర్వహించారు. జిల్లాతో పాటు కర్ణాటక లోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు.

నమో ఆంజనేయా..!

నేమకల్లు కిటకిట



బొమ్మనహాళ్: శ్రావణమాస మంగళవారాన్ని పురస్కరించుకుని నేమకల్లులో భక్తులు కిటకిటలాడారు. నేమకల్లు ఆంజనేయస్వామికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్‌స్వామి, సంతోషకుమార్‌స్వామి, మురళి ఆధ్వర్యంలో స్వామివారికి మంగళవారం ఉదయం పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, కుంకుమార్చన, ప్రత్యేకాలంకరణ, ఆకుపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని రాగి కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. మధ్యా హ్నం వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. వెంకటసాయి స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ యజమాని దీపక్ పులిపాటి దంపతులు ప్రత్యేక దర్శనం చేసుకుని, భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో హనుమాన్ భక్తులు, ఆంజనేయ భక్త మండలి సభ్యులు దీపారాధన, ప్రత్యేక భజనలు నిర్వహించారు. హిందూపురం ఎంపీ నిమ్మల కిష్టప్ప సతీమణి, కుటుంబ సభ్యు లు స్వామివారి దర్శనం చేసుకున్నారు. జిల్లా జడ్జి అక్కులప్ప, గుంతకల్లుకు చెందిన మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో శ్రీనివాసులు, ధర్మకర్త కాశీనాథ్, మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఎస్‌ఐ శ్రీరామ్ శ్రీనివాస్, ఎస్‌హెచ్‌వో లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్ధులకు పోలీసు సేవ అందించారు. గట్టి బందోబస్తు నిర్వహించారు.



భక్తులతో నిండిన ఆలయ ప్రాంగణం

భక్తులతో కిటకిటలాడిన శ్రీఖాద్రీ ఆలయం

కదిరిటౌన్: శ్రావణమంగళవారాన్ని పురస్కరించుకుని శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్థానికులే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. శ్రీవారి దర్శనం కోసం వారు బారులు తీరారు. గతంలో ఎన్న డూ లేని విధంగా తెల్లవారు జామున 5 గంటల నుంచే శ్రీవారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులకూ లోను కాకుండా ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు చర్యలు తీసుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీవారిని, అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వరరెడ్డి, పాలకవర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, నాగరాజు, భక్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'ఉట్టి'పడిన కృష్ణతత్వం




ఇస్కాన్ మందిరంలో ప్రత్యేక అలంకరణలో రాధాపార్థసారథులు, దర్శించుకుంటున్న భక్తులు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

అనంతపురం టౌన్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మంగళవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తిథుల పరంగా అష్టమి ఘడియలు సోమవారం మధ్యాహ్నం ప్రారంభమై మంగళవారం మధ్యాహ్నం 3.05 గంటల వరకు ఉండడంతో చాలాదేవాలయాల్లో మంగళవారమే వేడుకలు నిర్వహించారు. ఇస్కాన్ మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలకు విశ్వశాంతియజ్ఞం నిర్వహించారు. అనంతరం సహస్రనామ స్తోత్రాలు, హరినామ సంకీర్తనలు, తులసీదళాలతో రాధాపార్థసారథులకు అర్చన నిర్వహించారు. సాయంత్రం ఆల య ఆవరణలో ఉట్టికొట్టే ఉత్సవం నిర్వహించారు. తదనంతరం కృష్ణతత్వంపై భాగవత ప్రవచనాలు, ఆలయ ఆవరణలో పల్లకీసేవ, ఊంజల్ సేవ నిర్వహించారు. తరువాత మహాభిషేకం నిర్వహించి, రాత్రి 11.30 గంటలకు 500 కిలోల పుష్పాలతో పెద్దఎత్తున స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అలాగే జడ్పీ హాల్ ఎదురుగా గల గీతామందిరంలోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు సా మూహిక విష్ణుసహస్రనామ పారాయణాలు పఠించారు. అనంతరం ఆలయ ఆ వరణలో వివేకానంద ధ్యాన యోగాకేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు రాధాకృష్ణుల వేషధారణ చేయించి ఉట్టి కొట్టించారు. మడవరోడ్డులోని ఉడిపి శ్రీకృష్ణ మఠంలోనూ కృష్ణాష్టమి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీకృష్ణుడి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణలు, పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మఠంలో అన్నదాన వినియోగం చేశారు. ఆర్‌ఎఫ్ రోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గోకుల కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ నృత్యకళానిలయం ఆధ్వర్యంలో నాట్య నీరాజనం పలికారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

15-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1616.98	1617.17
సామర్థ్యం (టీఎంసీలు)	50. 435	50. 907
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	10, 477	15, 383
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	0	7, 438





ఎస్ఎల్వీ ప్లేస్కూల్లో..



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కమలాకర్ రెడ్డి









జెండావిష్కరణలో ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఈఎన్‌సీ కే కిషోర్ కుమార్ తదితరులు, విజయపబ్లిక్ స్కూల్, రిషిత, ఉదయ్ స్కూల్‌లో చిన్నారుల ప్రదర్శనలు

మువ్వన్నెల రెపరెపలు

(అనంతపురం కలెక్టరేట్/ అర్బన్/టౌన్/సప్తగిరిసర్కిల్/కార్పొరేషన్/జిల్లా పరిషత్తు/ఎస్కేయూ/జేఎన్‌టీయూ/వైద్యం/సెంట్రల్ /ప్రెస్‌క్లబ్/లీగల్)

నగరంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య సంబరాలు అంబరాన్నంటాయి. విద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వైద్యశాలలు, సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడించి సంబరాలు అదరహో అనిపించారు.

కలెక్టరేట్‌లో... కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జేసీ రమామణి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేసీ-2 ఖాజామొహిద్దీన్, డీఆర్‌ఓ మల్లీశ్వరి, ఏఓ విజయలక్ష్మి, సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ, అనుబంధ శాఖల్లో... వ్యవసాయ, అనుబంధ శాఖల కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. వ్యవసాయ సంయుక్త సంచాలకుల కార్యాలయం, పశుసంవర్ధక శాఖ, ఏపీఎంఐపీ, ఉద్యాన, సిరికల్చర్, మార్కెటింగ్ శాఖ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేడీఏ శ్రీరామమూర్తి, ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ డీడీ సుబ్బరాయుడు, ఏపీడీలు విజయశంకర్‌రెడ్డి, చంద్రశేఖర్, మార్కెటింగ్ శాఖ ఏడీ హిమశైల, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ ప్రతాప్‌రుద్ర, అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో... బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, సందిరెడ్డి శ్రీనివాసులు, నగర అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్కేయూలో... శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో ఉపకులపతి ఆచార్య రాజగోపాల్ జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు. ఆంగ్లేయుల నిరంకుశ పాలనను అంతమొందించడానికి కృషి చేసిన మహనీయులను స్మరించుకోవాలని వీసీ అన్నారు. అనంతరం క్యాంపస్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కే సుధాకర్‌బాబు, కళాశాల ప్రధానాచార్యులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి కాల్వచే ప్రతిభా అవార్డు అందుకున్న ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్‌కు పోలీసులు అభినందించారు. ఎస్ఐలు కరీమ్, నాగభూషణ్, పోలీసులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో... జేఎన్‌టీయూ అనంతపురంలో ఇన్‌చార్జి ఉపకులపతి ఆచార్య రాజగోపాల్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య డీ సుబ్బారావు, రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య, వర్శిటీ డైరెక్టర్లు ఆనందరావు, విజయ్‌కుమార్, రామానాయుడు, ప్రశాంతి, చెన్నారెడ్డి, భానుమూర్తి, దుర్గాప్రసాద్, పౌరసంబంధాల అధికారి అంకారావు, డీఆర్ రాజేశ్వరీ, మాధవి, స్పోర్ట్స్ సెక్రటరీ జోజిరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో... ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ రంగస్వామి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభా విద్యార్థులకు నగదు బహుమతులు అందించి అభినందించారు.

కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉదయ్ స్కూల్‌లో... రామ్‌నగర్ ఉదయ్ విద్యాసంస్థలో అధినేత నల్లాని రాజేశ్వరీ జెండా ఎగురవేశారు. అనంతరం ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సీఈఓ గుత్తా హరి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాంటిస్సోరీలో... నగరంలోని మాంటిస్సోరీ విద్యాసంస్థల్లో అధినేత సూర్యనారాయణరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల నాటికలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపాళ్లు రమాదేవి, పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యా సంస్థల్లో... నగరంలోని శ్రీచైతన్య విద్యా సంస్థల్లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోర్టు రోడ్డు బ్రాంచ్‌లో ఏజీఎం సుబ్బారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్‌నాయుడు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఏఓ గోపాల్, ప్రైమరీ ఇన్‌చార్జ్ పర్వీన్‌భాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికాస్ స్కూల్లో... నవోదయ కాలనీ వికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ జలీల్ జెండా ఎగురవేశారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అనంతయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశవరెడ్డి విద్యాలయాల్లో... నగరంలోని సాయినగర్, మారుతీనగర్ కేశవరెడ్డి పాఠశాలల్లో ఏజీఎం శ్రీకాంత్, ప్రిన్సిపాల్ కవిత జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాలలో... ఝాన్సీలక్ష్మీబాయి నగరపాలక పాఠశాలలో కార్పొరేటర్ రాజారావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, నాగరత్నమ్మ, సురేష్‌నాయక్, రఫి, సలీం, ఇంతియాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రిషిత పాఠశాలలో... స్థానిక రిషిత హైస్కూల్‌లో పాఠశాల వ్యవస్థాపకుడు, విశ్రాంత ఉన్నత పాఠశా ప్రధానోపాధ్యాయుడు ఏసీ నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సరోజరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో... అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ రమేష్‌నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సురేంద్రనాయుడు, విభాగాధిపతులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

వశిష్ట జూనియర్ కళాశాలలో... వశిష్ట జూనియర్ కళాశాలలో అఖిలభారత గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కేఈ రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, కరస్పాండెంట్ రాఘవేంద్రరావ్, ప్రిన్సిపాల్ వెంకటప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

మినర్వాలో... అశోక్‌నగర్ మినర్వా పాఠశాలలో కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయపబ్లిక్ స్కూల్‌లో... స్థానిక ఆజాద్‌నగర్‌లోని విజయపబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ గంగాధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు వివిధ వేషధారణలతో దేశభక్తి గేయాలకు నృత్యం చేశారు. కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ సుజాతమ్మ, డీఎడ్ ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాయి విద్యానికేతన్‌లో... అశోక్‌నగర్ శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు, కరస్పాండెంట్ కుసుమాపుల్లారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పదో తరగతి ఫలితాల్లో పదికి పది పాయింట్లు సాధించిన కావ్య, సుఖేష్‌రెడ్డిలకు నగదు బహుమతి అందించి అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, డైరెక్టర్లు రామకృష్ణారెడ్డి, రాంప్రసాద్ నాయుడు, కేశవరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎల్వీ ప్లేస్కూల్‌లో... నగరంలోని నాల్గవ రోడ్డు ఎస్ఎల్వీ ప్లేస్కూల్‌లో విశ్రాంత నావీ చీఫ్ అధికారి సీతారామిరెడ్డి జెండా ఆవిష్కరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ అరుణ, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

సెయింట్ థామస్ స్కూల్‌లో... సెయింట్ థామస్ పాఠశాలలో కరస్పాండెంట్ వీవీ వందన జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్, ఏఓ విజయ భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో... విద్యుత్‌శాఖ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ వరకుమార్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో డీఈలు నారాయణ నాయక్, రవీంద్రకుమార్, రమేష్, ఏడీఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో... ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో ఆర్ఎం చిట్టిబాబు జెండా ఆవిష్కరించి, మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం గోపాల్‌రెడ్డి, డిప్యూటీ సీఎంఈ హరినాథ్‌బాబు, పీఓ చంద్రాయుడు, చంద్రశేఖర్, అనంతపురం డీఎం బాలచంద్రుడు పాల్గొన్నారు.

నవ యువ భారత్ ఆధ్వర్యంలో... రుద్రంపేట సర్కిల్‌లో నవయువభారత్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ జెండా ఆవిష్కరించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు, ర్యాలీ చేపట్టారు. ట్రస్టు వ్యవస్థాపకుడు చంద్రమోహన్, సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో... సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జగదీష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జాఫర్, నారాయణస్వామి, లింగమయ్య, శ్రీరాములు అల్లీపీరా, చిరంజీవమ్మ పాల్గొన్నారు.

కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో... సుభాష్‌రోడ్డు కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు ప్రధాన కార్యాలయంలో అధ్యక్షుడు జేఎల్ మురళీధర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ లింగమయ్య, సీఈఓ శ్రీరాములు, బ్యాంకు పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో... డీఆర్‌డీఏ కార్యాలయంలో పీడీ వెంకటేశ్వర్లు, డ్వామా కార్యాలయంలో డ్వామా పీడీ నాగభూషణం, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ లక్ష్మీనారాయణ, సర్వశిక్షా అభియాన్ కార్యాలయంలో పీఓ సుబ్రహ్మణ్యం, డీవీఈఓ కార్యాలయంలో జిల్లా వృత్తివిద్యాధికారి చంద్రశేఖర్‌రావు, ఆర్ఐఓ కార్యాలయంలో ఆర్ఐఓ సురేష్‌బాబులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బంది మిఠాయిలు పంచుకున్నారు. మత్స్యశాఖ కార్యాలయంలో డీడీ హీరానాయక్, పరిశ్రమల శాఖ కార్యాలయంలో జనరల్ మేనేజర్ సుదర్శన్‌బాబు, తపాలాశాఖ ప్రధాన కార్యాలయంలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, రైల్వేస్టేషన్‌లో మేనేజర్ తిప్పానాయక్, బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో ఈడీ నాగముని, బీసీ సంక్షేమ కార్యాలయంలో డీడీ రమాభార్గవి, సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో డీడీ రోశన్న, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖాధికారి కొండలరావు జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

గ్రంథాలయంలో... జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఛైర్మన్ గౌస్‌మోద్దీన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లలిత, గ్రంథాలయ సిబ్బంది ఆదిలక్ష్మి, భాస్కర్, రమణ పాల్గొన్నారు.

ఎరుకల సంఘం ఆధ్వర్యంలో... ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాంతినగర్ మానసిక వికలాంగుల పాఠశాలలో జెండా వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులు, పూజారి హరి, ఎర్రిస్వామి, రాము, సుంకన్న పాల్గొన్నారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో... జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో అధ్యక్షుడు లింగాల శివశంకర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈఓ విజయచంద్రారెడ్డి, డీజీఎంలు రాంప్రసాద్, సుఖదేవ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో... జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కోటా సత్యం జాతీయ జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రమణ, వాసు, శ్రీధర్, కొండారెడ్డి పాల్గొన్నారు.

మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి చంద్రశేఖర్, జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న, వీకే రంగారెడ్డి, మాజీ సైనికులు గిరీష్, అబ్దుల్ ఖాదర్, మణికుమార్, రమేష్‌రెడ్డి, తిమ్మారెడ్డి, పెంచలయ్య, హుస్సేన్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో... ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో సూపరింటెండెంట్ జగన్నాథ్, ఆర్ఎంఓ లలిత జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం విజయమ్మ, జమాల్ బాషా, వైద్యులు, హెచ్ఓడీలు, మేనేజర్ శ్వేత, శానిటేషన్, సెక్యూరిటీ, ఫెస్ట్‌కంట్రోల్ విభాగం ఇన్‌చార్జిలు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న పాల్గొన్నారు.









ఎస్కేయూలో విద్యార్థుల ప్రదర్శన, మాట్లాడుతున్న వీసీ ఆచార్య రాజగోపాల్, జేఎన్‌టీయూలో విద్యార్థుల గౌరవ వందనం, విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి





విజిలెన్స్ ఎస్పీ అనిల్ బాబు, బెటాలియన్ కమాండెంట్ జగదీశ్‌కుమార్ జెండావిష్కరణ









అనంతపురం ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది (ఇన్‌సెట్‌లో) రెపరెపలాడుతున్న జెండా, విద్యార్థినుల గీతాలాపన, మేయర్ జెండా వందనం

సందడిగా పంద్రాగస్టు వేడుకలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు సందడి చేశారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీలు నిండిపోయాయి. పంద్రాగస్టు వేడుకలను తిలకించిన వారిలో విప్ యామినీ బాల, మేయర్ స్వరూప, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మొహిద్దీన్, ఎమ్మెల్సీలు శమంతకమణి, కత్తి నరసింహారెడ్డి, దీపక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, గొనుగుంట్ల సూర్యనారాయణ, వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళీ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ, మార్కెట్ యార్డు చైర్మన్ ఆదినారాయణ, టీడీపీ నాయకులు ఆలం నరసానాయుడు, వెంకటశివుడు యాదవ్, బుగ్గయ్య చౌదరి తదితరులున్నారు. అధికారుల్లో ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్, జేసీ రమామణి, ట్రైనీ కలెక్టర్ వెంకటేశ్వర్, జేసీ-2 ఖజామొహిద్దీన్, ఉన్నతాధికారులు, పురప్రముఖులు ఉన్నారు.

అనంతపురం టౌన్ : సమాజంలో ప్రతిఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని కొనసాగించాలని జేసీ రమామణి పేర్కొన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం లలిత కళాపరిషత్‌లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలకు జేసీతో పాటు జేసీ-2 సయ్యద్ ఖాజామొహిద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాట యోధుల ఆశయాలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని కొనసాగించడం మన బాధ్యత అన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు కొనసాగాయి.

శారదా గానమందిర్ సంగీత పాఠశాల, గురుకృప సంగీత నృత్య కళానికేతన్ నాట్యాచార్యులు పట్నం శివప్రసాద్ శిష్యబృందం, గార్లదిన్నె కేజీబీవీ, కళాసాగర్ డ్యాన్స్ స్కూల్, శ్రీనృత్యకళానిలయం, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, కూడేరు కేజీబీవీ, నటరాజ్ డ్యాన్స్ అకాడమీ, కరిష్మా కల్చరల్ ఆర్గనైజేషన్, విశ్వభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్, యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య, జానపద, డ్యాన్స్‌లు వీక్షకులను ఉర్రూతలూగించాయి. కార్యక్రమంలో ఆర్డీఓ మలోల, ఎల్‌కేపీ కార్యదర్శి నారాయణస్వామి పాల్గొన్నారు.

విజిలెన్స్ కార్యాలయంలో...

ఆంధ్రజ్యోతి అనంతపురం : స్థానిక విజిలెన్స్ కార్యాలయంలో మంగళవారం విజిలెన్స్ ఎస్పీ అనిల్‌బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో శాఖాధికారులు రెడ్డప్ప, విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

14వ బెటాలియన్ ఆధ్వర్యంలో... పోలీస్ శిక్షణా కళాశాల ఆవరణలో 14వ ఏపీఎస్పీ బెటాలియన్ ఆధ్వర్యంలో కమాండెంట్ జగదీశ్‌కుమార్ మువ్వన్నెల జెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ విల్సన్, డీఎస్పీ కోలార్‌క్రిష్ణ, ఆర్ఐ దస్తగిరి, ఏఆర్ ఎస్ఐలు వర్మ, బలరాంనాయక్, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరా ఇంటర్నేషనల్ స్కూల్‌లో...

అనంతపురం సప్తగిరిసర్కిల్: నగర శివారులోని ఎరా ఇంటర్నేషనల్ స్కూల్‌లో చైర్మన్ అరుణ్‌కుమార్‌రెడ్డి మువ్వెన్నెల జెండా ఆవిష్కరించారు. అనంత రం విద్యార్థుల కవాతు ఆకట్టుకుంది. చైర్మన్ మాట్లాడుతూ మన దేశ మహోన్నతుల బాటలో నేటి యువత నడవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డీన్ నరసింహారావు, రీజనల్ ఇన్‌చార్జి విశ్వనాథ్‌రెడ్డి, ఆపరేషన్ హెడ్ కుశల్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : పంద్రాగస్టు వేడుకలు స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, కమిషనర్ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రంగాచారి, సద్దల హేమలత, వరలక్ష్మి, నరసింహులు, శ్రీనివాసులు, రహమత్‌బీ, లాలెప్ప, పద్మావతి, బంగారమ్మ, కో ఆప్షన్ సభ్యుడు చంద్రశేఖరయ్య, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, ఎంహెచ్‌ఓ ఆదిశేషు, ఈఈ రామ్మోహన్‌రెడ్డి, ఏసీపీ ఇషాక్, డీఈలు, మేనేజర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అరవింద్ ఘోష్ పాఠశాలలో కార్పొరేటర్ సరిపూటి రమణ, శారదా ఉన్నతపాఠశాలలో కార్పొరేటర్ లక్ష్మిరెడ్డి, శారదా పాఠశాలలో కార్పొరేటర్ బిందుప్రియ, నవోదయ కాలనీ మున్సిపల్ పాఠశాల, పొట్టిశ్రీరాములు, రాజేంద్రమున్సిపల్ హైస్కూల్, శ్రీకృష్ణదేవరాయ పాఠశాలల్లో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. 12వ డివిజన్‌లో జనబలం ఆధ్వర్యంలో సీసీఎస్ డీఎస్పీ నాగసుబ్బన్న జెండా ఎగురవేశారు. అధ్యక్షుడు బాబా ఫకృద్దీన్ పాల్గొన్నారు.

న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో... కోర్టుల్లో కక్షిదారుల తరపున పోరాడడం, పాఠశాలల్లో విద్యార్థుల ఆకలి తీర్చేందుకు న్యాయవాదులు ముందుకు రావడం ప్రశంసనీయమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కమలాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కోర్టు రోడ్డులోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు న్యాయమూర్తులు మాలతీ, తాశీబ్ అహ్మద్, గీతావాణి హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, జామెట్రీ బాక్సులు అందించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గురుప్రసాద్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు రామిరెడ్డి, హెడ్ మాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయురాళ్లు భారతి, కేవీ శ్రీదేవి, సౌజన్య, సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో... స్థానిక తాడిపత్రి బస్టాండ్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి నాగేంద్రకుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నగర అధ్యక్ష కార్యదర్శులు ముర్తుజా, గోపాల్, మేస్త్రీలు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో... ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉషాదేవి, ప్రొఫెసర్లు, వైద్యులు, వైద్య విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు అదిరెడ్డి పరదేశినాయుడు, శ్రీకృష్ణశశి పాల్గొన్నారు.

జిల్లా వైద్యఆరోగ్య శాఖలో... వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ వెంకటరమణ జాతీయ జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌ఓ పద్మావతి, జిల్లా అదనపు వైద్యశాఖాధికారి అనిల్‌కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు సుజాత, పురుషోత్తం, పలు విభాగాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌లో... జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసీడీఎస్, సేవాసదనం, శిశుగృహ, ఐసీపీఎస్, సఖీ కేంద్రం, బాలసదనం కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి పీడీ క్రిష్ణకుమారి, అధికారులు పద్మరాధిక, వనజాక్షి, దీప్తి, సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

జల వనరుల శాఖలో... జల వనరుల శాఖ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు శేషగిరిరావు, సుధాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో...జిల్లా కేంద్రంలోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జిల్లా రిజిస్ట్రార్ ఆంజినేయులు నాయక్, సబ్ రిజిస్ట్రార్ లక్ష్మినారాయణ, తాయన్న, శ్రీరాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయూ కార్యాలయంలో... ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు గోవిందు, రామన్న, రమణారెడ్డి, చంద్రశేఖర్, సూర్యుడు, శ్రీనివాసులు, ప్రవీణ్, శంకర్ పాల్గొన్నారు.

తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో... రుద్రంపేట బైపాస్‌లో ఉన్న తూనికలు, కొలతల శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కంట్రోలర్ పీఎస్ఆర్ఎస్టీ స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ వైజీ శంకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జడ్పీలో... జిల్లా పరిషత్తు కార్యాలయంలో జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇన్‌చార్జి సీఈఓ సూర్యనారాయణ, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటనాయుడు, పీఆర్ ధర్మవరం ఈఈ, జిల్లా పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతపురం క్లబ్, పాతూరు బంగారుదుకాణాల వీధిలో ముస్లింల ఆధ్వర్యంలో జెండాను జడ్పీ చైర్మన్ ఎగురవేశారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో... సమాఖ్య ఆధ్వర్యంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సా కే నరేష్ స్థానికంగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు సురేష్, బ్రహ్మ, శ్రీకాంత్, మంజు, శ్రీనివాసులు, నాగార్జున, రాజు పాల్గొన్నారు.

సినిమా థియేటర్లలో... నగరంలోని శాంతి, గౌరి, బిగ్ సీ, ఎస్వీ సినిమా థియేటర్లలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా థియేటర్ల యాజమాన్య సభ్యులు, సిబ్బంది మిఠాయిలు పంచుకున్నారు.

అంతర్జాతీయ చిరంజీవి ఫెడరేషన్ ఆధ్వర్యంలో... ఫెడరేషన్ స్థానిక కార్యాలయంలో అధ్యక్షుడు రాజపాలెం శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు రమేష్, మూర్తి, నాగభూషణం, శ్రీధర్, హనుమంతు, మంజునాథ్, జక్కన్న, వెంకటేష్‌పాల్గొన్నారు.

శ్రీజ్యోతిరావు పులే ఎంపీఈఎస్ పాఠశాలలో... మారుతీనగర్ శ్రీజ్యోతిరావు పులే ఎంపీఈఎస్ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. కార్పొరేటర్ లోక్‌నాథ్, సహృదయ ఫౌండేషన్ సభ్యులు వినిత్‌చౌదరి, స భ్యులు గణేస్, మధు, రాచకొండ, మహేష్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

అనంతపురం కలెక్టరేట్ : పోలీసు పరేడ్ మైదానంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డీఎం శివశంకర్‌రెడ్డి మంత్రి కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై కార్పొరేషన్ కార్యాలయంలో సంజీవిని హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.





యువర్స్‌ఫౌండేషన్ కార్యాలయంలో - ఉత్తమ విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం - సూర్యస్కూల్ విద్యార్థులు..







ఆర్డీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేస్తున్న బాలానాయక్, చైర్మన్ బీరే గోపాలక్రిష్ణ, విశ్వదీపాసేవాసంఘం కార్యాలయంలో... యశోద, ఉషోదయ పాఠశాలల్లో విద్యార్థుల ప్రదర్శన

వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ధర్మవరంఅర్బన్: పట్టణ, పరిధిలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జెండావిష్కరణ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలక్రిష్ణ, కమీషనర్ గుర్రంరవిలు ఆవిష్కరణ చేయగా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పలమల్లికార్జున, కోఆప్షన్‌మెంబర్ ఇనయ్‌తుల్లా, బీ.సాహెబ్బీ, రాళ్లపల్లిబావమ్మ, గరుగువెంగప్ప, అధికారులు పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ బాలానాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్‌బాషాలు ఆవిష్కరణ చేయగా, సీఎస్‌డీటీ హరి, ఆర్ఐ శివ, వీఆర్వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐహరినాథ్, ఆర్టీసీ డిపోలో డీఎం ప్రశాంతి జెండా ఎగరవేశారు. కేహెచ్ ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సురేశ్ జెండావిష్కరణ చేయగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆపీసర్ క్రిష్ణయ్య, వైస్‌ప్రిన్సిపల్ చాంద్‌బాషా, అధ్యాపకులు శివప్రసాద్, రఘురామమూర్తి, విశ్వనాథరెడ్డి, శ్రీరామ్, పుష్పవతి, ఉషారాణి, వలి, షామీర్‌బాషా, శశాంకమౌళిలు పాల్గొన్నారు. బీఎస్ఆర్ బాలుర ఉన్నతపాఠశాలలో మున్సిపల్ చైర్మన్ బీరేగోపాలక్రిష్ణ జెండావిష్కరణ చేశారు. ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, ప్రిన్సిపాళ్లు ప్రభాకర్, లక్ష్మీకాంతరెడ్డిలు జెండావిష్కరణ చేశారు. కొత్తపేట బాలికల ఉన్నతపాఠశాలలో అభివృద్ధి కమిటి చైర్మన్‌లు బండారు ఆదినారాయణ, వెంకటేశ్‌లు జెండావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం మేరివరకుమారి, మధ్యాహ్నబోజన ఏజెన్సీ నిర్వాహకుడు ముల్లాషెక్షావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అదే విధంగా మల్టిస్టార్ ఆల్‌ఇండియా బుడోకాన్ కరాటే సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరాటే మాస్టర్ ఇనాయత్ బాషాలు జెండాను ఆవిష్కరించారు. రోటరీ మహాత్మాగాంధీ పార్క్‌లో స్వాతంత్ర్య దినోత్సవేడుకలు ఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రత్నశేఖర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరెడ్డిలు పార్క్‌లో జెండావిష్కరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాతమ్మ పతాకావిష్కరణ చేశారు.

యశోద స్కూల్, యూనిక్‌కిడ్స్‌ప్లేస్కూల్‌లో చైర్‌పర్సన్ యశోదమ్మ జెండావిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులు మార్చ్‌పాస్ట్, పిరమిడ్స్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిద పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లికార్జున, డైరెక్టర్ రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉషోదయ స్కూల్‌లో కరస్పాండెంట్ చాంద్‌బాషా జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు పోలా ప్రభాకర్, డాక్టర్ సుబ్బరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూపారాజ పీసీఎంఆర్‌స్కూల్‌లో మహాకవి ఏలూరి వెంగన్న, పాఠశాల చైర్మన్ రూపారాజా, డైరెక్టర్‌లు హర్షవర్ధన్, జగదీశ్‌లు జెండావిష్కరించారు. విద్యార్థులు మార్చ్‌పాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సాయికృప డిగ్రీకళాశాల, సీతారామయ్య బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సీతారామయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున, బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

శ్రీసాయివిక్టరీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో కౌన్సిలర్ పామిశెట్టి శివశంకర్, పాఠశాల చైర్మన్ పూజారి కొండన్నలు జెండావిష్కరణ చేశారు. అనంతరం గాంధీసర్కిల్‌ల్లోని గాంధీవిగ్రహానికి వారు విద్యార్థులతోకలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పూజారి జనార్దన్ పాల్గొన్నారు.

సాయికృప జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ కృష్ణతేజ జెండాను విష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బీరేవంశీక్రిష్ణ, ప్రిన్సిపాల్ సోమిరెడ్డి, ఈశ్వరయ్య, కమల హాసన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జీవన్‌జ్యోతి పాఠశాలలో హెడ్‌మిసెస్ జాన్సియా జెండావిష్కరణ చేశారు. సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుడు మల్లేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గూడ్స్‌షెడ్ కొట్టాల ప్రాథమిక పాఠశాలలో రాళ్లపల్లి షరీప్, ఎస్ఎంసీ చైర్మన్ గంగాధర్‌లు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో బత్తల గంగాదర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ విద్యానికేతన్‌లో ఫౌండర్ శెట్టిపి రామిరెడ్డి జెండావిష్కరణ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిర్మలా జయ చంద్రారెడ్డి, డైరెక్టర్‌లు శెట్టిపి సూర్యప్రకాశ్‌రెడ్డి, శెట్టిపిపద్మ, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

సూర్యస్కూల్‌లో పాఠశాలహెచ్ఎం నరేంద్రబాబు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు రఘునాథ్,గంగరత్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లయోలా పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కరస్పాండెంట్ శంకరనాయుడు జెండావిష్కరణ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీనివాసడిగ్రీ కళాశాలలో స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ కాశీంపీరా, వైస్‌ప్రిన్సిపల్ ముసల్‌రెడ్డిలు జెండాను ఆష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

విశ్వదీపాసేవా సంఘం కార్యాలయంలో గౌరవాధ్యక్షుడు కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డి, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావులు జెండావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఓబుళయ్య, కోశాధికారి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు, కరస్పాండెంట్ రిజ్వాన్‌బాషా, డైరెక్టర్ తిప్పారెడ్డి, ఏఓ కరీముల్లా, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి 100 అడుగులు పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు.

శ్రీసాయిడిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ చాంద్‌బాషా, డైరెక్టర్ పోలాప్రభాకర్‌లు జెండావిష్కరణ చేశారు. విద్యార్థులకు బహుమతులను పోలా ప్రభాకర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పణికుమార్, డైరెక్టర్‌లు డాక్టర్ సుబ్బారావు, బండ్లపల్లి రంగనాథం, ఎన్ఎం ముఖర్రం, జయశంకర్, రమణ పాల్గొన్నారు.

బ్రిలియంట్ స్కూల్‌లో కరస్పాడెంట్ శేషు జెండావిష్కరణ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పదిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులు సాయిపవన్, విష్ణుదత్త, మాధవిలకు తెలుగు ఉపాధ్యాయుడు ఆదిశేషారెడ్డిచేత నగదు బహుమతి అందించారు.

ఎస్వీ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా, డైరెక్టర్ పోలా ప్రభాకర్ జెండావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర, డైరెక్టర్‌లు రమణ, జయశంకర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ పఠాన్‌బాబూఖాన్, హెచ్ఎం ముస్తాక్‌అహ్మద్ జెండాను ఎగరవేసి విద్యార్థులకు స్వీట్లు, బహుమతులు వారు పంపిణీ చేశారు.

సత్యసాయినగర్‌లోని ఐజేఎన్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఆంజనేయులు, హెచ్ఎం సాయిప్రసాద్‌లు జెండాను ఆవిష్కరించారు.

ఆర్యవైశ్య యువజనసంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజనసంఘం అధ్యక్షుడు సత్రసాల నాగకిరణ్, కోశాధికారి కిశోర్, సలహాసంఘం నాయకులు గ్రంధే శ్రీనివాసులు, కట్టావెంకటేశ్, సత్రసాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు పెనుజూరి నాగరాజు, సభ్యులు అవ్వా వెంకటేశ్, రేనుగుంట్ల బాలా పాల్గొన్నారు.

శ్రీచైతన్యస్కూల్‌లో ఎక్సైజ్ సీఐ నరసానాయుడు జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ స్థాయిలో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పతకాలు అందించారు. కార్యక్రమంలోప్రిన్సిపల్ నరేశ్‌కుమార్, డీన్ అనిల్‌కుమార్, ఏఓ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంగన అశ్వర్థనారాయణ, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో కలిసి గాంధీ సర్కిల్‌కు చేరుకుని గాంధీవిగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు మొండి నరసింహామూర్తి, నాయకులు నవీన్, శివలు పాల్గొన్నారు.

యువర్స్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వైకే శ్రీనివాసులు, బండ్లపల్లి రంగనాథంలు జెండావిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ సుబ్బరావు, ప్రభాకర్, ఎల్ఐసీ శ్రీనివాసరెడ్డి, బుగ్గా నాగరాజు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రాం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఎస్ఐ సురేశ్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, శ్రీనివాసులు, జీఆర్ రామ్మోహన్, ఓబుళేశు తదితరులు పాల్గొన్నారు.

సాధన, శ్రీసాయి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థులు జాతీయనాయకుల వేషదారణలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాధన పాఠశాల కరస్పాండెంట్ సీతాపతి రావు, డైరెక్టర్‌రామ్మూర్తినాయుడు, శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ బబ్లూ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తపేట బాలికల ఉన్నతపాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీరేగోపాలక్రిష్ణ జెండావిష్కరణ చేశారు. అనంతరం పదిలో 10కి 10 పాయింట్లు సాధించిన హేమావతికి సరస్వతి విద్యా అభివృద్ధి కమిటి రూ.10,116 నగదును అందించింది. అదే విధంగా మండలంలోని రావుల చెరువు ప్రాథమిక పాఠశాలలో జడ్పీటీసీ రామాంజి నేయులు పతాకాన్ని ఆవిష్కరించారు.





పీసీఎంఆర్ పాఠశాలలో పతాకావిష్కరణ - కాకతీయ విద్యార్థులు - గాంధి విగ్రహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి








సాయికృప డిగ్రీ కళాశాలలో కూరగాయలతో జాతీయ జెండా - బాలికల కళాశాల, శ్రీనివాసడిగ్రీ కళాశాలలో పతాకావిష్కరణ - భారీ పతాకంతో వివేకానంద కళాశాల ప్రదర్శన - గాంధీవిగ్రహానికి నివాళి - రావులచెరువులో...

వర్షాలు కురవాలని కోటగడ్డ పెద్దమ్మకు పూజలు

ధర్మవరంఅర్బన్: వర్షాలు బాగా కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలంటూ కోటగడ్డపెద్దమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక యాధవవీదిలో వెలసిన కోటగడ్డ పెద్దమ్మ భక్తులు చెరువులో గంగపూజ, 101బిందెలతో నీళ్లు పోసి పూజలు నిర్వహించారు. అనంతరం పసుపు, కుంకుమ,ఆకులు తదితర వస్తువులు పెద్దమ్మకు సమర్పించారు. ఈ కార్యక్రమాలు పూజారి రాంప్రసాద్, ఆలయధర్మకర్త పెనుకొండ నారాయణమ్మ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో సభ్యులు నారాయణస్వామి, రాము, నారప్ప, లక్ష్మణ్, రామాంజనేయులు, కృష్ణవేణి, ప్రమీల, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


కృష్ణుడి ఊరేగింపులో గోపికల కోలాహలం

కృష్ణాష్టమి వేడుకలు

ధర్మవరంరూరల్: మండలంలోని ధర్మపురి గ్రామంలో ప్రబోధసేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక సభ్యులు సంయుక్తంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో రెండవరోజు మంగళవారం శ్రీకృష్ణుని ప్రతిమను ప్రత్యేక పలకీలో ఉంచి గ్రామంలో ఊరేగించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి భజనలు చేశారు.

రైతు కుటుంబానికి పరామర్శ

బత్తలపల్లి: మండలంలోని అనంతసాగరం గ్రామానికి చెందిన రైతు ఈశ్వరయ్య రెండు రోజుల క్రితం పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట సమీపంలో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బత్తలపల్లి తహసీల్దార్ సురేశ్‌బాబు, ఎస్ఐ హారున్‌బాషాలు మంగళవారం అనంతసాగతరం గ్రామంలో రైతు ఈశ్వరయ్య ఇంటికి వెళ్లి విచారణ చేపట్టారు. అతనిపై పేరుమీద ఎంత భూమి ఉంది, అప్పుల వివరాలు, ఏయే పంటలు సాగు చేశాడు, జరిగిన నష్టంపై కుటుంబ సభ్యులతో సమగ్రంగా తెలుసుకున్నారు.

గ్రామాల్లో మొక్కలు నాటండి

తాడిమర్రి: గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఏపీఎం ఓబిలేశు కోరారు. మండలంలోని 13 పంచాయతీలకు గానూ ఒక్కో పంచాయతీకి ఒకకిలోమీటరు చొప్పున రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఒకపక్క 200 చొప్పున ఒక కిలోమీటరుకు 400 మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటడానికి ముందే స్థానిక వెలుగు కార్యాలయం నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు.

వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

తాడిమర్రి: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయక ప్రతిమలు ఏర్పాటు చేయడానికి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ రాంభూపాల్ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతిమలను ఏర్పాటు చేసే అవకాశం ఉందని, గత ఏడాది లాగానే ఈ ఏడాది కూడా అనుమతులు తప్పక తీసుకోవాలని కోరారు. చవితికి ముందే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించి ఎవరి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతాయో వారి ఫోన్, ఆధార్‌నెంబర్లు అందించాల్సి ఉంటుందన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న జేసీబీ

బత్తలపల్లి: మండలంలోని అప్రాచెరువు గ్రామంలో ద్విచక్రవాహనాన్ని జేసీబీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. అప్రాచెరువుకు చెందిన ఓబుళపతి మంగళవారం తన ద్విచక్రవాహనంలో గ్రామం నుంచి తోట వద్దకు వెళ్తున్నాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న జేసీబీ వాహనం ఉన్నట్టుండి అదుపుతప్పి ఓబిలేశును ఢీకొన్నట్టు బంధువులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఓబిలేశును వెంటనే బత్తలపల్లి ఆర్డీటీ వైద్యశాలకు తరలించారు.

దాతల సహాయాన్ని మరువకండి

ధర్మవరంఅర్బన్: దాతల సహాయాన్ని మరువకుండా వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతస్థాయిలో స్థిరపడాలని ఎస్ఐ జయానాయక్ విద్యార్థినిలకుసూచించారు. స్థానిక ఎల్‌పీ సర్కిల్‌లోని బాలసదన్‌లో విద్యార్థినిలకు స్మార్ట్‌స్టూడెంట్స్ సర్వీసు(ఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ జయానాయక్ విద్యార్థినిలకు నోట్‌పుస్తకాలనుపంపిణీ చేశారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కొంతమందికలిసి పేదవిద్యార్థుల కోసం సేవ చేయాలనే తపనతో ఎస్ఎస్ఎస్ సంస్థ ఏర్పాటుచేసి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.అనంతరం ఎస్ఎస్ఎస్ సంస్థ నిర్వాహకుడు మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ..పేద విద్యార్థులకు సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదన్నారు. అనంతరం విద్యార్థినిలకు భోజన


విద్యార్థినులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎస్ఐ

సదుపాయంకల్పించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి సాకేఓబుళేశు, సంస్థ నిర్వాహకులు సాకే నరసింహులు,అరుణ్, పవన్‌నాయక్,సుజన్, కళ్యాణ్,సత్తి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు


ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

బత్తలపల్లి: ఇసుకను అనుమతి ఉన్న రీచ్‌ల ద్వారానే తరలించుకోవాలని, నదులు, వంకల నుంచి ఇష్టానుసారంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ సురేశ్‌బాబు, ఎస్ఐ హారున్‌బాషా పేర్కొన్నారు. మండలంలోని చిత్రావతినదిలో ఇసుకను తరలించడానికి అనుమతి లేదని, అయినా ఇసుకను రవాణా చేస్తుండటంతో తహసీల్దార్, ఎస్ఐలు మంగళవారం సదరు ట్రాక్టర్లను అదుపులోకి ఆర్డీఓకు స్వాధీనం చేసుకున్నారు. ఆర్డీఓ ఆదేశాల మేరకు జరిమానా విధిస్తామని తహసీల్దార్ తెలిపారు. ఇసుకరీచ్‌ల ద్వారానే ఇసుకను పొందాలని, అనుమతిలోని చోట్ల నుంచి సేకరించినా, అధికలోడును వేసినా అలాంటి ట్రాక్టర్లను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ధర్మవరంరూరల్: మండల కేంద్రాలు, గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గోట్లూరు అనాథ ఆశ్రమంలో రాయల్‌యూత్ వలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గూటిపల్లి రమేష్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, మురళీ, పాకల నాగరాజు, రామకృష్ణ, వెంకటరాముడు, కె.నాయుడునాయక్(బిఎస్‌పి) నరసింహులు, నాగర్జున, పవన్‌ఫ్యాన్స్ ఆంజనేయులు, మురళీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ధర్మవరం యూత్‌ఫ్రెండ్స్, పవన్‌కల్యాణ్ ఫ్యాన్స్ నవీన్, జ్ఞాని, సునీల్, కౌనికలు వృద్ధులకు అల్పాహారం, పాలు పంపిణీ చేశారు. బత్తలపల్లికి జీవని స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శంకర్‌గౌడ్ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దాతలకు ఆశ్రమ నిర్వాహకులు ఎల్‌పీ.చంద్ర కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలంలోని చిగిచెర్ల, ఉప్పునేసినపల్లి, గొట్లూరు, రావులచెరువు ఉన్నతపాఠశాలల్లో జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. రావులచెరువు పాఠశాలలో జడ్పీటీసీ మేకల రామాంజినేయులు హాజరై జెండాను ఎగరవేశారు.

సెయింట్ మేరీస్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మదర్ ఎలిజబెత్ హాజరై స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జాన్‌రెడ్డి, కె.చెన్నమ్మ, డొల్లా పెద్దిరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీపీ వేలూరి మాలతి, ఎంఈఓ సుధాకర్‌నాయక్, ఏఎస్ఐ భాస్కర్‌రాజు, ప్రిన్సిపాల్ శివారెడ్డి, లైబ్రేరియన్ కమలమ్మ, కేజీబీవీ ఎస్ఓ మంజుల, హెచ్ఎంలు రామలింగారెడ్డి, ఎలిజబెత్, మురళీధర్, జాక్టోపోతలయ్య, సర్పంచ్‌లు వెంకటేశు, రమేశ్‌నాయుడు, ఎస్‌బీఐ మేనేజర్ హట్యా, ఎస్ఐ రాఘవలు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే యనమలవారిపల్లి ఉన్నతపాఠశాలలో మాజీ ఎమ్మెల్యే వెంకటరెడ్డి జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీఓ మల్లికార్జున, ఆర్ఐ రామకృష్ణ, రమేశ్‌బాబు, రమణ, వేలూరు రామాంజినేయులు, సూపరింటెండెంట్ ప్రభాకర్, ఎంపీటీసీ వెంకటేశు, బీజేపీ ప్రకాశ్, రమణ పాల్గొన్నారు. పీవీఎస్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాను ప్రదర్శించారు. చైర్మన్ పీవీఎస్.నాయుడు, కరస్పాండెంట్ పీవీ.చౌదరి పాల్గొన్నారు. విశ్వభారతి పాఠశాల విద్యార్థులు భారతమాత వేషధారణలతో ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ సింగారెడ్డి, డైరెక్టర్ చంద్రహాస్‌రెడ్డి పాల్గొన్నారు. బాలికల ఉన్నతపాఠశాలలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి వేలూరు నారాయణప్ప జ్ఞాపకార్థం ఎంపీపీ వేలూరు మాలతి, వేలూరు రామాంజినేయులు నగదు బహుమతులు రూ.10 వేలు, రూ.5 వేలు అందించారు.

బత్తలపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. ఉదయం 8 గంటలకే తహసీల్దార్ సురేశ్‌బాబు, ఎంపీడీఓ లక్ష్మీబాయి, డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్, ఆర్డీటీ డైరెక్టర్ సుధీర్, సీఐ శివరాముడు, ఉపసర్పంచ్ హరికుమార్‌లు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు.

తాడిమర్రి: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటమ్మ, హౌసింగ్ కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ రాజశేఖర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రాంభూపాల్, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ప్రసాద్‌బాబు, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం ఓబిలేశు, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద డాక్టర్ గిరిధర్, ఉన్నతపాఠశాలలో హెచ్ఎం చంద్రమౌళిలు జెండాను ఎగరవేశారు.


ముదిగుబ్బలో భారీ పతాకాన్ని ప్రదర్శిస్తున్న పీవీఎస్ విద్యార్థులు


బత్తలపల్లిలో వందన సమర్పన చేస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

గుత్తి: గుత్తి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏ రాంమోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శివకుమారాచారి, సహాయ కార్యదర్శిగా ఓబులేశు, లీగల్ రెప్రజెంటివ్‌గా బీ రోజా రమణి, కోశాధికారిగా వరపుత్రుడు, స్పోర్ట్స్ అండ్ కల్చరర్ కార్యదర్శిగా రామాంజినేయులు, సభ్యులుగా మనోహర్‌బాబు, రవీంద్ర బాబు, మహేశ్ కుమార్‌లను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు.






గుంతకల్లు టీడీపీ కార్యాలయంలో నేతలు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కోర్టు ఆవరణలో న్యాయమూర్తి కే వాసుదేవరావు, వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో అర్బన్ సీఐ రాజా జెండా ఎగరవేస్తున్న దృశ్యాలు

వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

గుంతకల్లు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు రైల్వే గ్రౌండ్‌లో డీఆర్‌ఎం విజయ్ ప్రతాప్ సింగ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం రైల్వే రక్షక దళం (ఆర్‌పీఎఫ్) ఆధ్వర్యంలో ఇచ్చిన సైనిక వందనాన్ని డీఆర్‌ఎం స్వీకరించారు. జీఎం పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం రైల్వే పాఠశాలలు, కళాశాలల ఆధ్యర్యంల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం సుబ్బరాయుడు, ఆర్పీఎఫ్ డీఎస్‌సీ ఎలీషా, ఇతర సబార్డినేట్ అధికారులు పాల్గొన్నారు.

జీఆర్పీ ఎస్పీ కార్యాలయంలో: రైల్వే పరిధిలో ఉన్న రాష్ట్ర రైల్వే పోలీసు శాఖ ఎస్పీ కార్యాలయంలో జీఆర్‌పీ ఎస్‌పీ సుబ్బారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల సైనిక వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చాటిన సిబ్బందికి అవార్డులను అందజేశారు.

గుంతకల్లుటౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్‌పర్సన్ కే అపర్ణ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ శ్రీనాథ్‌గౌడ్, కమిషనర్ వై సత్యనారాయణ, ఏంఈ ఎన్ ఈశ్వరయ్య, కౌన్సిలర్లు అంజి, సుజాత, రాజేశ్వరి, బీటీ లక్ష్మీదేవి, కో-ఆప్షన్ సభ్యులు వీరభద్రయ్య, అబ్దుల్లా, టీడీపీ నాయకులు ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో..: స్థానిక టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనాథ్‌గౌడ్‌లు ఎగరవేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు రాము, కౌన్సిలర్లు అంజి, నాయకులు దేవేంద్రప్ప, ఆకుల శీన, కో-ఆప్షన్ సభ్యులు వీరభద్రయ్య, అబ్దుల్లా పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో: స్థానిక వైపీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వై వెంకటరామిరెడ్డి జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వైసీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల రామాంజినేయులు, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి రామలింగ,జిల్లా నాయకులు బీమలింగ, పట్టణ కన్వీనర్ సుంకప్ప, ఎస్టీ సెల్ మండల కన్వీనర్ గోవిందునాయక్, కౌన్సిలర్ పీ మహబుబ్‌బాష, ఆహ్మద్‌బాష, మైనార్టీ నాయకులు నూర్‌నిజామీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో: స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జీ లక్ష్మీనారాయణయాదవ్ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జీవీ సూర్యనారాయణ, వై హనుమంతరావు, అధికార ప్రతినిధి కే శివ, మైనార్టీ నాయకులు అలంనవాజ్, రహంతుల్లా, అశ్వత్థ రెడ్డి, షేక్ సుబాన్, పుల్లయ్య, నజీర్, రసూల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి బీ గోవిందు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, నాయకులు ఎస్‌ఎండీ గౌస్, చల్లా నాగేంద్ర, ఏఐటీయూసీ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఆర్‌అండ్‌బీ బంగ్లా సమీపంలో ముస్లిం మైనార్టీల కమిటీల ఆధ్వర్యంలో మౌలాన్ అబుల్ కలాం అజాద్ విగ్రహం వద్ద జెండాను ఎగరవేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇజంతకర్ చంద్రశేకర్ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కమలమ్మ, వైద్యులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో: స్థానిక బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డీ రంగన్న జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, నియోజకవర్గ కన్వీనర్ శేకన్న, పట్టణ అధ్యక్షుడు పట్నం రామాంజినేయులు, ప్రధానకార్యదర్శులు కృష్ణమూర్తి, రాఘవేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకుడు కట్టా శ్రీనివాసులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో: కోర్టు ఆవరణంలో గుంతకల్లు ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కే వాసుదేవరావు జాతీయజెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు గాదిలింగప్ప, చెన్నకేశవులు, బీఎస్ క్రిష్ణరెడ్డి, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, మద్దికెర వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, ఆశ్వత్థరెడ్డి, నాగశేషు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

శంకరానందగిరి డిగ్రీ కళాశాలలో: స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రామకృష్ణ నాయుడు జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్కేపీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ జెండాను ఎగరవేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు జెండాను ఎగరవేశారు. శ్రీ శంకరానందగిరి స్వామి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బసయ్య జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

వివిధ పాఠశాలల్లో: శ్రీ సరస్వతీ విద్యామందిరం పాఠశాలలో పాఠశాల కార్యదర్శి పీ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఎస్‌జేపీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోమలదేవి, కౌన్సిలర్ రంగన్న జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రోటరీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో రోటరీక్లబ్ అధ్యక్షురాలు డీవీఎస్ మాదవీలత జెండాను ఎగరవేశారు. అనంతరం 600 మీటర్ల జెండాను రోటరీ పాఠశాల నుంచి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసులు, వీన్నర్ వీల్ క్లబ్ జిల్లా చైర్మన్ జీ వరలక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ వీఎల్ గుప్త, తదితరులు పాల్గొన్నారు. అలాగే చైతన్య వన్, టూ పాఠశాలల విద్యార్థులు 50 మీటర్ల జాతీయ జెండాను గాంధీ విగ్రహం నుంచి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్, నస్రత్‌బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆవోపా ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద జెండాను ఎగురవేశారు. అనంతరం గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆవోపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పీ హరి, చెన్నకేశువు, కోశాధికారి వేణుగోపాల్, సభ్యులు రాజారమణ, ఆర్యవైశ్య సంఘం అధికార ప్రతినిధి గుంతారమేశ్, ఇల్లూరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీసు స్టేషన్‌లో అర్బన్ సీఐ రాజా జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్ ఎస్‌ఐలు నగేశ్‌బాబు, వలిబాషు, సిబ్బంది పాల్గొన్నారు. సహారా కార్యాలయంలో మేనేజర్ బాష జాతాయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ మేనేజర్లు హీరాలాల్, మురళీమోహన్, భీమన్న, సిబ్బంది శివకుమార్, తదితరులు పాల్గొన్నారు. అలాగే పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో జెండాను ఎగరవేశారు. అలాగే మాజీ సైనిక సంక్షేమ కార్యాలయంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు అబ్రహం, అధ్యక్షుడు అన్వర్‌బాష జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు బీఎస్‌ఎన్ రెడ్డి, ఎన్‌టీ ప్రసాద్, భీమారెడ్డి, మారెన్న, శివానందరెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఏపీ పెన్షనర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు కేఎం కృష్ణమూర్తి, మలేషప్పలు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దాదాఖాన్, జాన్, గౌస్‌మోహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు. నవ్యాంధ్ర పెన్షనర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు పీ మస్తానప్ప జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు కే మస్తానప్ప, కోశాధికారి మాబు పీరా, ఉపాధ్యక్షులు కే శ్రీరాములు, సభ్యులు పాల్గొన్నారు.

గుంతకల్లురూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రాయలరామయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, సూపరింటెండ్ మురళి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తహసీల్దారు కార్యాలయంలో హరిప్రసాద్ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు రమేశ్, ఆర్‌ఐ పునీత్, వీఆర్వోలు భరత్, సిబ్బంది పాల్గొన్నారు. నక్కనదొడ్డిలోని ఫైజాన్ ఈ సుల్తాన్ మదరసాలో టూటౌన్ ఎస్‌ఐ వలిబాషు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మదరసా సభ్యులు అబ్దుల్‌రెహమాన్, కమిటీ సభ్యులు అన్వర్, షఫి, జహూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కసాపురం రోడ్డులోని రామలింగ కాంప్లెక్స్ వద్ద కసాపురం ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు తలారి రామలింగ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి రామలింగ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తలారి మస్తానప్ప, తలారి పరశురాముడు, నాయకులు సురేష్, మస్తాన్, దొడ్డప్ప, హాజీత, మోహన్, శివ పాల్గొన్నారు.

గుత్తి: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ తులశమ్మ, కమిషనర్ ఇబ్రహీం సాబ్ జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు విజయకుమారి, పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రభాకర్‌గౌడ్, ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో సీఐ రాజశేఖర్‌గౌడ్, రైల్వే డీజిల్ షెడ్, రైల్వే యూనియన్ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జెండాను ఎగరవేశారు. స్థానిక ఎల్‌ఎం బాలికల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సీఐ ప్రభాకర్‌గౌడ్, ఎస్‌ఐ చాంద్ బాషలు విద్యార్థుకు నోటు పుస్తకాలు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రేమావతి, కరస్పాండెంట్ మేరి సుభాషిణి, పాస్టర్ జీవయ్య, రేషల్ కిరణ్ పాల్గొన్నారు. ఐఎంఎం ఆధ్వర్యంలో మదరసాల్లో రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ జబ్బర్ జెండాను ఎగరవేశారు. జంగాల కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో అవార్డు గ్రహీత అశ్వ మారెన్న, అతని సోదరులు అశ్వ నాగప్ప, అశ్వ సురేష్‌ల ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటచౌదరి పాల్గొన్నారు. సాయి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శివారెడ్డి జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, సీఎస్‌ఆర్డీ ఎంబీఏ కళాశాలలో ప్రిన్సిపాల్ రేషల్ కిరణ్ జెండాను ఎగరవేశారు. పలు పాఠశాలలు, కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీల్లో విజేత విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

గుత్తిరూరల్: స్థానిక ఎంపీడీఓ , తహసీల్దారు కార్యాలయాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మోహన్‌దాస్, డిప్యూటీ తహసీల్దారు మునివేలు, ఎంఈఓ వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. పామిడి యూత్ ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయపతాకాన్ని ఊరేగించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కే రమణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని అంగన్‌వాడీ ప్రైమరీ పాఠశాల మినహ మిగిలిన పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించక పోవడం గమనార్హం.






గుంతకల్లులో సైనిక వందనం స్వీకరిస్తున్న డీఆర్‌ఎం విజయ్ ప్రతాప్ సింగ్, జీఆర్‌పీ ఎస్‌పీ సుబ్బారావు, గుత్తి ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ, తహసీల్దారు కార్యాలయంలో డీటీ మునివేలు జెండాను ఎగరవేస్తున్న దృశ్యాలు

వసతి గృహాల తనిఖీ

విడపనకల్లు : మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఎంపీపీ ప్రతాప్‌నాయుడు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. విడపనకల్లు బాలికల వసతి గృహంలో విద్యార్థినులు తక్కువగా హాజరవుతున్నారన్నారు. విద్యార్థినులు రాత్రి సమయాల్లో వసతి గృహంలో ఉండేలా చూడాలన్నారు. అనంతరం గడేకల్లు, విడపనకల్లు వార్డెన్లతో చర్చించారు. వసతి గృహాల్లో ఉన్న సీట్లకంటే అదనంగా విద్యార్థులను చేర్చుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

గుంతకల్లుటౌన్: స్థానిక టీటీడీ కల్యాణమండపం ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవాలయంలో భగవాన్ శ్రీకృష్ణ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని కొలువు దీర్చి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం, మూడు గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణయాదవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, గురుమూర్తి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే రుక్మిణీపాండురంగ దేవాలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను భావసార క్షత్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గోపికలు, కృష్ణునివేశధారణలో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు రమణ, సభ్యులు జగన్, శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే టీబీ రోడ్డులోని సుంకులమ్మదేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు.

ఆవోపా ఆధ్వర్యంలో: స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని లక్ష తులసి అర్చన పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో శ్రీకృష్ణుడు ఉత్సవ మూర్తిని కొలువుదీర్చి, విశేష పుష్పాలతో అలంకరణ చేశారు. అనంతరం అర్చకుడు కేసరి శర్మ ఆధ్వర్యంలో లక్షతులసి అర్చన పూ జలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా అధ్యక్ష కార్యదర్శులు పీ హరి, చెన్నకేశవులు, కోశాధికారి వేణుగోపాల్, ఆర్యవైశ్యం సంఘం అధికార ప్రతినిధి గుంతారమేశ్,సభ్యులు రాజా రమణ, పత్తి ప్రసాద్, రత్నం, మహిళా మండలి సభ్యులు

గుత్తి: మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించవుకుని యాదవుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుని చిత్రపటాన్ని ఊరేగించారు. స్థానిక మన్రోసత్రం వద్ద నుంచి ప్రత్యేక రథంలో శ్రీ కృష్ణుని చిత్రపటాన్ని ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్‌యాదవ్, యాదవసంఘం నాయకులు చిన్నరెడ్డి యాదవ్, రామచంద్ర, రామకృష్ణ, వెంకటశివుడు యాదవ్, శంకర్ మహదేవ్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలో గోపాల కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి దేవాలయంలో రుక్మిణీసమేత పాండురంగడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనంలో కృష్ణుని చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకలకు టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటశివుడు హాజరయ్యారు. అనంతరం అటవీశాఖ విశ్రాంత భవనంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉరవకొండ: ఉరవకొండలో మంగళవారం గోపాల కృష్ణా భక్త మండలి ఆధ్వర్యంలో శ్రీ కృష్టాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ మందిర నిర్మాణ స్థలంలో గోపూజ, గీతాపారాయణం, ఉట్టి కొట్టే కార్యక్రమాలను చేపట్టారు. శ్రీ కృష్ణుని చిత్రపటాన్ని గ్రామంలోని వీధుల గుండా ఊరేగించారు. శ్రీ కృష్ణుడు, గోపికల వేశధారణులు అలంరించాయి. ఈ కార్యక్రమంలో గణేష్,పోతప్ప, గోపి, సుధాకర్, సత్యనారాయణ, సూరి, తదితరులు పాల్గొన్నారు.





గుంతకల్లు కన్యకాలయంలో లక్ష తులసి అర్చనలో మహిళలు, కన్యకాలయంలో శ్రీ కృష్ణుడి పూజలో ఆవోపా సభ్యులు, కృష్ణుడి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

రూ. 50 వేల విలువైన మద్యం చోరీ

గుంతకల్లుటౌన్: స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లా సమీపంలోని నాగార్జున వైన్స్ షాపులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. రూ. 50 వేల విలువచేసే మద్యం బాటిళ్లను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. కల్తీ మద్యం విక్రయిస్తున్నారని వారం క్రితం వైన్స్ షాపును ఎక్సైజ్ అధికారులు సిజ్ చేశారు. సోమవారం రాత్రి దుండగులు షాపులోని కౌంటర్ రేకులను కట్ చేసి షాపులో చొరబడ్డారు. మద్యం స్టాక్ గది తాళాలను పగల గొట్టారు. అందులోని రెండు ఖరీదైన మద్యం బాటిళ్లు, 14 మార్ఫస్ బ్లూ ఫూల్ బాటిళ్లు, 15 హనిబీ కేసులు, 15 ఇంపీరియల్‌బ్లూ కేసులను ఎత్తుకెళ్లారు. మంగళవారం చోరీ జరిగిందన్న విషయాన్ని షాపు సిబ్బంది గుర్తించి వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందిచారు. వన్‌టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. బుధవారం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 30, మిరప రూ. 30, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 25, వంకాయ రూ. 25, బెండకాయ రూ. 25, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : జయ జానకి నాయక
చైతన్య : లై
కేపీఎస్ : ఫిదా

గుత్తి
అమృత్: లై
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి
మంజు: ఫిదా
హనుమాన్ : నక్షత్రం

కుక్కల దాడిలో జింక పిల్లకు గాయాలు

గుత్తిరూరల్: మండలంలోని తురకపల్లి గ్రామ శివారులో కుక్కలదాడిలో జింక పిల్లకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామ శివారులో జింకపిల్లపై కుక్కలు దాడి చేస్తుండగా గ్రామస్థులు అడ్డుకుని జింకపిల్లను రక్షించారు. గాయపడిన ఆ జింకపిల్లను గుత్తి ఏఎస్‌ఐ ప్రకాశ్‌కు అందజేయగా ఆయన దాన్ని అటవీశాఖ అధికారి చంద్రశేఖర్‌కు అప్పగించారు. జింక పిల్లకు స్థానిక పశువుల ఆసుపత్రిలో చికిత్స చేయించారు.

సంత్ సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు

గుత్తిరూరల్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలోని సేవాఘడ్‌లో మంగళవారం సంత్‌సేవాలాల్ మహరాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువజామున పం చామృతాభిషేకం, వివిధపుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కేశవనాయక్ 76వ జన్మదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాలు సేవాలాల్ మహరాజ్ మార్గంలో నడవాలన్నారు. ట్రస్ట్ సభ్యులు కేశవనాయక్‌ను పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. కేశవనాయక్ కుమార్తె ఝాన్సీబాయి 40 మంది పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ డైరెక్టర్ మంచో ఫెర్రర్, ట్రస్ట్ సభ్యులు హరిరాం నాయక్, బాలాజి నాయక్, ఆల్ ఇండియా బంజారాల రాష్ట్ర కార్యదర్శి రమణనాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేశవనాయక్, చిత్రంలో మంచో ఫెర్రర్

వజ్రాల కోసం అన్వేషిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

వజ్రకరూరు: దూర ప్రాంతాల నుంచి వజ్రాల అన్వేషణ కోసం వజ్రకరూరుకు రావద్దని ఎస్ఐ జనార్ధననాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రం సమీపంలోని పంట పొలాల పరిసర ప్రాంతాల్లో వజ్రాలను అన్వేషిస్తున్న కొందరిని మంగళవారం పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. వారు కడప, కర్నూలు, ఒంగోలు, ప్రకాశం, అనంతపురం, గుంతకల్లు, బళ్లారి నుంచి వజ్రాల అన్వేషణ కోసం వచ్చినట్లు తెలుసుకున్నారు. వారిలో ఎక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులున్నట్లు గుర్తించారు. ఇక్కడ వజ్రాలు దొరుతాయనుకోవడం కేవలం అపోహ మాత్రమేనని, ఒక వేళ దొరికినా దాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా అమ్మడం నేరమని ఎస్ఐ తెలిపారు. వారిని సొంత ఊళ్లకు పంపించారు.



వజ్రాల అన్వేషణకు రావద్దని హెచ్చరిస్తున్న ఎస్ఐ

కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్యాయత్నం

గుంతకల్లుటౌన్: కడుపునొప్పి తాళలేక నిద్ర మాత్రలు మింగి పాతగుంతకల్లుకు చెందిన కే సోనాలి అనే వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... కొన్ని రోజులుగా సోనాలి కడుపునొప్పితో బాధపడుతోంది. కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంది. కడుపునొప్పి తీవ్రం కావడంతో ఇంట్లో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించాలని వైద్యులు సూచించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పయ్యావుల ఆధ్వర్యంలో నోటుపుస్తకాల పంపిణీ

ఉరవకొండ: మండల పరిధిలోని కౌకుంట్ల, వైరాంపురం, మైలారంపల్లి, రాచేపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌకుంట్ల ఉన్నత పాఠశాలలో సర్పంచు వెంకటేశ్ ప్రభు, వైరాంపురం జిల్లా పరిషత్ పాఠశాలలో మాజీ సర్పంచ్ రాజన్నగౌడ్, హెచ్‌ఎం జయశేఖర్‌లు విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచు ఎర్రిస్వామి, హెచ్‌ఎంలు విజయభారతి, దేవేంద్రమ్మ, జాన్, టీడీపీ నాయకులు వెంకటరమణప్ప, సత్యనారాయణ, చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
హిందూపురం
బుధవారం 16, ఆగస్టు 2017
● హిందూపురం ● లేపాక్షి ● చిలమత్తూరు ● పరిగి

డ్రైవర్‌పై దాడి ఘటనలో కేసు నమోదు

చిలమత్తూరు : స్థానిక బస్టాండు ఆవరణలో ఈనెల 13న ప్రైవేట్ బస్సు డ్రైవర్ జావిద్‌పై జరిగిన దాడికి సంబంధించి రాము అనే యువకుడితోపాటు మరో ఆరుగురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. రాము అనే యువకుడు డ్రైవర్‌తో గొడవపడి తన స్నేహితులతో కలిసి డ్రైవర్‌పై దాడిచేసిన సంగతి విదితమే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన జావిద్ బెంగళూరులోని కొలంబియా ఏసియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

విద్యార్థులకు అట్టలు, పెన్నుల పంపిణీ

చిలమత్తూరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని పాతచామలపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పెన్నులు, అట్టలు, బాక్సులు పంపిణీ చేశారు. బీజేపీ స్థానిక నాయకులు జయచంద్ర, అశ్వత్థప్ప, మహేష్, ఉపాధ్యాయులు శోభారాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తచామలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సోమశేఖర్ విద్యార్థులకు పలకలు, వాటర్‌బాటిళ్లు పంపిణీ చేశారు.

దివ్యదర్శన యాత్ర ప్రారంభం

లేపాక్షి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత దివ్యదర్శన యాత్రను మంగళవారం ఎంపీపీ హనోక్ ప్రారంభించారు. నాలుగు బస్సుల్లో 210మంది బయలు దేరారు. సర్పంచ్ జయప్ప, ఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు రాష్ట్రంలోని కదిరి, రాయచోటి, తిరుపతి, మహానంది, విజయవాడ, అమరావతి తదితర క్షేత్రాలను దర్శించుకుని లేపాక్షికి తిరిగి వస్తారన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా తులాభారం


ప్రత్యేక అలంకరణలో రుక్మిణీ సత్యభామలతో వేణుగోపాలస్వామి

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని చిన్నమార్కెట్‌లో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకుని మంగళవారం తులాభారం ఏర్పాటు చేశారు. ఉదయం 6.30 గంటల నుంచి రాత్రి వరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూల విరాట్ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 10 సంవత్సరాలలోపు చిన్నారులకు శ్రీకృష్ణ, సత్యభామ, రుక్మిణీ వేషధారణల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు.

నేడు కల్యాణోత్సవం

కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 11 గంటలకు కల్యాణ మహోత్సవంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు.


వివిధ వేషధారణల్లో చిన్నారులు


తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం


లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బఠాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజి 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.250.00, (బైవోల్టీన్) 310.00, గరిష్ఠం(సీబీ)346.00, (బైవోల్టీన్) 407.00, సగటు (సీబీ) 307.00, (బైవోల్టీన్) 358.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, విష్ణు - ఫిదా,
గురునాథ్- జయ జానకి నాయక, **అమృత్** - దండుపాళ్యం,
లక్ష్మి - లై, బాలాజీ - స్పైడర్‌మేన్

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

హిందూపురం టౌన్: సడ్లపల్లి ఎన్టీఆర్ నగర్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రామ్మోహన్ తుంగేపల్లికి బదిలీ కావడంతో ఆయనను మంగళవారం గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఎనిమిదేళ్లపాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

యువకుడి వితరణ ఆదర్శం

హిందూపురం రూరల్ : మండలపరిధిలోని ఎంబీరేపల్లికి చెందిన రైతు వెంకటరెడ్డి కుమారుడు భాస్కర్‌రెడ్డి స్వాతంత్ర్య వేడుకల సామాగ్రిని ప్రతి సంవత్సరం పాఠశాలకు వితరణ చేస్తున్నాడు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన భాస్కర్‌రెడ్డి ప్రాథమిక విద్యను ఎం బీరేపల్లి పాఠశాలలోనే అభ్యసించాడు. ప్రస్తుతం ఆయన బెంగళూరులో హెచ్‌యూఎల్ కంపెనీలో అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

జాతీయ జెండాతో ముస్లింల భారీ ర్యాలీ


జాతీయ పతాకంతో ర్యాలీని చేస్తున్న ముస్లింలు

హిందూపురం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం ముస్లిం మైనార్టీలు పట్టణంలో జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ యేడాది జమాయిత్ ఉల్మాహింద్ కమిటీ వారు జామియా మసీదు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో జాతీయ జెండాతోపాటు జమాయిత్ ఉల్మాహింద్ జెండాతో పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం, ట్యాంకర్ ఢీ - వ్యక్తికి గాయాలు

హిందూపురం రూరల్ : చౌళూరు గేటు వద్ద ఆపి ఉన్న వాటర్ ట్యాంకర్‌ను వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరు గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం వడే పల్లికి చెందిన నరసింహ మూర్తి, రాజప్ప కలిసి తమ స్వగ్రామమైన హిందూపురం రూరల్‌కి మంగళవారం ద్విచక్రవాహనంలో బయలుదేరారు. చౌళూరు గేటువద్దకు రాగానే ఆపి ఉన్న వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో నరసింహ మూర్తికి తీవ్రగాయాలు కాగా వెనుక కూర్చున్న రాజప్పకు స్వల్పగాయాలయ్యాయి. వారిని 108సాయంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నరసింహమూర్తి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

ఎందరో త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు


సమావేశంలో మాట్లాడుతున్న అంబికా లక్ష్మీనారాయణ

హిందూపురం అర్బన్: ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే పంద్రాగస్టు అని బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక వాల్మీకి భవన్‌లో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లో ఉంటుందన్నారు. అంబికా మాట్లాడుతూ దేశ కీర్తి ప్రతిష్ఠలు పెంచేది యువతేనని, కావున యువత సన్మార్గంలో నడవాలన్నారు. అనంతరం ఆగస్టు 15 జండా పండుగను పురస్కరించుకుని గత నెల 21, 22, 23 తేదీల్లో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో... ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జేఈ వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, రూరల్ సీఐ రాజగోపాలనాయుడు, వాల్మీకిసంఘం గౌరవాధ్యక్షుడు చలపతి, అధ్యక్షుడు ఆదినారాయణ, కార్యదర్శి కిష్టప్ప, ఆర్ఎంఎస్ షఫీ, బాలయేసు, సప్తగిరి,బాలాజీ కళాశాల ప్రిన్సిపాళ్లు బలరామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వీరభద్రప్పలు, మాజీ కౌన్సిలర్ వెంకటరమణ, డీఈ రమేష్, జమ్మన్న, లాయర్ సుదర్శన్, బద్రినాథ్, లోకనాథ్, బ్రహ్మకుమారి మాతాజీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి.


ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు


పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

ఇక్కడ జెండా ఎగరలేదు..!


జెండా ఎగరని ఆయుర్వేదిక్ ఆసుపత్రి

పరిగి: స్వాతంత్ర్య దినం సందర్భంగా అధికారులు విధిగా జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా జరుపుకోవాలి. అందుకు భిన్నంగా కొడిగెనహళ్లి ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో స్వాతంత్ర్య దినోత్సవాలను నిర్వహించలేదు. వైద్యాధికారి అనురాధ ఉదయం 10గంటలకు కార్యాలయానికి విచ్చేశారు. సిబ్బంది ఎవరూ రాలేదు. వేడుకల గురించి ఆమెను విచారించగా తాను పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల జెండా ఆవిష్కరణలో పాల్గొన్నానన్నారు. సిబ్బంది వివిధ కారణాలతో కార్యాలయానికి రాలేదన్నారు.


చిన్మయ పాఠశాలలో హాజరైన విద్యార్థులు


చిన్నగుడ్డం పల్లిలో జాతీయ నాయకుల వేషధారణలో ...


వివేకానంద మిలియనీయం పాఠశాలలో చిన్నారులు

నేటి నుంచి తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

హిందూపురం టౌన్ : గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతన సవరణ త్వరగా చేపట్టాలంటూ బుధవారం నుంచి నివరధిక సమ్మెలోకి వెళుతున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. 7వ వేతన సవరణకు సంబంధించి కమిటీ రిపోర్టును కమలేష్ చంద్ర గత ఏడాది నవంబర్‌లో కేంద్రప్రభుత్వానికి అందజేశారు. ఆ రిపోర్టును అమలు చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని, దీనికి నిరసనగా అఖిల గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని సంఘం డివిజన్ నాయకులు శ్రీరాములు నాయక్, నరసింహులు, ప్రభాకర్ కోరారు.



మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురువేస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి



సత్యసాయి నగర్ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులు



దేశనాయకుల వేషధారణలో ముక్కడిపేట పాఠశాల విద్యార్థులు





తహసీల్దార్ కార్యాలయం బీరేపల్లి పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

హిందూపురం అర్బన్: పంద్రాగస్టు వేడుకలను ఊరూవాడా ఘనంగా జరుపుకున్నారు.71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మువ్వన్నెల జెండా మంగళవారం రెపరెపలాడింది. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలలు, కళాశాలు కార్యాలయాలతో పాటు దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో జాతయ పథాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు, నృత్యాలు అలరించాయి. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద మిలీయనియం విద్యార్థులు వేయి అడుగుల జెండాతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పతాకావిష్కరణ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఎంజీఎం పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ హాజరయ్యారు. ఎందరో మహానేతల పోరాట ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని ఈ సందర్భంగా నేతలు, అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జీవరత్నమ్మ, టీడీపీ నాయకులు నాగరాజు, కౌన్సిలర్లు రహిమాన్, వెంకటేష్, వెంకటస్వామి, సనావుల్లా, మాజీ కౌన్సిలర్ డీఈ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బిట్ ఇంనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు త్రివర్ణ పథాకాన్ని చేతబూని దేశభక్తి చాటారు. ఫోర్‌వీలర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ నాయకుడు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని జెండా ఎగరవేశారు. ముస్లిం నగారా ఆధ్వర్యంలో ప్రభుత్వా సుపత్రిలో రక్తదానం చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కమిటీ చైర్మన్ జేఈ వెంకటస్వామి, సూపరింటెండెంట్ కేశవులు జెండా ఆవిష్కరించారు. ఎల్ఐసీ కార్యాలయంలో రిటైర్డ్ ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, మేనేజర్ సుబ్రమణ్యం జెండ ఎగురవేశారు. పాంచజన్య బ్రిలియంట్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కోశాధికారి నందకుమార్, ఏఓ భాస్కర్, హెచ్‌ఎం గాయత్రి, ఏహెచ్‌ఎం విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు. బాలయేసు ప్రిన్సిపాల్ బలరామిరెడ్డి అధ్వర్యంలో జెండా ఎగురవేశారు. సువర్ణభారతి, దీక్ష జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో జరిగిన జెండా పండుగలో ప్రిన్సిపాల్ నీలకంఠారెడ్డి, ఏఓ అనిల్, అధ్యాపకులు పాల్గొన్నారు. సప్తగిరి కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్‌రెడ్డి నేతృత్వంలో జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరపద్రప్ప ఆధ్వర్యంలో పంద్రాగస్టును ఘనంగా నిర్వహించారు. అల్ హిలాల్ పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, చిన్న పిల్లల వైద్యుడు ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతావుల్లా, హెచ్‌ఎం అక్బర్ షరీప్ తదితరులు పాల్గొన్నారు. రైల్వే పాఠశాలలో గాంధీ విగ్రహానికి పూలమాలులు వేసి నివాళి అర్పించారు. చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీదేవి, సతీష్‌రెడ్డి, ఎస్‌డ బ్యూఆర్ ఎంయూ మాజీ కార్యదర్శి శేఖర్, కిరణ్‌కుమార్, హెచ్ం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. సరస్వతీ వి ద్యా మందిరంలో మిశ్రమల్, గోవిందరాజులు, వంశీకృష్ణ, గురుమూర్తి తదితరులు హాజరై వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. తిలక్‌నగర్‌లోని ఎంపీపీ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. మేళాపురం మనస్వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ మల్లికార్జున పతాకావిష్కరణ గావించారు. 19వ వార్డులో నిర్వహించిన వేడుకలకు టీడీపీ నాయకుడు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు 150 అడుగుల జాతీయ జెండాతో పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ సర్కిల్‌లో మానవాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, ఆనంద్, సతీష్, చిరంజీవి, మూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు. వ్యాపారిచలపతి, రఘు, జ్యోతి, ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలో విద్యార్థులకు పలకలు అందించారు. వేణు విద్యావిహార్ కరెస్పాండెంట్ వేణు ఆధ్వర్యంలో, అల్‌అమీన్ పాఠశాల, విద్యానిధి కళాశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బీసీ సంక్షేమ సఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, నవీన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. హ్యాపీ డెఫ్ హిందూపురం ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్‌లో జెండా వందనం చేశారు. దివ్యాంగులు తిరుమలేశ్, చంద్రశేఖర్, దస్తగిరి, రామాంజి తదితరులు ఉన్నారు.

హిందూపురం రూరల్‌లో...

మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధులను స్తుతించారు. విద్యార్థులకు ఆట పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. వివిధ వేషధారణల్లో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఆయా పంచాయతీల సర్పంచులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలమత్తూరు :

71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం త్రివర్ణపతాకం రెపరె పలాడింది. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నౌజియా, జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ శ్రీకళ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇబ్రహీంసాబ్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ సురేష్, స్థానిక డీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రి న్సిపాల్ మహబూబ్‌బాషా, టేకులోడు గురుకుల పాఠశా లలో ప్రిన్సిపాల్ ప్రసాద్ జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవల్లో జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచ్ శ్రీకళ, ఎంపీడీఓ శివానందనాయక్, ఈఓఆర్డీ శకుంతల, సూపరింటెండెంట్ రమణ, ఎన్‌ఆర్ ఈజీఎస్ ఏపీఓ అమరావతి, వెలుగు ఏపీఎం నారాయణ, టీడీపీ నాయకులు అన్సార్‌అహ్మద్, నందీశ్, అశ్వత్థప్ప, మన్సూర్‌అహ్మద్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిగి : స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 71 స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. వేడుకల్లో భాగంగా జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ మండలంలోని పలు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో, ఎంపీపీ సత్యనారాయణ పలు ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలోని విద్యార్థులు జాతీయనాయకుల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. కొడిగెనహళ్లి పద్మసాయి పాఠశాల విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఏఎం లింగణ్ణ పాఠశాల, ప్రభాత్ పాఠశాల, పరిగిలో అమర్ విద్యామందిరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పలు పాఠశాలల్లో దాతలు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు.

ఎస్సీ కాలనీలో అన్నదానం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొడిగెనహళ్ళి ఎస్సీ కాలనీలో యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలను జాతీయ జెండాతో ఊరేగించారు. ఎంపీటీసీ సభ్యుడు కిష్టప్ప పాల్గొన్నారు.

లేపాక్షి : 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ హనోక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణరెడ్డి, ఎంపీడీఓ సులోచన, ఎంపీటీసీ సభ్యులు చలపతి, చిన్న ఓబన్న, అధికారులు పాల్గొన్నారు.



చిలమత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ నౌజియా



లేపాక్షిలో జాతీయ పతాకం ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ హనోక్ తదితరులు



డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండావిష్కరిస్తున్న అంబికా



పరిగి జెడ్పీహెచ్‌ఎస్‌లో జెండా ఎగరవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ



కొడిగెనహళ్లి పద్మసాయి విద్యార్థుల నృత్యప్రదర్శన



కొట్నూరులో జాతీయ నాయకుల చిత్ర పటాలతో ...

‘20లోగా రైతుల ఖాతాల్లోకి బీమా సొమ్ము జమ’

నల్లచెరువు : రైతులకు మంజూరైన వాతావరణ బీమా సొమ్మును ఈ నెల 20లోగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని నల్లచెరువు సొసైటీ అధ్యక్షుడు రాయల్‌వేణు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులంతా ఈనెల 19లోగా వారి ఆధార్ కార్డు, ఓటరు కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలను ఏడీసీసీ బ్యాంకు తనకల్లు బ్రాంచిలో ఇవ్వాలన్నారు. దళారులను నమ్మకుండా నేరుగా బ్యాంకు సిబ్బందిని కలవాలన్నారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈఓ వెంకటరమణ, సిబ్బంది శ్రీనివాసులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తున్న సర్పంచ్

తలుపుల: మండలంలోని ఓబుళరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం సర్పంచ్ జయరాం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరభార్గవరెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతులుగా రూ.5వేలు పంపిణీ చేశారు. పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన మౌనికకు రూ.3వేలు, ద్వితీయ స్థానంలో నిలిచి భార్గవ్‌కు రూ.2వేలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగరత్నమ్మ, ఉపాధ్యాయులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న కందికుంట, రథోత్సవం ముందుభాగంలో కోలాటం నిర్వహిస్తున్న దృశ్యం

కదిరిటౌన్: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని కదిరి పట్టణంలోని గీతామందిరంలో మంగళవారం శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రథోత్సవాన్ని టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. మొదట శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామోత్సవం నిర్వహించారు. రథం ముందుగా కోలాటాలు అందరినీ అలరించాయి. కోనేరు, రాయలసీమ సర్కిల్, టవర్‌క్లాక్, వేమారెడ్డి సర్కిల్, అంబేద్కర్‌సర్కిల్, జీవిమాని సర్కిల్, చౌక్ బజారుల మీదుగా గ్రామోత్సవం కొనసాగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు వేమయ్యయాదవ్, కౌన్సిలర్ జగన్‌యాదవ్, ఉద్యోగ సంఘ అధ్యక్షుడు శ్యాంప్రసాద్, సుధాకర్, గంగాధర్, చంద్రలతో పాటు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

తలుపులలో:
మండలంలోని పెద్దన్నవారిపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయంలో మంగళవారం జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ మర్రిరామయ్య, రమణయ్య, సూర్యనారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



తలుపులలో శ్రీకృష్ణుడికి పూజలు చేస్తున్న దృశ్యం

లోకల్ గైడ్
localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.22, టమోటా 40, బెండ 42, బీరకాయ 35, కాకరకాయ 45, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 45, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - లై, **రాధిక** - నేనే రాజు నేనే మంత్రి
,వేమల - ఫిదా , **మౌనిక** - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా బుధవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన

కదిరిటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ళ గ్రామంలో మంగళవారం ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఎస్సై మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల గురించి వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తెలుసుకోవాలని, పాదచారులు జీబ్రా లైన్ల వద్ద మాత్రమే రోడ్డు దాటాలని ఎస్ఐ సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, అలా నడిపితే వారిపై చర్యలు తప్పవన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను, సరుకులను రవాణా చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

తనకల్లులో:
మండల పరిధిలోని కొక్కంటిక్రాస్‌లో మంగళవారం ఆటోలు, ట్రాక్టర్ల డ్రైవర్లకు, ద్విచక్రవాహన దారులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సును ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలను నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని ఎస్ఐ సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్‌బెల్టు ఉపయోగించాలని ఆయన కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వీరు స్వాతంత్ర్య దినోత్సవాలకు దూరం

తలుపుల: 71వ స్వాతంత్ర్య దినోత్సవాలను మంగళవారం వాడవాడలా ఘనంగా జరుపుకొంటుండగా... తలుపులలో మాత్రం కొందరు అధికారులు దూరంగా ఉన్నారు. కనీసం కార్యాలయానిక తాళం కూడా తీయకపోవడం గమనార్హం. ముఖ్యంగా స్థానిక ఆంధ్రబ్యాంకు, ఆంధ్ర ప్రగతి గ్రామీణబ్యాంకు, టెలికాం, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురలేదు.

200 అడుగుల త్రివర్ణ పతాకం ప్రదర్శన



200 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న దృశ్యం

తనకల్లు : మండలంలోని కొక్కంటి క్రాస్‌లో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 200 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు ప్రదర్శించారు. కొక్కంటి క్రాస్‌లోని చెక్ పోస్టు నుంచి ప్రభుత్వ నర్సరీ వరకు ప్రదర్శన కొనసాగింది. కొక్కంటి కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. జాతీయ జెండా ప్రదర్శనను పలువురు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జక్కుల పవన్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించండి

విద్యార్థులకు మల్కాజ్‌గిరి ఏడీజే పిలుపు



స్వాతంత్రదినోత్సవాల్లో పాల్గొన్న మల్కాజ్‌గిరి అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరెడ్డి తదితరులు

తనకల్లు: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మల్కాజ్‌గిరి అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బాలసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గురువులు, పెద్దలను గౌరవించడం చిన్నతనం నుంచి నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న నాయకుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంతి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దేశాయి కరుణాకర్‌రెడ్డి, దేశాయి హర్షవర్ధన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుడు బయపరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనందిస్తా : కందికుంట



మదరసాలో మాట్లాడుతున్న కందికుంట

నల్లచెరువు: పేద విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, ఏ సమయంలో ఏ అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక మదరసాలో నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవాలకు ముఖ్యఅతిథిగా కందికుంట హాజరయ్యారు. జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కందికుంట మాట్లాడుతూ మదరసాకు ప్రహరీని జనవరిలోగా పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాబు సాబ్, సొసైటీ అధ్యక్షుడు రాయల్ వేణు, టీడీపీ మండల కన్వీనర్ శివారెడ్డి, నాయకులు బషీర్ అహ్మద్, వెంకటరమణ యాదవ్, లక్ష్మీనారాయణ, దేవేంద్ర, బేకరి నాగరాజు, తలారి చలపతి, హరిప్రసాద్, ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.



కదిరిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



బీజేపీ కార్యాలయంలో ....



ఉబిచెర్ల పాఠశాలలో టీడీపీ నాయకుడు నాగభూషణం

18న సామూహిక వరలక్ష్మి వ్రతం

కదిరిటౌన్: స్థానిక ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 18న సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ నరేంద్రబాబు, ఈఓ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆ రోజు ఉదయం 7.30 నుంచి 9వరకు స్వామి వారికి అభిషేకాలు, 9.30గంటలకు కలశపూజ, 10గంటలకు వరలక్ష్మి వ్రతాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ వ్రతములో పాల్గొనే వారు ఈ నెల 16లోగా వారి పేర్లు, గోత్రాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. పాల్గొనే వారు రాగి లేదా వెండి చెంబును వెంట తెచ్చుకోవాలని సూచించారు.


కదిరి ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా


ఆర్డీఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఆర్డీఓ విశ్వనాథ్




మున్సిపల్ కార్యాలయంలో కందికుంట, చైర్‌పర్సన్ సురయాబాను, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీవీ రమణ

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

కదిరిటౌన్/ అర్బన్/రూరల్: స్వాతంత్ర్యదినోత్సవాలు కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లోనూ మంగళవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు, గ్రామ సచివాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుప్రతిలోను, జడ్పీబాలికోన్నత పాఠశాల, కుటాగుళ్ళ మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఎస్టీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీకళాశాల, స్పేస్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర బీసీ సంక్షేమ హాస్టల్, ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల వద్ద ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాష ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గార్డ్‌మార్క్ సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసె దేవానంద్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఆర్డీఓ విశ్వనాథ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీవీ రమణ, మున్సిపల్ కార్యాలయం, రాణీపేట స్కూల్, సీఆర్‌సీ క్లబ్‌లో టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, కోర్టులో న్యాయమూర్తులు సూరి క్రిష్ణ, వాణి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రీజనల్ మేనేజర్ శ్రీరంగన్న, ట్రాన్స్‌కో కార్యాలయంలో డీఈ నాగేంద్రప్రసాద్, ఏడీ శివరాం జెండా ఆవిష్కరణ చేశారు. ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు. కదిరి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో సీఐ రాజేంద్ర ప్రసాద్ ఎస్సైలు, సిబ్బంది వేడుకలు నిర్వహించారు. బీజేపీ కదిరి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఉత్తమరెడ్డి, తలుపుల గంగాధర్, నాగేంద్రప్రసాద్, డీఎల్ ఆంజనేయులు, వేణుగోపాల్‌రెడ్డి, జెట్టి ఆంజనేయులు, సూర్యశేఖర్‌రెడ్డి, రామక్రిష్ణ, మనోహర్, తిమ్మరాజు, నరసింహులు పాల్గొన్నారు. పట్టణంలోని ఖాద్రీ పాఠశాలలో కరెస్పాండెంట్ రాజారెడ్డి, హెచ్‌ఎం ఆవుల వెంకటనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్‌టీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులునాయుడు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చెన్నకేశవ, బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబహాన్‌సాబ్ అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజేంద్ర, బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శాంతమ్మ మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. నారాయణస్కూల్‌లో ప్రిన్సిపాల్ పద్మజారెడ్డి, శాంతినికేతన్‌లో కరెస్పాండెంట్ మోమిన్ సలీం బాష, సెయింట్ థామస్‌లో ప్రిన్సిపాల్ మల్లికార్జున, వాల్మీకి స్కూల్‌లో డైరెక్టర్ పవన్‌కుమార్, హెచ్‌ఎం అనిల్‌కుమార్‌రెడ్డి, సాయితేజ స్కూల్‌లో కరెస్పాండెంట్ రామక్రిష్ణ, షిర్డిసాయి స్కూల్‌లో సురేష్‌కుమార్, సాధన స్కూల్‌లో కరస్పాండెంట్ సాధిక్, దత్త పాఠశాలలో కరెస్పాండెంట్ షహనాజ్ జవహర్‌తో పాటు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు స్వాతంత్ర్య వేడుకలను జరుపుకున్నారు. కదిరి ఆర్టీసీ డిపోలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో హిందూపురం డివిజన్ చీఫ్ మెకానికల్ ఇంజనీరు రాంబాబు, స్థానిక డిపో మేనేజర్ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. ఐక్వాడ్స్ కార్యాలయంలో కళాకారుల సంఘం అధ్యక్షుడు గాలివీడు బాలరాజు, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పోగునూరి లలితమ్మ, పట్నం ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ క్రిష్ణయ్య, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రామయ్య, డ్వామా కార్యాలయంలో ఏపీడీ మధుబాబు, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ రామసురేష్‌బాబు, ఏఓ శ్రీహరినాయక్ జెండాను ఆవిష్కరించారు. కదిరి రూరల్ మండలం కాళసముద్రం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు రామానాయక్, చంద్రశేఖర్, రత్నం, పార్వతి, విజయలక్ష్మి, సుమలతలు పాల్గొన్నారు.

నల్లచెరువు:
మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని మదరసాలో టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తాటిచెర్ల మాబూసాబ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏ కళావతి, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ రాయల్ వేణు, అశ్వత్థనాయుడు, తవళంమర్రి పాఠశాలలో సర్పంచ్ జింకా శివయ్య, నాగభూషణం నాయుడు, వేమన ఉన్నత పాఠశాలలో సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ దాదెం శివారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రసాద్‌బాబు, రాట్నాలపల్లి ప్రాథమిక పాఠశాలలో వైస్ ఎంపీపీ బోలేరా.దమ్మ, రామ్మోహన్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రవీంద్ర, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ తిరుపాల్‌నాయక్, కే విజయకుమార్ జెండా ఆవిష్కరించారు. ఆదర్శ పాఠశాలలో జడ్పీటీసీ మెంబర్ నాగరత్నమ్మ, టీడీపీ నాయకుడు నాగభూషణం నాయుడు జాతీయ జెండా ఆవిష్కరించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తవళంమర్రి ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు సర్పంచ్ జింకా శివయ్య నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బషీర్‌అహ్మద్, వెంకటరమణయాదవ్, ఆదెప్ప, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు:
మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మేనాయక్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భూక్యా లక్ష్మి, గ్రామ సచివాలయంలో సర్పంచ్ లక్ష్మమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసులు, లైబ్రరీలో గ్రంథాలయాధికారి ఉమాపతి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీలు నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అమరులైన నాయకులకు నివాళి అర్పించారు.

తలుపుల:
71వ స్వాతంత్ర్య దినోత్సవాలను మంగళవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో మాజీ ఎంపీపీ కుళ్ళాయప్ప, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చంద్రశేఖర్, పోస్టాఫీస్‌లో వెంకటనారాయణ, గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఫయాజ్ అహ్మద్, బీసీ హాస్టల్‌లో లక్ష్మీనారాయణ, పశు వైద్యశాలలో డాక్టర్ సుబ్బరాయుడు, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ నయాజ్, ఎమ్మార్సీలో ఎంఈఓ వెంకటరాముడు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణప్ప, ప్రభుత్వ వైద్యశాలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరభార్గవరెడ్డి, డాక్టర్ లక్ష్మీరాం, సొసైటీలో సీఈఓ చెన్నకేశవరెడ్డి, శంకరవీరప్రసాద్, ట్రాన్స్‌కోలో ఏఈ హబీబ్‌బాష, ఆర్‌డీటీ కార్యాలయంలో ఏటీఎల్ రాధ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సునీతమ్మ, కసూర్బా గురుకుల పాఠశాలలో ఇన్‌చార్జ్ ఎస్‌ఓ లక్కమ్మ, గుండువారిపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వై రామచంద్రారెడ్డి జెండా ఆవిష్కరించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో మువ్వన్నెల పతాకంతో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గాండ్లపెంట:
71వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం మండలవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కే శ్రీనివాసులు, ఎంపీడీఓ కార్యాయలంలో వైస్ ఎంపీపీ ఆదెప్పనాయుడు, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై నౌషాద్‌అలి, ప్రభుత్వాసుప్రతిలో డాక్టర్ మాలతి, స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రవీంద్రరెడ్డి మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు స్వీట్లు, బహుమతులు పంపిణీ చేశారు.

ఎన్‌పీకుంట:
71వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నాగమ్మ, ఎంపీడీఓ యాదవేంద్రరెడ్డి, తహసీల్దార్ నాగరాజు, ఎమ్మార్సీలో ఎంఈఓ గోపాల్‌నాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రమేష్‌బాబు, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ రమణారెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం తిరుపాల్‌నాయక్, కేజీబీవీలో ఇన్‌చార్జి ఎస్‌ఓ దుర్గ, లైబ్రరీలో సర్పంచ్ జయమ్మ, నాగిరెడ్డి ఉన్నత పాఠశాలలో కరెస్పాండెంట్ సింధూజారెడ్డి, నాగార్జునరెడ్డి, నాగార్జున హైస్కూల్‌లో కరెస్పాండెంట్ నాగరత్నమ్మ, హెచ్‌ఎం రవీంద్రరెడ్డి, సిద్ధార్థ స్కూల్‌లో హెచ్‌ఎం ఖాసింసాబ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.




తనకల్లులో తహసీల్దార్ లక్ష్మానాయక్, సర్పంచ్, ఎంపీపీ


తలుపులలో తహసీల్దార్ శివయ్య


కదిరి ఆర్టీసీ డిపోలో చీఫ్ మెకానిక్ ఇంజనీరు రాంబాబు


కదిరి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ లలితమ్మ


ఎన్‌పీకుంటలో తహసీల్దార్ నాగరాజు

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

అగళి: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ల్లోని విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్ బృందం ఆధ్వర్యంలో క్రీడా సామిగ్రిని పంపిణీ చేసినట్లు పరిటాల శ్రీరామ్ యువసేనానాయకుడు ఉమేష్, ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కామరాజు తెలిపారు. మండల వ్యాప్తంగా 40 పాఠ శాలల విద్యార్థులకు నోటపుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, క్రీడా సా మాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు,క్రీడలను కూడా అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం

అమరాపురం: మండల కేంద్రంలోని దక్షిణగొల్లహట్టిలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్నిమంగళవారం ఘనంగా నిర్వహించారు. .మధ్యాహ్నం 3 గంటలకువసంతోత్సవం, 7 గంటలకు ఉయ్యాలోత్సవం, మహామంగళారతి, తీర్థప్రసాదాలను అందజేశారు.

చంద్రన్న బీమా కింద రూ.5వేల ఆర్థిక సాయం

అమరాపురం: మండల పరిధిలోని బసవనపల్లి గ్రామానికి చెందిన పాతప్ప సోమవారం ప్రమాదవశాత్తు మిద్దపై నుంచి మృతి చెందిన విషయం విదితమే. మృతుడు గతంలో చంద్రన్న బీమా ప్రీమియం చెల్లించడంతో తక్షణ ఆర్థికసాయం కింద మృతుని భార్య చంద్రమ్మ మంగళవారం రూ.5వేల నగదును అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సర్పంచు శివలింగమ్మ, నాయకులు మల్లికార్జున, బీమా మిత్ర రాధమ్మలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలి : ఎంఆర్‌పీఎస్

ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి కిందపడి మృతి చెందిన మృతుడు పాతప్ప కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు నారాయణ, కెంచప్ప, చెన్నప్ప, శివన్న, నరసింహమూర్తి తదితరులు కోరారు. కుటుంబ పెద్దయిన పాతప్ప మృతి చెందడంతో కుటుంబం అనాథగా మారిందన్నారు. సత్వమే ఆర్థికసాయం అ ందించి ఆదుకోవాలని కోరారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

గుడిబండ: విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని బెంగుళూరు దయానందసాగర్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ హరీష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని హిరేతుర్పి గొల్లహట్టి పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు , ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. తాను కూడా పేద కుటుంబంలో జన్మించి ఎనో కష్టాలు ఎదుర్కొని బాగా చదివి ప్రస్తుతం ప్రొఫెసర్ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేశారు. చదువుతోనే అభివృద్ధికి సాధ్యమన్నారు. అనంతరం 220 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్థులు కరియన్న, దాసప్ప, వీఆర్‌ఓ త్యాగరాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దయానందసాగర్

మువ్వన్నెల రెపరెపలు

- వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ప్రముఖులు సందేశాలు.. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈరన్న



దేశనాయకుల చిత్ర పటాలతో విద్యార్థుల ర్యాలీ



గుండుమలలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

మడకశిర రూరల్: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో మెలగాలని ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కదిరేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మాజీ డీలర్ కుమా రుడు నరసింహమూర్తి రూ.20వేల విలువ చేసే నోటుపుస్తకాలు, ప్లేట్లు, పెన్సిళ్లు, పెన్నులు తదితర వాటిని పాఠశాలకు అందజేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రముఖులు జెండా ఎగురవేశారు.

మడకశిర టౌన్: మడకశిర పట్టణంలో 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం కార్యాలయాలు, కళాశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఒకేషనల్ కళాశాలతో పాటు పలు చోట్ల ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పలు కళాశాలలు, పాఠశాలల్లో జెండా వందనం గావించారు. ఎమ్మెల్యే స్వాతంత్ర్య ఔనత్యం గురించి విద్యార్థులకు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పుర ప్రముఖులు, నాయకులు, ప్రజ్రాపతినిధులు పాల్గొన్నారు.

అగళి: ఘనంగా 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక, ప్రాథమికోన్న పాఠశాలల్లోనూ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ పురవీధుల గుండా జాతీయ నాయకుల చిత్రప టాలను ఊరేగించారు. పీ.బ్యాడిగెర, హెచ్‌డీహళ్లి ఉ న్నత పాఠశాలల్లో 600 మంది విద్యార్థులకు గ్రానైట్ యజమానులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను ఎస్ఐ రాంబాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. పరిటాల శ్రీరామ్ యువసేనా నాయకుడు ఉమేష్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పాఠశాలల్లోని విద్యార్థులకు నోటుపుస్తకా లు పంపిణీ చేశారు.

రొళ్ల: మండలంలో మంగళవారం ఘనంగా 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలపై మువన్నెల జెండా రెపరెపలాడింది. నాయకులు, ప్రజా ప్రతినిధులు జెండా వందనం గావించారు. విద్యార్థులు జాతీయ నాయకుల చిత్రపటాలను చేతపట్టుకుని భరత మాత గేయాలను ఆలపిస్తూ పురవీధుల గుండా ఊరేగించారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

అమరాపురం: మండలంలో 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో, కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. జాతీయ నాయకుల వేషధారణలతో గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు, ఎంపీటీసీలు జెండాను ఆవిష్కరించారు.

మడకశిర రూరల్: 71వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు మంగళవారం మండల పరిధిలోని గుండుమల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులు స్వాత్రంత సమరయోధుల అడుగుజాడల్లో నడవాలన్నారు. మండల పరిధిలోని కల్లుమర్రి, ఎల్లోటి, బుళ్లసముద్రం, మణూరు, ఆమిదాలగొంది, ఒంటిపాళ్యం, గౌడన హళ్లి, చందకచర్ల, హరే సముద్రం మరియు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. సాంస్కృతిక, నాటిక ఆకట్టుకున్నాయి.

భార్యస్థానంలో భర్త జెండా ఆవిష్కరణ

అగళి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎలాంటి హోదా లేకపోయినా జడ్పీటీసీ శైలజాభర్త రామక్రిష్ణయాదవ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.



రొళ్లలో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ



అమరాపురంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

పావగడ: 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, తహసీల్దార్ తిప్పూరావ్ జా తీయ జెండాను ఆవిష్కరించి పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లోనూ స్వాతంత్ర వేడుకలనుఘనంగా జరుపుకున్నారు.



పావగడలో జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే తిమ్మరాయప్ప

గేట్ ఎదుట ఆర్టీసీ కార్మికుల నిరసన



నిరసన కార్యక్రమం చేపడుతున్న ఆర్టీసీ కార్మికులు

మడకశిర అర్బన్: సమస్యలు పరిష్కరించేంత వరకు డబుల్ డ్యూటీలను బాయ్‌కాట్‌చేస్తామని మడకశిర డిపో ఆర్టీసీ కార్మికులు పేర్కొన్నారు. మంగళవారం డిపో మేనేజరు నిరంకుశ దోరణిని నిరసిస్తూ డిపోగేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎంప్లాయిస్ యూనియన్, ఎన్ఎంయూ ఆధ్వర్యంలో సంయుక్తంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ల నాయకులు సిద్దగంగప్ప, రామాంజి, రామకృష్ణ, సుబ్బరాయుడు, రామకృష్ణలు మాట్లాడుతూ డిఎం నిరంకుశ దోణిని విడనాడాలన్నారు. కార్మికులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో డబుల్ డ్యూటీలను బాయ్‌కాట్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీవీ నరసింహులు, రఫిక్, కేటీస్వామి, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

సేవల్లో మేముసైతం భాగస్వాములవుతాం

మడకశిర అర్బన్: పోలీసు సేవలకు తమవంతుగా సహాయ సహకారాలు అందించి ప్రజలకు మరింత మెరుగైనే సేవలందించేందుకు మేముసైతం భాగస్వాములవుతామని యువత ముందుకొచ్చారు. సర్కిల్ పరిధిలో పోలీసు సిబ్బంది కొరత అధికంగా ఉండడంతో ప్రజలతో మమేకమై మరింత మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో పోలీసు సేవలో అనే కార్యక్రమం ద్వారా యువతను ఆహ్వానించినట్లు సీఐ శుభకుమార్ మంగళవారం తెలిపారు. ఈ విషయమై ఇటీవల డిగ్రీకళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో సమావేశాన్ని కూడా నిర్వహించారు. చదువుకుంటూ విరామ సమయంలో యువత సహాయ, సహకారాలు తీసుకొంటున్నట్లు తెలిపారు. సర్కిల్ పరి ధి లో 120 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 58 మంది మాత్రమే ఉంటున్నట్లు తెలిపారు. సిబ్బంది కొర తను అధిగమిం చేందుకు పోలీసుల తో పాటు యువత సహాయ, సహకారా లను ఉపయోగిం చుకుని రాత్రివేళల్లో గస్తీ నిర్వహిం చడం, ట్రాఫిక్ నియంత్రణ, పండుగ పబ్బాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవ లందించడం వంటి కార్యక్రమాలు చేప డుతున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐలు లింగన్న, ఖాజా హుస్సేన్, వెంకటస్వామి, యువ కులు తదితరులు పాల్గొన్నారు.



యువతతో సీఐ, ఎస్ఐలు

ఘనంగా గోపూజ



సోమందేపల్లి : యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత ఊరు లోని శ్రీకాలమ్మ దేవాలయంలో వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహానికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రమేష్‌యాదవ్, నర్సింహులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న ఎంపీ నిమ్మల

చంద్రన్న బీమా పంపిణీ చేసిన ఎంపీ

గోరంట్ల రూరల్ : మండలంలోని గౌనివారిపల్లికి చెందిన నర్సింహులుకు చంద్రన్న బీమా ద్వారా ఎంపీ నిమ్మలకిష్టప్ప మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. గౌనివారిపల్లి హరిజన నర్సింహప్ప ఇటీవల అనారోగ్యంతో మరణించగా ప్రభుత్వం తక్షణ సాయంగా బీమా ద్వారా రూ.5వేలు మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని మృతుని కుమారుడు నర్సింహులుకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుళ, టీడీపీ నాయకులు తిరుపాల్, రంగనాయకులు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి గాయాలు

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి గుట్టూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మక్కాజిపల్లికి చెందిన పవన్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మక్కా జిపల్లి నుంచి పవన్‌కుమార్ అనే విద్యార్థి సైకిల్‌లో పాఠశాలకు వెళ్తుండగా జాతీయ రహదారిపై ఒక్కసారిగా రావడంతో పెనుకొండ నుంచి అనంతపురం వైపు వెళ్తున్న గ్రానైట్ లోడ్‌తో ఉన్న టెంపో ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో పవన్‌కు తీవ్రగాయాలయ్యాయి. గుట్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించి ఉన్నత వైద్యం కోసం అనంతపురంకు తరలించినట్లు తెలిపారు. పవన్‌కుమార్ గుట్టూరు ఘనగిరి పాఠశాలలో 5వ తరగతి చదువుతుండేవాడని ప్రతిరోజూ గ్రామానికి బస్సు వస్తుండేదని అయితే మంగళవారం బస్సు రాకపోవడంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు పాఠశాలకు సైకిల్‌లో వెళ్లాడన్నారు.

వాడవాడలా ఘనంగా జెండా పండుగ



పెనుకొండ మదరసాలో జెండా వందనం



సోమందేపల్లిలో జెండా వందనం



భరతమాత వేషధారణలో విద్యార్థిని



ప్రసంగిస్తున్న ఎంపీ నిమ్మల కిష్టప్ప



జాతీయ జెండాకు పోలీసుల గౌరవ వందనం



రొద్దంలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎస్‌ఐ



గోరంట్ల రూరల్ : గోరంట్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మదాని డిఫెన్స్‌అకాడమి వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీ నిమ్మలకిష్టప్ప పతాకావిష్కరణ చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మసూద్‌వలి, మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, మార్కెట్‌యార్డ్ వద్ద డైరెక్టర్ నర్సింహులు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధులు అధికారులు నిర్వాహకులు త్రివర్ణ పతాకాలను ఎగరవేశారు. అదేవిధంగా గోరంట్లలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంపీ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పెనుకొండ : 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం ప్రగతి గ్లోబల్ జెన్ పాఠశాల చైర్మన్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ మం జుళ వాణి ఆధ్వర్యంలో విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దర్గా సర్కిల్‌లో విద్యార్థు లు ప్రదర్శించిన నృత్యాలు, పిరమిడ్‌లు ఇతర సాంస్కృతి క కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రామ్మూర్తి పతాకా విష్కరణ గావించి పోలీస్ వందనం స్వీకరించారు. మదర సాలలో న్యాయవాది ఆసిఫ్ పతాకావిష్కరణ గావించారు. స్థానిక సబ్‌కో ర్టులో సబ్‌జడ్జి డేవిడ్ పతాకా విష్కరణ చేశారు. పలు కార్యాలయాల్లో జండావందనం గావించారు.

పెనుకొండ రూరల్ : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు దేశ నాయకుల చిత్రపటాలు చేతబట్టి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఇస్లాపురం ప్రాథమిక పాఠశాలలో పాఠశాలలోని 70మందికి నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

సోమందేపల్లి: 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వెన్నెల జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయరామప్ప, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రసాద్, పంచాయతీ కా ర్యాలయంలో సర్పంచ్ డీసీ ఈశ్వరయ్య, మండలపరిషత్ కార్యాలయంలో ఎం పీపీ వరలక్ష్మీ, జెండాను ఎగరవేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పెనుకొండ టౌన్: ఇకనైనా మంచి మార్గంలో నడవండని స్థానిక సబ్‌జైల్‌లోని ఖైదీలతో ఫాస్టర్ సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లు పురస్కరించుకుని ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు.

- అటవీశాఖ ఆధ్వర్యంలో

అటవీశాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ఓ శ్యామ్యూల్, రేంజర్‌మురళీధర్, వీఆర్ఓ రామక్రిష్ణ, ఎస్‌బిఓ గంగాధర్ పాల్గొన్నారు.

రొద్దం : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కార్యాలయాల్లో జెండా పండగ జరుపుకున్నారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా జెండా పండుగ నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమాలు, దేశ నాయకుల వేషధారణలు, నృత్యాలు అలరించాయి. తురకలాపట్నం ఉన్నత పాఠశాలలో ఎస్‌ఐ మునీర్‌అహ్మద్ చేతుల మీదుగా విద్యార్థులకు క్రీడాదుస్తులు, 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు కిరణ్‌కుమార్, బాలాజీలకు నగదు బహుమతులు అందజేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని పతాకావిష్కరణ గావించి ప్రసంగించారు.

రైతు సమస్యలపై శ్రద్ధ లేదు

- సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్



సామమవేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రాంభూపాల్

పెనుకొండ : ప్రభుత్వానికి నంద్యాల ఉప ఎన్నికలపై ఉన్న శ్రద్ధ కరువుజిల్లా రైతు సమస్యలు పరిష్కరించడంలో లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పేర్కొన్నారు. మంగళవారం పెనుకొండకు వచ్చిన ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 8.10లక్షల ఎకరాలు సాగుభూమి ఉండగా వర్షాభావం కారణంగా 2.37లక్షలు మాత్రమే సాగుచేశారన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు సబ్సిడీ విత్తనాలు అందజేస్తామని ఇన్‌చార్జ్ మంత్రి ఉమామహే శ్వర్‌రావు పదే పదే పేర్కొంటున్నారు తప్పా ఇంతవరకు ఆచరణకు నోచుకోలేదన్నారు. ఈనెల 16నుంచి 24వరకు తాలూకా కేంద్రాల్లో సదస్సులు, 26నుంచి 29వరకు నియోజకవర్గాల్లో జీపుజాత, 31న తహసీల్దార్‌కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప, హరీష్, రమేష్, బూతప్ప, రవి, ఓబులేసు, ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రూ.5లక్షలతో ఆడిటోరియం ప్రారంభం

గోరంట్ల రూరల్ : పాలసముద్రం ఉన్నత పాఠశాలలో రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటైన ఆడిటోరియంను మంగళవారం ప్రారంభించారు. గూడూరు సత్యనారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థి వెంకటేశ్‌బాబు, బ్రమరాంబలు ఆడిటోరియం నిర్మించి ప్రారంభించారు. రూ.3లక్షలు వ్యయంతో వచ్చే యేడాది నాటికి గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని సత్యనారాయణ ప్రకటించారు. ఆడిటోరియం కోసం సౌండ్‌సిస్టం, ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేస్తామన్నారు.



ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న వెంకటేశ్‌బాబు

ఉత్తీర్ణలో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందించ డంతోపాటు అందుకు కృషిచేసిన హెచ్‌ఎం ఫణికుమార్‌తోపాటు ఉపాధ్యాయు లందరినీ ప్రత్యేకంగా వారు సన్మానిం చారు. వెంకటేశ్ బాబు 60వ జన్మదిన వేడు కలు షష్టిపూర్తి కా ర్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులతోపాటు హిందూపురం నాట్యమండలి వారిచే సాంస్కృతి కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. కార్యక్ర మంలో బాలరాజు, సోమలింగారెడ్డి, రామచం ద్రారెడ్డి, మనో హర్, స్వాడియోమూర్తి, తదిత రులు పూర్వ విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.







అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

19న సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

పుట్టపర్తిరూరల్: ప్రభుత్వం మంజూరు చేస్తున్న 2017 -18 సబ్సిడీ రుణాలకు లబ్ధిదారుల ఎంపికను ఈనెల 19న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ సుబహాన్ మంగళవా రం పేర్కొన్నారు. పెడబల్లి, వెంగళమ్మచె రువు, బ్రాహ్మణ పల్లి, బీడుపల్లికి చెందిన, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు శనివారం ఉదయం 10 గం ట లకు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు


జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ బెస్త చలపతి


పుట్టపర్తి రూరల్‌లో జెండా ఆవిష్కరణలో ఎంపీపీ రమాదేవి


జెండాను ఎగరవేస్తున్న ఎస్ఐ, ఎంఈఓ

పుట్టపర్తిలో: వాడవాడలా భారత స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను అధికారులు, అనధికారులు, ప్రజలు, విద్యార్థులు జరుపుకున్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం, యనమలపల్లి ఉన్నతపాఠశాలల్లో చైర్మన్ బెస్త చలపతి, పుడా కార్యాలయంలో చైర్మన్ కడియాల సుధాకర్, జానకిరామయ్య ఉన్నతపాఠశాలలో డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి, అర్బన్‌స్టేషన్‌లో సీఐ బాలసుబ్రహ్మ ణ్యంరెడ్డి, పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులు, సరస్వతి విద్యా మందిర్‌లో శ్రీనివాసులు జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో వేడుకలు జరిపారు. విద్యార్థులకు వైస్‌చైర్మన్ కడియాల రాము నోట్‌పుస్తకాలు, బహుమతులను ప్రదానం చేశారు.

అమడగూరు: మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాల యంలో ఎంపిపి వెంకటరమణమ్మ మువ్వ న్నెల జెండాను ఎగుర వేశారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు హాజరై వేడు కలు నిర్వహించారు.

నల్లమాడ: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్ హమీద్, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, హౌసింగ్ ఎఇ హరిప్రకాష్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గోపి, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేశారు.


నల్లమాడలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఓబుళదేవరచెరువు : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎల్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఇస్మాయిల్, ఎంపీడీఓ నాగరాజు, పశువైద్యశాలలో డా.శ్రీరాములునాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సత్యనారాయణ జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తెలుగు తల్లి, భారతమాత, వేషధారణలో జాతీయ జెండాను పట్టుకుని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

బుక్కపట్నంలో: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వి ద్యాసంస్థల్లో జాతీయజెండాను ఎగరవేశారు. విద్యార్థులు జాతీ యనాయకుల వేషాల్లో ర్యాలీలు చేపట్టారు.

పుట్టపర్తిరూరల్: స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని హోలీసిటీ చర్చిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం హోలీసిటీ చర్చిలో ప్రాతఃకాలం నుంచి ఉపవాసదీక్షలతో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను జరిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి హాజరయ్యారు.

విద్యార్థులకు నగదు బహుమతి


విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తూ..

ఓబుళదేవరచెరువు : గత యేడు పదవతరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి టాపర్‌గానిలిచిన గౌనిపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, తంగేకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులకు కానిస్టేబుళ్లు సురేష్, ప్రతాప్‌ల ఆధ్వర్యంలో ఎస్ఐ సత్యనారాయణ నగదు పంపిణీ చేశారు. గౌనిపల్లిలో పాఠశాలలో కానిస్టేబుల్ సురేష్ 5వేలు, రూ.3 వేలు, రూ.2 ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. తంగేకుంటలో కానిస్టేబుల్ ప్రతాప్ రూ.3 వేలు, రూ.2వేలు, రూ.వెయ్యి రూపాయలు చొప్పున పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతోపాటు పాఠశాల హెచ్ఎం వెంకటరమణనాయక్, సర్పంచ్ రంగారెడ్డి, శాం తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

320మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మండలంలోని తుమ్మలకుంటపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీ పాఠశాలల్లో చదువుతున్న 320మంది విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన మునీంద్రబాబు, నిర్మలా దంపతులు, ఉచితంగా ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, ఎంపీటీసీ శంకర్‌నాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న మునీంద్రబాబు దంపతులు

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పుట్టపర్తి: కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. మంగళవారం ఉదయం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గోకులంలో యాద వుల ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. మొదట రామాల యంలో పూజలు చేశారు. ఉట్టిని ఏర్పాటు చేసి యువత పోటీ పడి ఉట్టిని కొట్టారు. అనంతరం శ్రీకృష్ణుడి పల్లకీని తయారు చే సి పూజలు చేశారు. పల్లకీని ఊరేగించారు. ఈ సందర్భంగా చిన్న కృష్ణుడి వేషధారణలో బాలబాలికలు కనువిందు చేశారు.


బుక్కపట్నంలో కృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

ఉత్సవ విగ్రహ ఊరేగింపు

బుక్కపట్నం: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో మంగళవారం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని భక్తులు ఘనంగా ఊరేగించారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని భక్తులు కృష్ణాల యంలో ప్రత్యేక పూజలు చేసి ఉత్సవ విగ్రహాన్ని గ్రామమంతా ఊరేగించారు. గ్రామపెద్దలు అన్నదానం ఏర్పాటు చేశారు. సర్పంచ్ నారాయణస్వామి, అప్పస్వామి, గంగాధర్, నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, రెడ్డప్ప, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్నబీమా పంపిణీ



కొత్తచెరువు: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ మారుతి (35) కుటుంబానికి చంద్రన్న బీమా వర్తిస్తుందని ఏపీఎం సూర్యనా రాయణ తెలిపారు. మండలంలోని కొడపగానిపల్లికి చెందిన డ్రైవర్ మారుతి నాలుగురోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఆయన పేరుపై చంద్రన్న బీమా ఆ కుటుంబానికి వర్తి స్తుందన్నారు. దీంతో తక్షణ సాయంగా రూ.5 వేల నగదును మారుతి తల్లికి మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ వసంత కుమార్, సర్పంచ్ అలివేలమ్మ, మార్కె ట్‌యార్డ్ డైరెక్టర్ శివ, వెలుగు సీసీ చెన్నకేశవులు, టీడీపీ నాయకులు శ్రీరా ములు, ఓబుళపతి పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

బుక్కపట్నం: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం అగ్రహారం గ్రా మంలో ఎస్ఐ పర్యటించి రోడ్డు నియమా లను తప్పనిసరిగా పాటించాలని ఆటోడ్రైవ ర్లకు సూచనలిచ్చారు. రాత్రి చంద్రాయుని పల్లి గ్రామంలో పల్లెనిద్ర చేపట్టారు. ప్రజలతో సమావేశమై ఎస్ఐ మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, బెల్టు షాపులను నిర్వహించరాద న్నారు. ఇందుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ గోవిందప్ప, పోలీసులు ప్రసాద్, షాషావలి, నరేశ్, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

నల్లమాడ : అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు గ్రామీణ తపాలా ఉద్యోగులు నేటినుండి సమ్మె చేపట్టను న్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఎఐజిడిఎస్‌యు పిలుపు మేరకు సమ్మె చేపట్టినట్లు సంఘం నాయకులు ఓబులేసు, జయరా మిరెడ్డి, జనార్ధన్, శంకరయ్య, శంకర్‌నాయక్, మురళినాయక్, బాబ్జాన్, నారాయణనాయక్, కుళ్ళాయప్పలు తెలిపారు.

నేడు విద్యుత్ కోత

పుట్టపర్తి: నగరపంచాయతీ పరిధిలోని సత్యసాయి విద్యాసంస్థలు, ప్రశాంతి మందిరం, చిత్రావతి రోడ్డు ప్రాంతంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి 11 వరకు విద్యుత్‌కోత ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ కాళిదాసు పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

నల్లమాడ : గ్రామాల్లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే మాజీ మంత్రి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి మండల కన్వీనర్ మైలే శివశంకర్ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ పట్టణఅధ్యక్షుడు మైలే రామచంద్ర నివాసం లో మండల టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వ హించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కేశవరెడ్డి, సలాంఖాన్, వెంకటేష్, హరిక్రిష్ణ, అబ్బాస్‌ఖాన్, అగిశం ప్రతాప్, అన్నం లక్ష్మీనారాయణ, పాపారాయుడు పాల్గొన్నారు

గుండెపోటుతో టీడీపీ నాయకుడి మృతి

ఓబుళదేవరచెరువు: మండలంలోని కొండకమర్లకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు (56) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఉన్నపళంగా గుండెనొప్పి రావడంతో వైద్య చికిత్స కోసం తరలి స్తుం డగా మృతిచెందినట్లు బంధువులు తెలి పారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి

పుట్టపర్తి: స్థానిక ప్రశాంతి నిలయంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యసాయి విద్యార్థులు మంగళవారం గోకులానికి వెళ్లి గోవులు, నెమలి, జింకపిల్లలను సాయికుల్వంత్‌కు తీసుకువచ్చారు. అక్కడ వాటిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్‌జే.రత్నాకర్, నాగానందం, ప్రసాదరావు వాటికి పాలు, ఫలహారాలు అందించారు. అనంతరం సత్యసాయి విద్యార్థులు నాదస్వరం, వేదపఠనంతో కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభించారు. గంటపాటు భక్తిపాటలు ఆలపించారు. ట్రస్టు సభ్యులు పీకేకే.భగవత్, వైస్ చాన్సలర్ కేబీఆర్.వర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.


నాదస్వర విన్యాసం చేస్తున్న విద్యార్థులు

వేరుశనగ కళ కళ

రాప్తాడు: మండలంలో వర్షాభావంతో ఎండుముఖం పట్టిన వేరుశనగ పంట మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి పచ్చదనాన్ని సంతరించుకుని కళకళలాడుతోంది. కొందత ఆశతో కొందరు రైతులు జూన్, జూలైలో కురిసిన వర్షాలకు వేరుశనగ విత్తారు. ఆ తర్వాత వర్షం రాకపోవడంతో వేరుశనగ వాడుముఖం పట్టింది. రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితుల్లో వర్షం రావడంతో వేరుశనగ కోలుకుంది. మండల వ్యాప్తంగా 18 వేల హెక్టార్లకు గానూ 7 వేల హెక్టార్లు మాత్రమే వేరుశనగ సాగైంది. ప్రస్తుతం పదును వర్షం రావడంతో వేరుశనగ సాగుకు సమయం కాదని, అంతరపంటలు సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో వర్షం రైతుల్లో ఊరటనిచ్చింది.

వాడవాడలా జెండా పండుగ

రాప్తాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దగ్గుపాటి ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ ఆకుల వెంకటరాముడు, టీడీపీ మండల కన్వీనర్ నారాయణ స్వామి, మండల విద్యాధికారి మల్లికార్జున, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగభూషణం, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ధరణిబాబు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి అనిత, వసతి గృహంలో వార్డెన్ మారుతిప్రసాద్, కార్యాలయంలో మాజీ మండల కన్వీనర్ నారాయణ, బండమీదపల్లి, హంపాపురం, మరూరు, ఉన్నత పాఠశాలల్లో సర్పంచ్‌లు శ్రీనివాసులు, గోపాల్, వెంకటేశులు జెండా ఎగురవేశారు. క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ అవార్డు గ్రహీత విద్యుత్‌శాఖ ఏఈ నారాయణస్వామిని ఆశాఖ సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సబ్‌ఇంజినీర్ నాగభూషణం, లైన్ ఇన్‌స్పెక్టర్లు ప్రకాశ్, దుబ్బ నాయక్, లైన్‌మెన్‌లు గోవిందు, శివకుమార్, జనార్ధన్, వన్నూరప్ప, జూనియర్ లైన్‌మెన్ రాజశేఖర్, సిబ్బంది రమేష్, ముత్యాలు, కిరణ్, యాదవ్, మల్లేష్, రామాంజి పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ ఆదినారాయణ, జడ్పీటీసీ కుళ్ళాయప్ప, ఎంపీపీ మారెక్క, వైస్ ఎంపీపీ ప్రతాప్, ఏఓ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వడ్డుపల్లిలో సర్పంచ్ నారాయణస్వామి, పీ సిద్దరాంపురంలో సర్పంచ్ లక్ష్మి, ఆత్మకూరులో సర్పంచ్ పార్వతమ్మ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం మండలంలో జాతీయ పతాకం రెపరెపలాడింది. మన్నీల, పాపంపేట ప్రభుత్వ పాఠశాలల్లో జడ్పీటీసీ వేణుగోపాల్ జెండా ఆవిష్కరించారు. పిల్లలకు నోట్‌పుస్తకాలు అందజేశారు. టీడీపీ నాయకులు చంటి, హెచ్‌ఎం స్నేహలత, సర్పంచ్ ఆదిశేషు, నాయకులు చల్లానాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాధవి పతాకాన్ని ఆవిష్కరించారు. టీడీపీ నాయకులు రవి, ఎంపీడీఓ ఓబుళమ్మ, ఈఓఆర్డీ లక్ష్మినరసింహ పాల్గొన్నారు. రాచానపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎంపీటీసీ రమణారెడ్డి జెండా ఆవిష్కరించారు. పిల్లలకు పెన్నులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ సూర్యనారాయణరెడ్డి, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు. నందమూరినగర్, సీపీఎన్‌పురం, ప్రభుత్వ పాఠశాలల్లో కక్కలపల్లి కాలనీ సర్పంచ్ సునీలమ్మ జెండా ఆవిష్కరించారు.

కనగానపల్లి: స్థానిక మండల పరిషత్, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో ఎంపీపీ సరిపూటి పద్మగీత,ఎస్‌ఐ రామారావు, ఎంఈఓ అరుణమ్మ, దాదులూరు, కనగానపల్లి, ముక్తాపురం, ముత్తవకుంట్ల, శివపురం పాఠశాలల్లో సర్పంచ్‌లు రామసుబ్బయ్య, బాలయ్య, సూర్యశేఖర్‌రెడ్డి, పతకమూరి ఆంజనేయులు, ఎంపీటీసీ జోగి అంజినప్ప జెండా ఎగరవేసి విద్యార్థులకు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ప్రజాప్రతినిధులు ముకుందనాయుడు, దబ్బర చలపతి, మాదినేని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లిలో: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రామాంజినేయులు, పోలీస్‌స్టేషన్‌లో రామగిరి సీఐ యుగంధర్, ఎస్‌ఐ మహ్మద్‌రఫీ, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అన్ని పంచాయతీ కేంద్రాల్లో సర్పంచ్‌లు జెండా వందనం చేశారు. కేజీబీవీలో హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని పేద బాలికలు 20 మందికి ట్రంక్‌లు, నోట్‌పుస్తకాలు అందజేశారు. సీకే పల్లి ఉన్నతపాఠశాలలో బీవీఆర్ శ్రీనివాసులు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. విద్యార్థిని తన్మయి తనకు వచ్చిన రూ.6 వేలను పాఠశాల అభివృద్ధికే వితరణ చేసింది.


రాప్తాడు పతాకావిష్కరణలో ఎంపీపీ, అధికారులు


పుస్తకాలు అందజేస్తున్న జడ్పీటీసీ

బస్టాండ్ స్టేషన్ మేనేజర్‌గా కేవీన్ మూర్తి

అనంతపురం సప్తగిరిసర్కిల్ : అనంతపురం ఆర్టీసీ బస్టాండు స్టేషన్ మేనేజర్(ఎస్‌ఎం)గా కెవిన్ మూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తాడిపత్రి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఎస్‌ఎంగా పనిచేస్తున్న మాదన్న తాడిపత్రికి బదిలీ అయ్యారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : మేయర్

అనంతపురం స్పోర్ట్స్ : క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మేయర్ మదమంచి స్వరూప పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అశోక్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూడో, బాక్సింగ్ అకాడమీలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ మూర్తి, శాప్ ఓఎస్డీ నాగరాజు, ఒలంపిక్ రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం, డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్, బాక్సింగ్, జూడో మహేష్‌కుమార్, బాబు, అకాడమీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

19న శనిత్రయోదశి పూజలు

అనంతపురం టౌన్ : హెచ్చెల్సీ కాలనీ చాముండేశ్వరి దేవాలయంలో ఈనెల 19న శనిత్రయోదశి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకురాలు లక్ష్మీదేవి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం నుంచి శనేశ్వరుడికి ప్రత్యేక అలంకరణ, పూజలు చేస్తామన్నారు.

రూ. 36.72 కోట్ల పనులకు టెండర్లు

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రూ.36.72 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచినట్లు మంగళవారం ఈఈ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. అమృత్ స్కీం కింద ఈ పనులు చేపట్టనున్నామన్నారు. నగరంలోని మరువ వంకకు ప్రహరీ గోడ, స్లాబ్ నిర్మాణం పనుల కోసం రూ. 21.37 కోట్లతో టెండర్లు పిలిచామన్నారు. నీటి సరఫరా అభివృద్ధి, ఫిల్టరేషన్ ప్లాంట్, గ్రావిటీ మెయిన్ అభివృద్ధికి మరో రూ. 15.35 కోట్లతో టెండర్లు పిలిచామన్నారు.

తపాలా ఉద్యోగుల చర్చలు విఫలం
నేటి నుంచి సమ్మెబాట

అనంతపురం సెంట్రల్ : గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 16 నుంచి సమ్మెకు పిలుపునిచ్చారు. ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు విఫలం కావడంతో బుధవారం నుంచి సమ్మెకు దిగుతున్నట్లు యూనియన్ నాయకులు చంద్రమోహన్, క్రిష్టయ్య యాదవ్ తెలిపారు. జీడీఎస్(గ్రామీణ డాక్ సేవక్)లందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి : ఎస్‌ఐ

రాప్తాడు: వినాయక చవితి పండుగకు గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్‌ఐ ధరణిబాబు తెలిపారు. గ్రామాల్లో గొడవలు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలన్నారు.

కార్మిక వర్గానికి విప్లవాత్మక సహకారం అవసరం

అనంతపురం సెంట్రల్ : కార్మిక వర్గానికి విప్లవాత్మకమైన సహకారం అవసరమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం ఏఐటీయూసీ రాయలసీమ ప్రాంతీయ శిక్షణ తరగతులలో 3వ రోజు ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబిలేసు, ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరై మాట్లాడారు. కార్మిక సమస్యలు పరిష్కారం కావాలన్నారు. భారత కమ్యూనిష్టు పార్టీ రాజకీయ విధానం కార్మికవర్గ రాజ్యాస్థాపనకు అనుకూలంగా ఉన్నందున ఆ పార్టీ లక్ష్యసాధన కోసం కలిసి పోరాటాలు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారా దోపిడీ వ్యవస్థ నిజస్వరూపం కార్మిక వర్గానికి తెలియజేయడానికి ఏఐటీయూసీ కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ కార్మికవర్గాలు నిరంతర పోరాటం చేస్తున్నా ప్రభుత్వాల నుంచి స్పందన లేదన్నారు. విధుల్లో జరుగుతున్న కార్మిక ఉద్యమాలను శాసనమండలి వేదికపైన కార్మికుల సమస్యలను ప్రతిధ్వనింపచేసేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అయినప్పటికీ ఉపాధ్యాయ సమస్యలతో పాటు కార్మిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాధాకృష్ణమూర్తి, రవీంద్రనాథ్, మనోహర్ మాణిక్యం, రాజారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఓబులేసు

శిశువులకు దుస్తుల పంపిణీ

అనంతపురం వైద్యం : శ్రీకృష్ణాష్టమి జయంతిని పురస్కరించుకుని మంగళవారం సాయిసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సర్వజనాస్పత్రిలో కృష్ణాష్టమి రోజున జన్మించిన శిశువులకు ఉచితంగా దుస్తులు అందజేసే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిసంస్థ నిర్వాహకుడు విజయసాయికుమార్ మాట్లాడుతూ కృష్ణాష్టమి రోజున జన్మించిన శిశువులకు మగ శిశువులకు శ్రీకృష్ణుడు, ఆడ శిశువులకు గోపికలుగా భావించి హిందూపురం దీప్తి, కాస్మాల తల్లిదండ్రులైన అమేషశ్రీ, రంఘనాథల ఆర్థిక సాయంతో శిశువులకు దుస్తులు అందజేశామన్నారు. కార్యక్రమంలో సాయిసంస్థ సభ్యులు పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

డీఈ సంపత్‌కుమార్‌కు ఉత్తమ సేవా అవార్డు

అనంతపురం సప్తగిరిసర్కిల్ : విద్యుత్‌శాఖ ట్రాన్స్‌ఫార్మర్స్ డివిజనల్ ఇంజనీర్ సంపత్‌కుమార్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతి ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో సీఎండీ హెచ్‌వై దొర చేతులమీదుగా అందుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ మంజూరు, వినియోగదారులకు మెరుగైన సేవలందించినందుకు గానూ సంస్థ ఈ అవార్డును ఆయనకు ఇచ్చింది.


అవార్డు అందుకుంటున్న సంపత్‌కుమార్

వైభవంగా కృష్ణాష్టమి

కనగానపల్లి: మండలంలోని బానుకోట గ్రామంలో యాదవ కులస్థులు శ్రీకృష్ణాష్టమి వేడుకలను మంగళవారం జరుపుకున్నారు. యాదవవీధిలో ప్రత్యేక మంటపంలో కృష్ణుడి ప్రతిమను ఉంచి విశేష పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ప్రతిమను ఊరేగించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

చెన్నేకొత్తపల్లిలో: శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీ ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో సీకే పల్లిలో మంగళవారం శ్రీకృష్ణుడి ప్రతిమను వైభవంగా ఊరేగించారు. చెక్కభజన, కీలుగుర్రాల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహిళలకు భద్రత కల్పించడంలో విఫలం

అనంతపురం సెంట్రల్ : మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని మహిళా సమాఖ్య నాయకురాళ్లు విమర్శించారు. మంగళవారం స్థానికంగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు దాటినా మహిళలకు సమాజంలో భద్రత, స్వేచ్ఛ, రిజర్వేషన్, నిర్ణయాధికారంలో భాగస్వామ్యులను చేయడంలో ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకురాళ్లు వరలక్ష్మి, పద్మావతి, చిరంజీవమ్మ, ఆమని, ఆశాబీ, ఖుర్షిదా, కుళ్లాయమ్మ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం సెంట్రల్ : నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య జిల్లా కన్వీనర్ బాలయ్య విమర్శించారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సమాఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నాయీబ్రాహ్మణులు ఎన్నో ఏళ్లుగా కులవృత్తులనే నమ్ముకుని జీవిస్తున్నారన్నారు. చాలీచాలని సంపాదనతో కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు. ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి బ్యాంకు లింకేజీ లేకుండా విరివిగా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గోవిందరాజులు, కొల్లప్ప, నారప్ప, నాగరాజు, రామాంజనేయులు, రామప్ప, రమణ, రంగప్పలు పాల్గొన్నారు.

యోగాలో సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా యోగా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన యోగా ప్రదర్శన పోటీల్లో అనంతపురం సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు యోగా ప్రదర్శన పోటీలకు హాజరయ్యారు. ఇందులో సెయింట్ థామస్ పాఠశాలకు చెందిన ప్రేమ్‌కుమార్ అనే విద్యార్థికి స్వర్ణ పతకం వరించింది. మరో విద్యార్థి శ్యామ్‌కుమార్‌కు కాంస్య పతకం దక్కింది. పతకాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ వీవీ వందన, ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్, వెంకటరెడ్డి అభినందించారు.

పోలీసుల అదుపులో మట్కాబీటరు

యల్లనూరు : మండలంలోని చింతకాయమంద గ్రామానికి చెందిన మట్కాబీటరును సోమవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అతనివద్దనుంచి సుమారు రూ.70వేలకు పైగా మట్కాపట్టీలతో పాటు రూ.30వేల నగదును కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇతని ద్వారా మరింత సమాచారాన్ని రాబట్టడానికి ఎస్ఐ శ్రీనివాసులు విచారిస్తున్నట్లు తెలిసింది. మట్కాపట్టీలు ఎక్కడికి పంపిస్తున్నారు అనే విషయంపై ఆరాతీస్తున్నారు.

మానవ వనరులను సమృద్ధిగా వినియోగించుకోవాలి

స్వాతంత్ర్య వేడుకల్లో విప్ యామినీబాల

బుక్కరాయసముద్రం: యువశక్తి, మానవ వనరులను సమృద్ధిగా వినియోగించుకుంటే నవ్యాంధ్ర అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని విప్ యామినీబాల పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకుల్లో విప్ యామినీబాల, జడ్పీటీసీ రామలింగారెడ్డి పాల్గొని జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ ఉపాధ్యక్షుడు లోకనాథ్‌రెడ్డి విద్యార్థులకు పుస్తకాలు, ఫైల్స్‌ను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. వాటిని విప్, జడ్పీటీసీ విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ వారు పదోతరగతిలో టాపర్స్‌కు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ అశోక్‌కూమార్, సర్పంచ్ సాకేరమాదేవి, ఎంపీటీసీ డీజిల్ నాగరాజు, స్కూల్‌కమిటీ చైర్మన్ రంగా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో..స్వాతంత్ర్యదిన వేడుకులను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, బుక్కరాయసము ద్రం గ్రామసచివాలయం వద్ద జడ్పీటీసీ రామలింగారెడ్డి, సర్పంచ్ సాకే రమాదేవి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్‌కూమార్, కేజీబీవీ ఎస్ఓ నాగసత్య, టీడీపీ నేత పొడరాళ్ల రవీంద్రా, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సాకే లక్ష్మిదేవి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామక్రిష్ణయ్య జాతీయ పతాకం ఎగరవేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సుధాకర్ యాదవ్, బుక్కరాయసముద్రం పీహెస్‌సీలో వైద్యాధికారి దయాకర్, ఎం ఈఓ కార్యాలయంలో గురుప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేశారు.. సిద్దరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు పసుపుల హనుమంతురెడ్డి విద్యార్థులకు బాక్స్‌లు, పెన్నులు. పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కేకే ఆగ్రహారం గ్రామంలోని సంజీపురం గ్రామంలో కో రమాండల్ ఇంటర్‌నేషనల్ సిమెంట్ కంపెనీ వారు పిల్లలుకు బహుమతులతో పాటు పుస్తకాలను, పెన్నులు పంపిణీ చేశారు. జంతులూరు గ్రామంలో స ర్పంచ్ రామానాయుడు పుస్తకాలను, పలకలు పంపిణీ చేశారు.

శింగనమల: స్వాతంత్ర్యం ఎందరో మహానీయులు త్యాగఫలితమని జడ్పీటీసీ అమ్మలదిన్నె శాలిని తెలిపారు. స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా శింగనమల జి ల్లాపరిషత్, సోదనపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలకు ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ హాజరై విద్యార్థుల దశనుంచి మనం ఏ విధంగా స్వాతంత్ర్యం వచ్చిన విధానాలు, పోరాటాలు ప్రతి రోజూ పాఠశాలలో నెమరువేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమ్మలదిన్నె చితంబరదొర, ఎంపీటీసీ రాజేశ్వరి, సర్పంచ్ రమాదేవి, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శింగనమల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి నాగేంద్ర, ఎంపీడీఓ కార్యాలయంలో జడ్పీటీసీ శాలిని, ఎంపీడీఓ జయరాములు, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ వనజ అక్కమ్మ, పోలీస్ స్టేషన్‌లో సీఐ జగన్నాథ్‌రెడ్డి, గ్రంథాలయంలో జడ్పీటీసీ, సర్పంచ్ రమాదేవి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమాదేవి జెండా ఆవిష్క రించారు.

గార్లదిన్నె: ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, జడ్పీటీసీ సభ్యురాల విశాలాక్షి తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు జడ్పీటీసీ బహుమతులను అందజేశారు.

పంచాయతీలలో: మండలంలోని గార్లదిన్నె, కల్లూరు, ఇల్లూరు, కొప్పలకొండ, ముంటిమడుగు, మర్తాడు, కోటంక, బూదేడు, కృష్ణాపురం, కమలాపురం, కేశవాపురం తదితర గ్రామాల్లోని పంచాయితీల్లో సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ నాయుడు, సర్పంచులు గట్టుఉషారాణి, వడ్ల సుంకమ్మ, సరస్వతి, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో: స్వాతంత్ర్య దిన వేడుకలను పుష్కరించుకుని గార్లదిన్నె బస్టాండ్ సర్కిల్లో ఆర్యవైశ్య వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు రత్నమయ్య పాల్గొన్నారు.

పయ్యావుల సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ: స్వాతంత్ర్య దిన వేడుకలు సందర్భంగా మండలంలోని కమలాపురం, కొట్టాలపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో పిల్లలకు పయ్యావుల సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు 60 పిల్లలకు దాదాపు 250 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నల్లప్ప, సీపీఐ జిల్లా సభ్యుడు ప్రసాద్ పాల్గొన్నారు.

యల్లనూరు : మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు జెండాను ఎగురవేశా రు. ఎంపీడీఓ కార్యాలయంలో సూపరిండెంట్ హనుమంత రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు, ఎమ్మార్సీలో ఎంఈఓ చంద్రశేఖర్ జెండాను ఎగురవేశారు.

బహుమతుల ప్రదానం

స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా మంగళవారం వెన్నపూసపల్లిలో జరిగిన కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ భోగతి నారాయణరెడ్డి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. 2016-17సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బ్రాహ్మణికి రూ.15వేల నగదును అందచేశారు. యల్లనూరులో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్ ఐ శ్రీనివాసులు బహుమతులు అందజేశారు.

పుట్లూరు : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల గురించి తహసీల్దార్ పుల్లన్న వివరించారు. ఆదర్శ పాఠశాలలో అత్యంత ప్రతి భ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ లా వణ్య బహుమతులను అందజేశారు.

పుస్తకాలు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు: మండలంలోని చింతకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం పూర్వవిద్యార్థులు సందీప్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

నార్పల: మండల కేంద్రమైన నార్పలలో మంగళవారం ఘనంగా జెండా పండుగ వేడుకలు నిర్వహించారు. నార్పలలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరణ చేశారు. అలాగే నార్పల బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో టాఫర్స్‌గా నిలిచిన వారికి రూ.5 వేల నగదును వెంకట్ పౌండేషన్ చైర్మన్ ఆలం వెంకటనరసానాయుడు ఉపాధ్యాయులు అందజేశారు. బొందలవాడలోని ప్రాథమిక పాఠశాలలో దాత వెంకటనాయుడు 10 వేల విలువ చేసే పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పలు పాఠశాలల్లో ఎంపీపీ ఆకుల అరుణ, జడ్పీటీసీ ఆలం శిరీషా, సర్పంచ్ ఆకుల నాగలలిత, బొందలవాడ సర్పంచ్ ఆలం రమణ జెండాను ఆవిష్కరించారు.


జెండాను ఎగురవేస్తున్న విప్ యామినీబాల


పుస్తకాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్


విద్యార్థులకు ఫైల్స్ పంపిణీ చేస్తున్న విప్


జెండా వందనం చేస్తున్న జడ్పీటీసీ విశాలాక్షి


బహుమతులను అందజేస్తున్న బోగాతి


జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్


నగదును అందజేస్తున్న ఆలం వెంకటనరసానాయుడు


శింగనమలలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్

బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్‌గా మారెన్న

గార్లదిన్నె: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిలర్‌గా పెనకచెర్లకు చెందిన మారెన్నను ఎంపిక చేసినట్లు మంగళవారం మారెన్న తెలిపారు. ఈ సందర్భంగా మారెన్న మాట్లాడుతూ... భారతీయ జనతాపార్టీలో గత కొంతకాలంగా వివిధ పదవులలో పనిచేశానన్నారు. పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కౌన్సి ల్ మెంబర్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమపై ఎంతో నమ్మకం ఉంచి తనకు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నియమించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ని త్యం పార్టీ కోసం కృషి చేస్తానన్నారు. అదే విధంగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

వాహనచోదకులకు పోలీసులు వినూత్న కౌన్సిలింగ్

బుక్కరాయసముద్రం: హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి బుక్కరాయసముద్రం ఎస్ఐ సుధాకర యాదవ్ వినూత్నంగా కౌన్సిలింగ్ చేపట్టారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేని వారిని నిలిపి స్థానిక పోలీసు స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆదివారం 200 మంది, సోమవారం 100 మందికి హెల్మెట్ ధరించక పోతే ఏలాంటి ప్రమాదాలు, అనర్థాలను ఎదుర్కొంటారని రెండు గంటలు పాటు స్టేషన్‌లో నిలబెట్టి అవగాహన కల్పించారు. వీటితో పాటు బుక్కరాయసముద్రం పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాలను హెల్మెట్ లేక పోవడం వలన ఎంత మంది మృతి చెందారని వీడియోల ద్వారా చూపించడం జరిగింది. ప్రతి ఒక్క ద్వీచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకుని ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.

గార్లదిన్నె: రోడ్లపై ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించేటప్పుడు వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా వాడాలని ఎస్ఐ ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మర్తాడు, కల్లూరు, గార్లదిన్నె గ్రామాల వద్ద ఎస్ఐ వాహనదారులకు రోడ్డుప్రమదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులు సీటుబెల్టు, హెల్మెంట్‌లు వాడాలన్నారు. అదే విదంగా రహదారులపై ఏర్పాటు చేసిన ప్రమాద సూచికలను గమనించాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నార్పల: మండలంలోని హెచ్ సోదనపల్లి గ్రామంలో మంగళవారం లక్ష్మన్నకు చెందిన ఇల్లు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమయ్యింది. వివరాల్లోకి వెళితే.... లక్ష్మన్న ఇంటిలో విద్యుత్ మీటర్ షార్ట్‌సర్క్యూట్ అయ్యి ఒక్కసారిగా నిప్పులు చెలరేగి దస్తుల మీద పడ్డాయి. దీంతో మంటలు చెలరేగి ఇళ్లంతా మంటలు వ్యాపించడంతో లక్ష్మన్న అతడి కుటుంబ సభ్యులు ఇంటినుంచి పరులు తీశారు. వెంటనే స్థానికులతో కలిసి ఆర్పిన అప్పటికే జరగాల్సిన నష్ట జరిగిపోయింది. ఇంటిలోని ప్రిడ్జ్, దుస్తులు, మంచం తదితర వస్తువులన్నీ కాలిపోయి, సుమారు లక్ష రూపాయలకు పైగానష్టం వాటిల్లిందని వాపోయారు.

సీపీఐ నాయకుడు నారాయణస్వామికి ఘననివాళి

యాడికి : నారాయణస్వామికి సీపీఐ నాయకులు ఘన నివాళులర్పించారు. మంగళవారం ఆయన 23వ వర్ధంతి సందర్భంగా సీపీఐ నాయకులు ఆయన స్మారకస్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణస్వామి పేదలు, చేనేతకార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఎం తో కృషిచేశారన్నారు. నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇప్పించారన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు వీకే విశ్వనాథ్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి వెంకటేష్, సూర్యనారాయ ణ, సూరప్ప, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నవభారత నిర్మాణం కోసం కృషిచేయాలి

తాడిపత్రి : నవభారత నిర్మాణం కోసం ప్రతిఒక్కరు శక్తివంచన లేకుండా కృషిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, వైస్‌చైర్మన్ జిలాన్‌బాషాలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జెండాను ఎ గురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ము న్సిపల్ వైస్‌చైర్మన్‌తో పాటు ఆమె మాట్లాడుతూ నవభారత నిర్మాణాన్ని నిర్మించే బాధ్యత యువకులపై ఉందన్నారు. అంతకుమునుపు గాంధీ చిత్రపటానికి చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లతో పాటు కమిషనర్ శివరామక్రిష్ణ, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు.

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి బుజ్జప్ప ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం సీనియర్ న్యాయవాదులను, రమణ మహర్షి ఆశ్రమ నిర్వాహకులు వీవీ బ్రహ్మం తదితరులను శాలువాకప్పి సన్మానించారు. డీయస్పీ కార్యాలయంలో డీయస్పీ చిదానందరెడ్డి జెండాను ఎగురవేశారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేసి మిఠాయిలు పంచుకున్నారు. సీటీఓ కార్యాలయంలో సీటీఓ సోనియాతార జెండాను ఎగురవేశారు. ఆర్టీఓ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శివప్రసాద్, కరుణసాగర్‌రెడ్డిలు జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీచేశారు. ఫైర్‌స్టేషన్‌లో ఫైర్ ఎస్‌ఐ రామాంజినేయులు జాతీయజెండాను ఆవిష్కరించారు. వీటితోపాటు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, మైనింగ్ కార్యాలయం, ఎక్సైజ్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, ఐసీడీయస్, ఆర్టీసీ బస్టాండు తదితర కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైసీపీ కార్యాలయంలో వైసీపీ రాష్ట్రనాయకులు రమేష్‌రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు గయాజ్‌బాషా(మున్నా)లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆంజనేయులు, మద్దిలేటయ్యలు, వాసవిక్లబ్ సభ్యులు వెంకటసుబ్బయ్య, హరిక్రిష్ణ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు ఆంజనేయులుతో పాటు సభ్యులు రంగనాథరెడ్డి, రాంబాబు తదితరులు జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు.

రోగులకు బ్రెడ్డు పంపిణీ

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మైనార్టీ నాయకుడు షె క్షావలి ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డుచైర్మన్ వేలూరి రాజశేఖర్‌నాయుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్‌బాషాలు రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి షెక్షావలి, అంజద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో... పట్టణంలోని ప్రకాశం హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్, ఎస్ఎస్ఎస్ఆర్ఎం, నందలపాడు హైస్కూల్, పాతకోట, అంబేద్కర్‌నగర్ తదితర ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలలైన సాయివిజేత, పద్మవాణి, శ్రీవాణి, మౌర్య, అరవింద స్కూల్, శ్రీచైతన్య, నారాయణ, రవీంద్రభారతి, సూర్య తదితర పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. చిన్నారుల చేత దేశనాయకుల వేషధారణలు వేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

స్వాతంత్ర్య వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి

తాడిపత్రిరూరల్ : మండలవ్యాప్తంగా మంగళవారం 71వ స్వాతంత్ర్య దిన వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులోభాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యల్లమ్మ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ చలపతి జెండాను ఆ విష్కరించారు. అలాగే రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర, ప్రభుత్వ డిగ్రీ కళాశా ల లో



జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రిన్సిపల్ నారాయణస్వామి, చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వేముల సత్యనారాయణ జెండాలను ఆవిష్కరించారు.

పలు గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో.. మండలంలోని వెలమకూరు, చిన్నపొలమడ తదిత ర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సర్పంచ్ నాగలింగేశ్వరరెడ్డి, రవిమోహన్ జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో.. మండలంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవా రం 71వ స్వాతంత్ర్య దిన వేడుకలను సెక్రెటరీ సురే ష్‌రెడ్డి ఆ ధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి, ప్రిన్సిప్ శేషప్ప, అకడమిక్ డైరెక్టర్ నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పోలీస్‌స్టేషన్‌లలో మంగళవారం వైద్యాధికారి విష్ణుమూర్తి, ఎస్‌ఐ శ్రీహర్షల ఆధ్వర్యంలో జెం డాను ఆవిష్కరించారు. అనంతరం వారు స్వాతం త్ర్య సమరయోధుల గురించి కొనియాడారు.

అమ్మళ్లదిన్నె పాఠశాలలో: మండలంలోని అమ్మళ్లదిన్నె ప్రభుత్వ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దిన్సోతవ కార్యక్రమాలు వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చెట్ల నరికివేత వల్ల కలుగు నష్టాల గురించి కళ్లకు కట్టినట్లు విద్యార్థులు నృత్యరూపకంలో వివరించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ జిలాన్‌బాషా, మార్కెట్‌యార్డుచైర్మన్ వేలూరి రాజశేఖర్‌నాయుడు, టీడీపీ నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

యాడికి: మండలవ్యాప్తంగా మంగళవారం ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ రంగయ్య, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అనూరాధ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కత్తిశ్రీనివాసులు జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్యం పోరాడిన మహనీయుల త్యాగాల గురించి వివరించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జ్యోతీశ్వర్‌కు పాఠశాల ఉపాధ్యాయురాలు రూ.1000ల నగదును, లయన్స్‌క్లబ్ వారు రూ.5వేల నగదును అందచేశారు. ఈ విద్యాసంవత్సరంలో పాఠశాలలో ఫస్ట్‌క్లాస్‌లో పాసైన ముగ్గురికి వారికి మాజీ ఎంపీపీ బాలాజీ చంద్రశేఖర్‌చౌదరి రూ.10వేలు, రూ.5వేలు, రూ.3వేల నగదును అందచేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు రాణించేందుకు ఈ ప్రోత్సాహక బహుమతులు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాంద్ర శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, టీడీపీ నాయకులు బాలారమేష్‌బాబు, అనిల్‌కుమార్, మౌలాలి, ఉపాధ్యాయులు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటాచలపతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రమణారెడ్డి, కేజీబీవీ పాఠశాలలో ఎంపీపీ దేవమ్మ, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ రాముడు జెండాను ఆవిష్కరించారు. మండలకేంద్రంలోని శ్రీసరస్వతి హైస్కూల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీపీ దేవమ్మ, ఎస్‌ఐ రమణారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారుతిప్రసాద్, క్రిష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వెండి బహూకరణ

మండలంలోని కిష్టిపాడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ దస్తగిరి హాజరయ్యారు. గత పదవ తరగతి పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన రాజాకు 3తులాల వెండి, హర్షియానాకు 2తులాల వెండిని గ్రామసర్పంచ్ బహూకరించారు.



తహసీల్దార్ కార్యాలయంలో..



టెక్ ఇంజనీరింగ్ కళాశాలలో...



రోగులకు బ్రెడ్డు పంచుతున్న మున్సిపల్ వైస్‌చైర్మన్



కోర్టు ఆవరణలో..



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం



రూరల్ పోలీస్‌స్టేషన్‌లో..



జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు

పలు కార్యాలయాలపై ఎగరని జాతీయ పతాకం

పెద్దవడుగూరు : 71వ స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అయితే కొందరు మాత్రం తమకు తీరిక లేనట్లుగా జాతీయ పతాకాన్ని ఎగురవేయలేదు. మండలకేంద్రంలోని హౌసింగ్ కార్యాలయం, ఆంధ్రా బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల్లో జాతీయ జెండా ఎగురవేయలేదు.

అలాగే పశువైద్యశాలలో పతాకాన్ని ఎట్టిపరిస్థితుల్లో వేదికలు, భవనాల పైకప్పులు, గోడలపై ఎగురవేయకూడదన్న నిబంధన ఉన్నా ప్రహరీలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకుపై జెండాను చిన్నపాటి కర్రకు కట్టి జెండాను ఎగురవేశారు. జాతీయ జెండాను గౌరవించని అధికారులు పౌరులను ఏవిధంగా గౌరవిస్తారో అర్థమవుతోందని పలువురు విమర్శిస్తున్నారు.

ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి బుధవారం ప్రజలకు అందు బాటులో ఉంటారు.

వీఆర్వోలతో సమావేశం

తాడిపత్రిరూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ యల్లమ్మ ఆధ్వర్యంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అసైన్‌మెంట్ చేసిన వివరాలు, అసైన్‌మెంట్ చేసినా సాగులో లేని రైతుల వివరాలు, అసైన్‌మెంట్ చేయకుండా సాగులో ఉన్న వివరాలు, సాగుకు పనికిరాని అసైన్‌మెంట్ చేసిన వివరాలు, కుంట, పొరంబోకుల్లో అసైన్‌మెంట్ చేసిన వివరాలు తదితరవాటిని తయారుచేసి సమర్పించాలని వీఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

దాతకు సన్మానం

యాడికి: మండలంలోని కోనుప్పలపాడు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహణకు తనవంతు సాయమందిస్తున్న దాత చవ్వాగోపాల్‌రెడ్డికి పాఠశాల ఉపాధ్యాయబృందం మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీవాత్సవరెడ్డి మాట్లాడుతూ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నిర్మించేందుకు లక్షల విలువైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో పాటు సొంతఖర్చులతో వలంటరీ టీచర్లను నియమించి విద్యార్థుల చదువుకు సహకరించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ రాధాదేవి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో టేకు చెట్ల కొట్టివేత

తాడిపత్రి: స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాలలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు టేకు చెట్లను కొట్టివేశారు. ఏపుగా ఉన్న పది టేకు చెట్లను కొట్టివేయడమే కాకుండా కళాశాలలోని మంచినీటి పైపులను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపల్ మల్లారెడ్డి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు

ఆభరణాలను భద్రపరుచుకోండి: ఎస్ఐ

యాడికి: బస్సుల్లో ప్రయాణించేటపుడు విలువైన ఆభరణాలు, ఎక్కువ నగదు ఉంటే జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని ప్రయాణికులకు ఎస్ఐ కత్తిశ్రీనివాసులు వివరించారు. మంగళవారం తాడిపత్రి-గుత్తి వైపు వెళ్లే పలు బస్సుల్లోని ప్రయాణికులకు దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఆభరణాలు బ్యాగుల్లో ఉంచడం కన్నా ఒంటిపై వేసుకోవడం మంచిదన్నారు. ఎవరైనా అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

కింద పడి వ్యక్తి మృతి

బుక్కరాయసముద్రం: మండల పరిధిలోని చెదల్ల గ్రామంలో సోమవారం అర్ధరాత్రి నడచుకుంటూ వెళ్తూ కిందపడి తీవ్రంగా గాయపడి నాగలింగా మృతిచెందాడు. చెదల్ల గ్రామానికి చెందిన నాగలింగా కూలీపనితో పాటు ఇళ్లకు కరెంట్ వైరింగ్ పనిచేస్తూ జీవనం సాగించేవాడు. భార్య రేణకమ్మ నిద్రిస్తుండగా తేలు కుట్టింది. దీంతో చికిత్స నిమిత్తం కోసం ఆటో కోసం వెళ్తుండగా కిందపడి మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ సుధాకర్ యాదవ్ తలకు ఏలాంటి గాయాలు లేకపోవడం, రోడ్డుపైన పడి ఉండడంతో గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

వైభవంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

తాడిపత్రిటౌన్ : స్థానిక గొల్లపాలెంలోని శ్రీకృష్ణమందిరంలో మంగళవారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను యాదవసంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేసి పంచామృతాభిషేకం, అర్చనలు తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం యువకులు ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామోత్సవం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మితో పాటు పలువురు కౌన్సిలర్లు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్ర, పట్టణ అధ్యక్షుడు వీరన్నయాదవ్, ఢాకరాజుయాదవ్, ఆదినారాయణ, మనోహర్, చంద్రశేఖర్, ప్రతాప్, నాగరంగయ్య, కుళ్లాయప్ప, బాలగుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయంలో.. స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుని విగ్రహాన్ని ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.



ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం

మొక్కలు నాటి సంరక్షించండి

యాడికి : రహదారుల పక్కన ఉపాధిహామీ, వెలుగు ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను సంరక్షించాలని టీడీపీ నాయకులు చవ్వాగోపాల్‌రెడ్డి, ఎస్ఐ కత్తిశ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలపరిధిలోని యాడికి-కోనుప్పలపాడు రోడ్డుకిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను నాటేందుకు ప్రభుత్వం కోట్లు ఖర్చుచేస్తోందని, కానీ వాటిని సంరక్షించే బాధ్యత స్థానిక ప్రజలు తీసుకోవడంలేదన్నారు. మేకలు, గొర్రెలు మొక్కలను తినకుండా స్థానికులు చూసుకోవాలని, ఆ మొక్కలు పెరిగి పెద్దవైతే వాటివల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. చెట్ల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని, ప్రతిఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధాదేవి, వెలుగు ఏపీయం హేమలత, టీడీపీ నాయకులు రామక్రిష్ణ, శివయ్య, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

మూగజీవుల సంరక్షణ అవార్డు అందజేత

నార్పల: మండల కేంద్రమైన నార్పలకు చెందిన గవ్వల శివాకు మంగళవా రం అనంతపురం డీఎఫ్ కార్యాలయంలో మూగజీవులు సంరక్షణ అటవీశాఖ పురస్కారం జిల్లా ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా జి ల్లా ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుత మండలంలో మూగజీవాలను కాపాడి అటవీశాఖ అధికారులకు ఎన్నోసార్లు అప్పచెప్పారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పుట్లూరు: మండలంలోని గరుగుచింతల పల్లిలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుని చిత్రపటాలకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో యువకులు ఉట్టి కొట్టి ఉల్లాసంగా గడిపారు.

వాహనాల తనిఖీ

పెద్దపప్పూరు : మండలంలోని చీమలవాగుపల్లి ప్రధాన రహదారిలో మంగళవారం ఎస్ఐ శ్రీహర్ష ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ శ్రీహర్ష వాహనదారులకు 71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతిఒక్కరికీ జాతీయజెండాను జేబుకు అతికించారు. అనంతరం సీటుబెల్టు, హెల్మెట్ల వాడకంపై వారికి అవగాహన కల్పించారు. ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. మద్యంసేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రతి ఇంటికీ ప్రెస్ సర్వే తప్పనిసరి

శింగనమల: ప్రతిఒక్క నివాసగృహంను ప్రెస్ సర్వే చేయించుకోవాలని పంచాయతీ కార్యదర్శి గోపాల్ తెలిపారు. మంగళవారం శింగనమలలో నివాసాల వద్ద ప్రెస్ సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నివాసగృహాలను ఆన్‌లైన్‌లోనే చేయించుకోవాలని ఇక నుంచి ఇంటి గుత్తలు, కొళాయి గుత్తలు ఆన్‌లైన్‌లో వస్తాయని, ఆన్‌లైన్‌లోనే గుత్తలు కట్టవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రెస్ సర్వే చేయించుకోవాలని తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

తాడిపత్రిటౌన్ : స్థానిక పద్మవాణి హైస్కూల్ నందు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుకు బహుమతుల కార్యక్రమం జరిగింది. జులై 30న, ఆగస్టు 6న విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపు పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సీఐ భాస్కర్‌రెడ్డి చేతులమీదుగా ఈ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ హరినాథరెడ్డి, సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజానాయుడు, రమేష్‌నాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బహుమతలు దాత కాంచాని హాస్పిటల్ చంద్రమౌళీశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, వాణి, జ్యోతి, జ్యోతిలత తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిరూరల్: మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 2016 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. ఈ బహుమతులను షిరిడిసాయి సేవాసదన్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు ఇందుమతి, విజయలక్ష్మి నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

నెట్టికంటిని దర్శించుకున్న సెన్సార్‌బోర్డు సభ్యుడు

గుంతకల్లురూరల్: కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని సినిమా సెన్సార్ బోర్డు సభ్యుడు సందిరెడ్డి శ్రీనివాసులు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రంగస్వామి, మహేశ్, భాస్కర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.






ఉరవకొండలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దారు అనిల్‌కుమార్, ఉరవకొండలో పంచాయతీ కార్యాలయంలో గాంధీకి నివాళులర్పిస్తున్న సర్పంచు, సిబ్బంది, విడపనకల్లులో జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ, ఎంపీపీ, కూడేరులో మొక్కలు నాటుతున్న రవికృప గ్రూప్ రామానాయుడు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

బెళుగుప్ప : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. తహసీల్దార్, మండల పరిషత్, కేజీబీవీ, వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో అధికారులతో కలిసి జడ్పీ వైస్ చైర్మన్ సుభాషిణమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. బెళుగుప్ప గ్రామ సచివాలయంలో సర్పంచ్ రామేశ్వరరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శివలింగప్ప, అంకంపల్లి ఉన్నత పాఠశాల వద్ద స్థానిక సర్పంచ్ శోభారాణిలు జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ నాగస్వామి, ఎమ్మార్పీ నందు ఎంఈఓ తిరుపాల్‌రెడ్డి, సన్‌రైజర్, శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలల్లో కరస్పాండెంట్లు మారెన్న, శ్రీనివాసులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుపతమ్మ, వైస్ ఎంపీపీ తిమ్మప్ప, టీడీపీ నాయకులు పెద్దతిప్పయ్య, మల్లికార్జున, ఎంపీటీసీ కెంచిరాముడు, ఈఓఆర్డీ శ్రీనివాసులు, ఏఓ పృథ్వీసాగర్, ఆర్‌ఐలు జగన్నాథం, భాగ్యమ్మ, వీఆర్‌ఓలు రమేష్, తిమ్మప్ప, రామన్న, మీసేవ నిర్వాహులు గోవిందరాజులు, టీడీపీ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తులు, నగదు పంపిణీ

చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా దుస్తులు, నగదును పంపిణీచేశారు. స్థానిక కేజీబీవీ విద్యార్థులకు 16 మందికి పయ్యావుల సోదరుల సౌజన్యంతో స్థానిక టీడీపీ నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య క్రీడా దుస్తులు ఇచ్చేందుకు ముందుకు రాగా, వీటిని జడ్పీవైస్ చైర్మన్ పంపిణీ చేశారు. అలాగే గుండ్లపల్లిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాదించిన నలుగురు విద్యార్థులకు స్థానిక టీడీపీ నాయకులు ఓబుళేషు, గ్రామస్థులు సురేష్, కిరణ్‌లు నగదు బహుమతిని అందజేశారు. తగ్గుపర్తి ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి సర్పంచ్ వెంకటలక్ష్మి రూ. 1000ను అందించారు. కార్యక్రమంలో ఎస్‌ఓ నాగరత్నాభాయి, ఎంపీటీసీ కెంచిరాముడు, ఎంఈఓ తిరుపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు రమేష్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. కూడేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలతోపాటూ ఇప్పేరు, నాగిరెడ్డిపల్లి, అరవకూరు, కమ్మూరు, జల్లిపల్లి, మరుట్ల, కరుట్లపల్లి, కొర్రకోడు, ఉదిరిపికొండ, గొట్కూరు, చోళసముద్రం, జయపురం, అంతరగంగ తదితర పాఠశాలల్లో జెండాలు ఎగురవేశారు. కూడేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ ఏడాది పదోతరగతిలో మండల టాపర్‌గా నిలిచిన ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థి కళ్యాణ్‌కుమార్‌ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, చైర్మన్ కుమ్మ గోవిందు, వార్డెన్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలపై జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ మహేశ్వరి జెండా ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయంపై సర్పంచ్ ఓబుళపతి జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్, ఐసీడీఎస్, వ్యవసాయశాఖ, ట్రాన్స్‌కో పశువైద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటూ పోలీస్‌స్టేషన్లలో జెండా రెపరెపలాడింది.

ఎన్‌సీసీ నగర్‌లో...

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎన్‌సీసీ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్, యస్ పిశిష్ట్ల ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవవందనం స్వీరించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కమాండర్ కల్నల్, యస్ కెసింగ్ లెఫ్‌నెట్ రషీద్, కెప్టెన్ రమణానాయుడు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన 'రవికృప'

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూడేరులో రవికృప గ్రూప్స్ ఆధ్వర్యంలో రామానాయుడు వెయ్యి మొక్కలు నాటేకార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా అనంతవెంకటరెడ్డి కాలనీలో 436 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆయనతోపాటూ ఏఐ ఫ్రెండ్స్, స్థానికులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో ' కూడేరు కేజీబీవీ' సత్తా

అనంతపురం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కూడేరు కస్తూరిబా గాంధీ విద్యాలయం విద్యార్థులు నృత్య ప్రదర్శనలో సత్తాచాటి రెండోస్థానం సాధించారు. దీంతో మంత్రి కాలువ శ్రీనివాసులు, కలెక్టర్ వీరపాండ్యన్ వారికి అవార్డులు అందించారు. ఈ విద్యార్థులను సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుబ్రమణ్యం, డీఈఓ లక్ష్మినారాయణ, కూడేరు కెజీబీవీ ఎస్‌ఓ ఉమాదేవి, పీఈటీ ఆంజనేయులు అభినందించారు.

ఉరవకొండలో.. మండల కేంద్రంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, పార్టీ ఆఫీసులపై మువన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సుంకరత్నమ్మ, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు అనిల్ కుమార్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచు నర్రా సుజాత, పట్టణ టౌన్ బ్యాంకుపై అధ్యక్షుడు చందా వెంకటస్వామి, పోలీస్టేషన్‌లో ఎస్‌ఐ నగేశ్‌బాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ యేళ్ల శంకరప్ప, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి, వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ నాగరత్న, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగరాజు, జాతీయజెండాలను ఎగరవేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాయి ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నారు. గ్రంథాలయంలో ఆ శాఖ అధికారి సుజాత జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ శివకుమార్, ఎంఈఓ ఈశ్వరయ్య, మండల ఉపాధ్యక్షుడు రాజేష్, ఎంపీటీసీలు హసినా, వరలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యుడు ఆసిఫ్, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల, టౌన్‌బ్యాంకు డైరెక్టర్లు గట్టు ఎర్రిస్వామి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగరవేశారు. బూదగవిలో సర్పంచు చిరంజీవి జెండాను ఎగరవేశారు. లయన్స్ క్లబ్ యోగా సెంటర్‌లో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జీకే శ్రీధర్, నూర్‌మహమ్మద్, ప్రభాకర్ నాయుడు, బాలచంద్ర పాల్గొన్నారు.

విడపనకల్లులో.. మండలంలోని పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ పాఠశాలలో వి ద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, పాఠశా ల ప్రధానోపాధ్యాయులు, ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

వజ్రకరూరులో.. మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలో సర్పంచు రామ్మక్క ఆధ్వర్యంలో గ్రామస్థులు జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. చిన్నహోతూరు గ్రామం జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షాహిన్, వజ్రకరూరు జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో స్థలదాత కాటా వెంకటప్ప మనువడు కాటా రాంబాబు, ఎంఈఓ ఎర్రిస్వామి, ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రయ్య ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







బెళుగుప్ప సన్‌రైజర్ పాఠశాల విద్యార్థుల వేషధారణ, బెళుగుప్ప మండలం గుండ్లపల్లిలో దుస్తులు, నగదు పంపిణీ చేస్తున్న దాత, ఉరవకొండలో జెండా వందనం చేస్తున్న ఎస్‌ఐ, కూడేరు ఎన్‌సీసీ నగర్‌లో విద్యార్థుల గౌరవవందనం

ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలు

గుత్తిరూరల్: మండలంలోని గొందిపల్లి గ్రామంలో ఇద్దరు అన్నదమ్ములు ఘర్షణ పడి గాయపరకుచున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ప్రభాకర్, ఓబులరెడ్డిలు అన్నదమ్ములు. వీరు ఇంటి దగ్గర చిన్నపాటి విషయంలో మాటామాటా పెంచుకుని కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఓబులరెడ్డి తల్లి లక్ష్మిదేవి తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో ఓబులరెడ్డి ప్రభాకర్‌పై దాడి చేయడంతో ప్రభాకర్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదానానికి ముందుండాలి

గుత్తి: రక్తదానం చేయడానికి యువత ముందుకురావాలని సీఐ ప్రభాకర్ గౌడ్ డిప్యూటీ తహసీల్దారు మునివేలు పేర్కొన్నారు. స్థానిక ఎంఎస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, ఆర్డీటీ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు.ముందుగా పోలీసు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. అనంతరం దాదాపు 129 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మధుసూదన్‌రెడ్డి, మురళీమోహన్, అబ్దుల్ సుభాన్, జీవీ రంగారెడ్డి, ప్రసాద్ గౌడ్, దామోదర్, శివకుమార్, ఎస్‌ఐ సుధాకర్, ఎక్సైజ్‌ఎస్ పృధ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

కూడేరు: రోడ్డు ప్రమాదాల నివారణకు కూడేరు ఎస్‌ఐ రాజు ఆధ్వర్యంలో పది బంగారు సూత్రాలను వాహనదారులకు వివరించారు. మంగళవారం అనంతపురం - బళ్ళారి ప్రధాన రహదారిపై వెళ్తున్న వాహనదారులకు ప్రమాదాల గురించి ఎస్‌ఐ సూచించారు. ఎస్‌ఐ రాజుతో పాటూ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: రోడ్డు నియమనిబంధనలను పాటించి, ఏకాగ్రతతో వాహనాలు నడపాలని అర్బన్ సీఐ రాజా పేర్కొన్నారు. స్థానిక బీరప్పసర్కిల్‌లో మంగళవారం సాయంత్రం రహదారి భద్రత కోసం పది బంగారు నియమాల కరపత్రాలను వాహనదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలోఎస్‌ఐ వలిబాషు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.